# ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

OFFICIAL REPORT

శుక్రవారం, డిశంబరు 19, 2014

**FRIDAY, 19TH DECEMBER, 2014**

14వ శా.స. 3వ సమావేశం, వాల్యూం-5 నంబరు--2

**14TH L.A. III– SESSION, VOL—5 NO.-2**

శక సంవత్సరం-1936, అగ్రహాయనం -28

**28- Agrahayan, 1936 – S.E.**

శాసనసభ సచివాలయం

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు- 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS, NAMPALLY**
**HYDERABAD - 500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | డా. కోడెల శివప్రసాదరావు |
| ఉప సభాపతి | : | శ్రీ మండలి బుద్ధప్రసాద్ |
| కార్యదర్శి(ఇంచార్జ్) | : | శ్రీ కె.సత్యనారాయణ రావు |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ పి.బాలకృష్ణమాచార్యులు<br>శ్రీ ఎం. విజయరాజు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ పి.వి.సుబ్బారెడ్డి<br>శ్రీ కె.రాజకుమార్<br>శ్రీమతి ఆర్.వనితారాణి<br>శ్రీ పి.నరసింహ<br>శ్రీ బి.కమలాకర్<br>డా.వై.కామేశ్వరి<br>శ్రీ ఇ. సంజీవరావు<br>శ్రీ కె.వెంకటేశ్వరరావు<br>శ్రీ డి.జగన్‌మోహన్‌రావు<br>శ్రీ బి.ప్రభాకరరావు |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ శ్రీనివాస్ అల్లాడి |

– – –

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

## అధికార నివేదిక

**(14వ శాసన సభ)**
**(మూడవ సమావేశం : రెండవ రోజు)**

**శుక్రవారం, డిశంబరు 19, 2014**
**సభ గం.09.00లకు ప్రారంభమైనది**
**(గౌ. సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)**

--------------

## విషయ సూచిక


| | | | పుట సంఖ్య |
|---|---|---|---|
| 1. | సభ సమావేశం (ఉ.గం.9.00 ని.) | ..... | 5 |
| 2. | వాయిదా తీర్మానం – తిరస్కరణ (రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న పలు సమస్యల గురించి నివేదిక గురించి) | .... | 5&6 |
| 3. | నక్షత్రపు గుర్తు గల ప్రశ్నలు–సమాధానాలు | ..... | 6–45 |
| 4. | సభాపతిచే ప్రకటన | ..... | 45 |
| 5. | జీరో అవర్ | ..... | 45–51 |
| 6. | సంతాప తీర్మానాలు | ..... | 51 |
| 7. | సభా సమక్షంలో ఉంచిన పత్రములు | ..... | 52 |
| 8. | నిబంధన 344 క్రింద చర్చ (హుద్–హుద్ తుపాను) | ..... | 52–70 |
| 9. | ప్రభుత్వ బిల్లుల ప్రవేశం | ..... | 71–72 |
| 10. | నిబంధన 344 కింద చర్చ కొనసాగింపు | ..... | 72–92 |
| 11. | సభ వాయిదా(మ.గం.2.24 ని.) | ...... | 92 |

# ఆంధ్రప్రదేశ్ శాసన సభ

## 14వ శాసనసభ, 3వ సమావేశం

## శుక్రవారం, 19వ తేది డిసెంబరు, 2014

* * *

(సభ ఉదయం సమయం గం.09.00లకు సమావేశమైనది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు. జాతీయ గీతాలాపనతో సభ ప్రారంభమయినది)

* * *

మిస్టర్ స్పీకర్ ః

వాయిదా తీర్మానం:

రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న పలు సమస్యల గురించి శ్రీ వై.విశ్వేశ్వరరెడ్డి మరియు ఇతరులు ఇచ్చిన వాయిదా తీర్మానాన్ని తిరస్కరించడమైనది.

Now the Question hour.

శ్రీ జి. శ్రీకాంత్‌రెడ్డి (రాయచోటి): చిన్న క్లారిఫికేషన్ సార్. (మైక్ లేకుండా)

మిస్టర్ స్పీకర్ ః చెప్పండి.

శ్రీ జి. శ్రీకాంత్‌రెడ్డి(రాయచోటి): అధ్యక్షా, మీరు వాయిదా తీర్మానాన్ని తిరస్కరించారు. ప్రస్తుతం రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులకు సంబంధించిన అన్ని అంశాలపైన క్షుణ్ణంగా మాట్లాడాలని బీఏసీలో కూడా తెలియజేయడం జరిగింది. తమరు 344 నియమం క్రింద రుణమాఫీ, రైతుల ఆత్మహత్యల గురించి తీసుకుందామన్నారు. అంటే అందుకు టైమ్ ఏమైనా అలాట్ చేశారా?

MR.SPEAKER: It is depending upon the gravity of the issue the subject to which we cover, we will take sufficient time.

శ్రీ జి. శ్రీకాంత్‌రెడ్డి ః దీనికన్నా గ్రావిటీ అన్నది ఏమి ఉంది సార్? 86 మంది సూసైడ్ చేసుకోవడమన్నది చిన్న అంశం కాదు కదా సార్. తాగునీటి ఇబ్బందులు తీవ్రంగా ఉన్నాయి. బీఏసీలో మాకు చెప్పడం జరిగింది కాబట్టి ఏ టైమ్‌లో తీసుకుంటారో స్పష్టంగా చెప్పమని కోరుతున్నాం.

మిస్టర్ స్పీకర్ : కరవు మీద, రుణమాఫీ మీద, రైతుల ఆత్మహత్యల మీద 344వ నియమం కింద తీసుకుంటున్నాం. సఫీషియంట్ టైమ్ తీసుకొని మాట్లాడవచ్చు. మీరు మెన్షన్ చేసిన సబ్జెక్టులన్నీ కూడా ఎజెండాలో వస్తాయి. We don't want to hide or we do not want to discuss about it.

నక్షత్ర గుర్తు గల ప్రశ్నలు–సమాధానాలు

**MR. SPEAKER: Now the question hour.**

**ప్రశ్న నెం.436 (1) సర్వశ్రీ వై.విశ్వేశ్వరరెడ్డి, జ్యోతుల నెహ్రూ, కలమట వెంకట రమణమూర్తి, బూడి ముత్యాల నాయుడు, పోచిమరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, ఆర్.శివ ప్రసాద్‌రెడ్డి, ఎం.ఎల్.ఏలు.**

**గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:**

అ) ఆర్‌బిఐ నిబంధనల ప్రకారం కౌలు రైతులందరూ ఒక లక్ష రూపాయల వరకు వడ్డీలేని రుణాలకు అర్హులనే విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, అధిక శాతం మంది రైతులకు రుణ అర్హత కార్డులు లేవనే విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా?

ఇ) వారికి ఎప్పటిలోగా రుణ అర్హత కార్డులు ఇస్తారు?

**వ్యవసాయ శాఖ మంత్రి (శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు):**

అ) పంట రుణాలను పొందుతున్న కౌలుదార్లతో కలుపుకొని రైతులందరికీ వారు రుణాలు సకాలంలో తిరిగి చెల్లించనట్లయితే ఒక లక్ష రూపాయల వరకు వడ్డీలేని రుణాలను ఇవ్వాలని 22.11.2011 తేదీ జీఓఎంఎస్‌నెం.270 ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది (గరిష్టంగా ఒక సంవత్సర కాలం).

3 శాతం కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహాయానికి అదనంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో 4 శాతం ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నది.

ఆ) ఆంధ్రప్రదేశ్ లైసెన్సు గల సాగుదార్ల చట్టాన్ని ఆమోదించిన తర్వాత జారీ చేసిన ఎల్ఇ కార్డుల వివరాలు క్రింది విధంగా ఉన్నాయి.

| సంవత్సరం | జారీ చేయబడిన ఎల్ఇసి కార్డులు | రుణాలు పొందిన ఎల్ఇసి దార్ల సంఖ్య | మంజూరైన మొత్తం (రూ.కోట్లలో) |
|---|---|---|---|
| 2011-12 | 413797 | 164125 | 322.20 |
| 2012-13 | 325077 | 117261 | 274.49 |
| 2013-14 | 384621 | 156375 | 318.13 |
| 2014-15 | 339214 | 33979 | **58.87** |
| (15.12.2014 వరకు) | | | |

నిర్దిష్ట కార్యవిధానం ప్రకారం 2014-15లో కౌలు రైతులకు 3,39,214 ఎల్ఇసిలను జారీ చేయడమైయింది.

ఇ) ఎస్ఇసిల జారీ ఒక నిరంతర ప్రక్రియ. నిర్దిష్ట కార్యవిధానం ప్రకారం గరిష్ట స్థాయిలో ఎల్ఇ కార్డులను జారీచేసి నవీకరించేందుకు ప్రభుత్వం గట్టిగా కృషి చేస్తుంది.

శ్రీ వై.విశ్వేశ్వరరెడ్డి (ఉరవకొండ): అధ్యక్షా, కౌలు రైతుల సమస్య రాష్ట్రంలో చాలా తీవ్రమైన సమస్య. రాష్ట్ర విభజన తర్వాత ముఖ్యంగా వ్యవసాయమంతా దాదాపుగా కౌలు రైతుల మీద ఆధారపడిన పరిస్థితి ఉంది. దాదాపు 41 లక్షల హెక్టార్ల సాగుభూమిలో 80 శాతం మంది కౌలు రైతులేనని ప్రభుత్వం కూడా అంగీకరిస్తుంది. వీళ్లలో కూడా ఎస్సీ, ఎస్టీ, బీసీ, చిన్న, సన్నకారు రైతులు అత్యధికంగా ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఇటీవల రిజర్వ్ బ్యాంకుకు రాసిన లేఖ ద్వారా 20 లక్షల మంది కౌలు రైతులు ఉన్నట్లు వారు కూడా అంగీకరించడం జరిగింది. ఆత్మహత్యలు చేసుకుంటున్న వారిలో కౌలు రైతులే అత్యధికంగా ఉంటున్నారు. కౌలు రైతుల సమస్యలపైన రాష్ట్ర వ్యాప్తంగా యాజిటేషన్ నడిచిన విషయం మనందరికీ తెలుసు. ముఖ్యంగా కరవు సందర్భాల్లో అత్యంత తీవ్రమైన ప్రభావం కౌలు రైతుల పైన ఉంటుంది. అలాంటప్పుడు చట్టాన్ని చేసిన తర్వాత కూడా ఈరోజు ఆ చట్టాన్ని అమలుచేసే పరిస్థితి లేదు. మంత్రిగారు చెప్పినట్లుగా ఈ సంవత్సరం కేవలం 3,39,214 మందికి మాత్రమే ఎల్ఇసి కార్డులను జారీ చేస్తే దాంట్లో కేవలం 10 శాతం మందికి మాత్రమే 33,979 మందికి అతి తక్కువగా రూ.58 కోట్ల రుణాలను ఇవ్వడమంటే కౌలు రైతుల పట్ల ప్రభుత్వం చాలా నిరాదరణగా ఉంది. రిజర్వ్ బ్యాంక్ గైడ్‌లైన్స్ ప్రకారం 2008లో బ్యాంకులకు రిజర్వ్ బ్యాంక్ క్లియర్‌గా డైరెక్షన్స్ ఇచ్చింది. లక్ష రూపాయలవరకు పంట హామీ పైనే కౌలు రైతులకు రుణం

ఇవ్వవచ్చని చెప్పింది. దానికి కౌంటర్ గ్యారంటీని ప్రభుత్వం ఇచ్చి మొత్తం ఇరవై లక్షల మంది కౌలుదార్లను కూడా నమోదు చేసేందుకు ప్రభుత్వం పూనుకోవాలి.

...

ఈ రోజు ఉన్న చట్టం ప్రకారం కౌలురైతులు దరఖాస్తు చేసుకొనక మునుపే తహశీల్దార్లు గ్రామాలుకు వెళ్లి కౌలురైతులను గుర్తించి వారికి రుణాలు ఏర్పాటుచేయాల్సిన అవసరం ఉంది. మంత్రిగారి సమాధానం చూస్తే కౌలు రైతులపట్ల అత్యంత నిరాదరణ, నిర్లక్ష్యం కనిపిస్తోంది. 20లక్షల మంది కౌలు రైతులు ఉన్నట్లు ప్రభుత్వ కార్యదర్శి చెప్పారు. ఆ కౌలు రైతులందరికీ గుర్తింపు కార్డులు ఎప్పటిలోగా ఇస్తారు? కౌలు రైతులందరికీ రుణాలు ఇప్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ప్రభుత్వం గుర్తించాలి. అదేవిధంగా వీరి సంరక్షణకై ప్రత్యేకంగా ఫండ్‌ను ఏర్పాటుచేయాల్సిన అవసరం ఉంది. ఈ విషయాలను ప్రభుత్వం సీరియస్‌గా తీసుకొని వారి క్రైసిస్‌ను సరైన రీతిలో అర్థం చేసుకోవాలని నేను కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ ః చెవిరెడ్డి భాస్కర రెడ్డి గారూ.

శ్రీ చెవిరెడ్డి భాస్కరరెడ్డి (చంద్రగిరి)ః అధ్యక్షా, తమద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. కౌలు రైతుల కోసం చట్టం తెచ్చినమాట వాస్తవమేనా? ఇది ఎన్ని సంవత్సరాలుగా అమలులో ఉంది? ఏయే సంవత్సరంలో కౌలు రైతులకు ఎంతమేరకు రుణాలు ఇచ్చారు? ఐతే వారికి వడ్డీ లేని రుణాలు, రుణమాఫీ వర్తిస్తుందా అనే విషయాన్ని ప్రభుత్వం తెలియజేయాలి. ఇది కాకుండా మొన్నటి ఖరీఫ్ సీజన్‌లో ఎంతమంది కౌలు రైతులకు బ్యాంకు ద్వారా రుణాలు ఇప్పించ్చింది, వారికి రుణ అర్హత కార్డులు ఇచ్చారా? ఇచ్చి ఉంటే ఎంతమందికి ఇచ్చారు? ఎంతమంది రుణమాఫీ పరిధిలోకి వచ్చారనే విషయాన్ని ప్రభుత్వం తెలియజేయాలి. దీనిపై జిల్లా కలెక్టర్స్‌ను అడిగితే గందరగోళంలో ఉన్నాం, ఏం చేయాలో అర్థం కావడం లేదు అంటున్నారు. రైతులతో సమానంగా కౌలు రైతులను కూడా చూడాలని రిజర్వు బ్యాంకు నిబంధనలు మరియు చట్టాలు కూడా చెబుతున్నందున దీనిపై మంత్రిగారిని వివరణ ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ ః మంత్రిగారూ.

శ్రీ పి.పుల్లారావు ః అధ్యక్షా, గౌరవసభ్యులు విశ్వేశ్వరరెడ్డి గారు అడిగిన ప్రశ్న సమాధానం కౌలు రైతులకు ఎల్ఈసీ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ గురించి. వారు ఎప్పుడు అప్లై చేసుకున్నా, ప్రతి ఒక్కరికీ ఎల్ఈసీ కార్డులు మంజూరు చేయడం జరుగుతోంది. ఎంత మేరకు కౌలుదారులను ప్రోత్సహించాలనో, కౌలుదారుల చట్టాలను ఎంతమేరకు ఇంప్లిమెంట్ చేయాల్సి ఉందో ప్రభుత్వం అన్ని రకాల చర్యలూ తీసుకుంటోంది. ఎల్ఈసీ కార్డుదారులు బ్యాంక్స్‌ను

రుణం కొరకు సంప్రదించిన సమయంలో తప్పకుండా బ్యాంకులు కూడా రుణాలు మంజూరు చేయటం జరుగుతోంది. రెండవ విషయం, సభ్యులు భాస్కరరెడ్డి గారు అడిగిన ప్రశ్నకు భూస్వామికి ఏవిధమైన లబ్ధి కలుగుతోందో కౌలు రైతులకు కూడా అదే విధమైన లబ్ధి చేకూరుతోంది.

2011వ సంవత్సరంలో కౌలుదారుల చట్టం అమలులోకి రావడం జరిగింది. తేది. 22.11.2011న జీ.వో.ఎం.ఎస్ నెం.270 ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కౌలుదారీ చట్టాన్ని తీసుకురావడం జరిగింది. అదేవిధంగా కౌలుదారులు ఎవరైతే రుణ అర్హతకార్డులు కలిగి ఉన్నారో వారికి ఇన్‌పుట్ సబ్సిడీ, విత్తన రాయితీ, వ్యవసాయ పరికరాల కొనుగోలులో రాయితీ, వ్యవసాయ రుణాలు, joint liabilities groups ద్వారా కూడా రుణాలు పొందుతున్నారు. రుణ మాఫీతో కౌలుదారులకు కలిగే లాభాలు పట్టాదారులు, కౌలుదారులకు ఒకే సర్వే నంబరుపై లోను పొంది ఉన్న ఎడల రుణమాఫీ ప్రయోజనాన్ని కౌలు దారులకు మాత్రమే అందజేయబడతోంది. ప్రస్తుత రుణమాఫీ ప్రయోజనం, మొదటి విడతలో సాధారణ రైతులతోపాటు, కౌలుదారులకు కూడా రుణ మాఫీ చేయడం జరిగింది. ఇంత వరకు ఎల్ఈసీ కార్డు కలిగిన కౌలు రైతులకు 2011-12నంవత్సరం నుండి ఈ రోజు వరకు రూ.973.68లక్షలు రుణంగా పొందారు. ప్రకృతి వైపరీత్యాల రీత్యా పంట నష్టపోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వడం ద్వారా ప్రయోజనం కలిగించడం జరిగింది. 50 శాతం పైన పంటనష్టం జరిగిన వారికి 2011-12వ సంవత్సరం నుండి ఈ రోజు వరకు 3,900 మంది కౌలు రైతులకు సుమారు రూ.126.43లక్షల ఇన్‌పుట్ సబ్సిడీ పంపిణీ చేయడం జరిగింది. అదే విధంగా బీమా సౌకర్యం కూడా కల్పించడం జరిగింది. రుణ విముక్తి పథకంలో కూడా ఎల్ఈసీ కార్డు ద్వారా రుణం పొందిన రైతులకు కూడా పట్టాదారు రైతులతో సమానంగా రుణ విముక్తి కలిగించడం జరిగింది. ఎల్ఈసీ సర్వే నంబరుపై కౌలుదారులు రుణం పొందిన ఎడల ఎల్ఈసీ దారు లేదా కౌలుదారుకు మాత్రమే రుణ విముక్తి కలిగించడం జరిగింది. 2011-12 నుండి 1.60వేల మంది కౌలు రైతులకు విత్తన రాయితీ సుమారు రూ.121.42లక్షల రూపాయలు ఇవ్వడం జరిగింది. ఆ విధంగా పట్టాదారు కన్నా కౌలు రైతులకే మొదట ప్రాధాన్యతగా రుణ విముక్తి పత్రాలను అందజేయడం జరుగుతోంది.

శ్రీ వై.విశ్వేశ్వరరెడ్డి : అధ్యక్షా, వారు అప్లై చేసుకుంటేనే గుర్తింపు కార్డులు ఇవ్వాలనేది కాకుండా చట్టంలో చెప్పినట్లుగా మనమే గ్రామాలకు వెళ్లి నమోదు చేసుకొని గుర్తింపు కార్డులు ఇవ్వాలి. గ్రామాలలో చాలా మంది పేదవారు, చదువు రానివారున్నారు. అదేవిధంగా ప్రభుత్వం రూ.900కోట్లకు పైగా రుణాలు ఇచ్చామంటూ 4 సంవత్సరాల లెక్క చెప్పడమనేది సరైంది కాదు. ఈ సంవత్సరం కేవలం రూ.58.00 కోట్లు మాత్రమే ఇచ్చారు. దానితో ఈ ప్రభుత్వం సంతృప్తి చెందుతుందా అని అడుగుతున్నాను. వారు చెబుతున్న మాటలకు, చేతలకు పొంతన ఉందా అని అడుగుతున్నాను. ఇది ఒక నిరంతర ప్రక్రియ అంటున్నారు కానీ, 2011-12వ

సంవత్సంలో 41,32,790 ఇవ్వగా, ఈ సంవత్సరం 3,39,214 మాత్రమే ఎల్ఈసీ కార్డులు ఇచ్చారు. ఇది చాలా అన్యాయమైన విషయమని మీ ద్వారా మంత్రిగారికి తెలియజేసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ : ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ గారూ.

శ్రీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ (తెనాలి): అధ్యక్షా, కౌలు రైతులకు సంబంధించి ప్రభుత్వం ఒక ప్రత్యేకంగా ఆలోచించాల్సిన అవసరం ఉందని తమద్వారా మంత్రిగారికి తెలియజేస్తున్నాను. ఎందుకంటే పంటరుణాలకు సంబంధించిన విషయంలో దాదాపు ఒక్కొక్క కుటుంబానికి రూ.1.50లక్షలు చొప్పున రుణమాఫీ చేయడానికి ప్రభుత్వం ముందుకు వస్తోంది. ప్రధానంగా నూటికి ఎనభై శాతం మంది కౌలు రైతులే వ్యవసాయం చేస్తున్నారు. లబ్ధి పొందే వారు చాలా తక్కువగా ఉన్నారు. కష్టం చేసే వారికే ఫలితం దక్కాలనేదే ప్రభుత్వ ఆలోచన అని ముఖ్యమంత్రిగారి మాటలు ద్వారా తెలుస్తోంది. కానీ ఆచరణలోకి వచ్చేసరికి అమలుకావడం లేదేమో, నోటి దాకా రావడం లేదనే భావన నాకు ఉంది. సోదరులు విశ్వేశ్వరరెడ్డి గారు చెప్పినట్లుగా కౌలు రైతులకు ఎల్ఈసీ కార్డులను వారు అప్లికేషన్ పెట్టుకుంటే ఇచ్చే పరిస్థితి లేదు. అవి సామాజిక అంశంగాను, సామాజిక పరిస్థితులుగా మనం భావించాల్సిన అవసరం ఉంది. అందుకనే ప్రభుత్వం ఒకడుగు ముందుకేసి ఎవరైతే నాగలి పట్టుకొని పొలం దున్నుకుంటున్నారో వారికి కౌలు చట్టాన్ని అమలుపరచే విధంగా రైతులకు నష్టం కలుగకుండా రైతులకు అభయమిస్తూ, చట్టం సూచించిన విధంగా చట్టాన్ని అమలుపరచే విధంగా ఆచరిస్తే బాగుంటుందని తమద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ పి.పుల్లారావు : కౌలు రైతులు ఎల్ఈసీ కార్డులు పొందేందుకు దరఖాస్తు చేసుకుంటే గానీ ఇవ్వటం లేదని గౌరవసభ్యులు విశ్వేశ్వరరెడ్డి గారు చెప్పటం జరిగింది. ఎల్ఈసీ కార్డ్స్‌పై సిసిఎల్ఏ చైర్మన్‌గా ఒక కమిటీని కూడా ఏర్పాటుచేయడం జరిగింది. బ్యాంకుల నుండి రుణాలు పొందే ప్రక్రియ మార్చి నెలవరకు కొనసాగుతుంది. ఇప్పుడున్న రూ58.87లక్షలే కాకుండా ఇక ముందు కూడా ఈ కమిటీ ద్వారా కౌలుదారుల చట్టం ద్వారా ఏ విధంగా ఆదుకోగలమో, సహాయం చేయగలమో అన్ని రకాలుగా చర్యలు ప్రభుత్వం తీసుకుంటుంది.

**MR. SPEAKER: Question no.582 (2), Minister for Information & Public** Relations.

**Q. No. 582 (2)**
**Sarvasri Vasupalli Ganesh Kumar, Ramakrishna Babu Belagapudi, Smt. Geetha Meesala - MLAs.**

**Will the Minister for Information & Public Relations & Information Technology and Communications be pleased to state:**

a) The details of steps taken by Government to develop IT Sector in the State;

and

b) Whether there is any proposal with the Government to sanction ITIR Projects to Visakhapatnam

**SRI PALLE RAGHUNATHA REDDY** (Puttaparthy) **(MINISTER FOR IINFORMATION & PUBLIC RELATIONS, INFORMATION TECHNOLOGY, ELECTRONICS & COMMUNICATIONS):**

a) Yes sir, Government has introduced 3 policies i.e., (i) IT Policy, (ii) Electronics Policy and (iii) Innovation & Startup Policy 2014-2020 to develop IT Sector in the State.

b) Yes Sir, there is a proposal to develop ITIR in Visakhapatnam in an area: 40.4 sqkm (9979.75 acre) with processing area: 16.5 KM (4074.34 acre) (40.8%) and Non-Processing area: 23.9 Sq. Km (5905.41 acre) (59.2%), at a total cost: Rs.10,357 cr (estimated) towards provision of external and internal infrastructure for undertaking metro, roads (connectivity to national Highway), power, BRTS (Bus Rapid Transit System) projects in ITIR. The ITIR proposal is under active consideration of Government of India.

ఈ ఐటిఐఆర్ ప్రాజెక్టు గురించి గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడుగారు తేదీ 26.08.2014న స్వయంగా కొత్త ఢిల్లీ వెళ్లి కేంద్ర ఐటీ శాఖామంత్రి శ్రీ రవిశంకర్ ప్రసాద్‌గారికి ఈ ప్రతిపాదనను అందజేయడం జరిగింది. దీని ముఖ్య ఉద్దేశం ఏమంటే, విశాఖపట్టణం ఏరియాలో ఐ.టి. ఇండస్ట్రీ, ఐ.టీ.ఎనేబుల్డ్ సర్వీసెస్, ఎలక్ట్రానిక్ హార్డ్‌వేర్ మాన్యుఫ్యాక్చరింగ్‌ను అభివృద్ధి చేయాలనే ఆలోచనతో ఈ ప్రతిపాదనను కేంద్రప్రభుత్వానికి పంపడం జరిగింది. ఈ ఐ.టి.ఐ.ఆర్ రీజియన్‌ను రెండు దశలుగా అభివృద్ధి చేస్తాం.

మిస్టర్ స్పీకర్: మినిష్టరుగారూ, kindly listen, go through the question and confine yourself. If they ask any details, they can be answered. Yes, Ganesh Kumar.

శ్రీ వాసుపల్లి గణేష్ కుమార్ (విశాఖపట్నం దక్షిణం): అధ్యక్షా, ఆంధ్ర రాష్ట్రం before separation and after separation, అలాగే 2004వ సంవత్సరానికి ముందు శ్రీ నారా చంద్రబాబునాయుడుగారి హయాంలో AP Contributed 15% for IT Exports, అలాగే

4th rank in the performance of IT Sector. అలాగే National GDP లో 57% against the sale of 3.83% ఉండేది. అదే సమయంలో బిల్ క్లింటన్ మన రాష్ట్రానికి వచ్చినప్పుడు "The AP Land that contributed zero to this world is finally zeroing in the pioneering World" అని ఒక మాట అన్నారు. అటువంటి రాష్ట్రం ఈ రోజు విడిపోయిన తర్వాత చూస్తే, చాలా నష్టం జరిగింది. ముఖ్యంగా Human Resources అంతా వృథా అవుతుంది. కారణం ఏమంటే ఈరోజు young number of engineers every year popping out. చదివేటప్పుడు రాష్ట్రమంతా జులాయిగా తిరుగుతుంటే తండ్రి ఎప్పుడూ కూడా ఒరేయ్ Time is money, Don't waste it. అలాగే మదర్, టీచర్స్ కూడా అంటూనే ఉంటారు. కానీ ఈ రోజు ఎంతోమంది ఇంజనీరింగ్ విద్యార్థులు ఉత్తీర్ణులై వచ్చిన తర్వాత, ఉద్యోగాలు లేక అంటే, AP State is becoming a squint drift అని చెప్పాలన్నమాట. వాళ్లందరికీ ఒక ఫ్లాట్‌ఫాం కావాలి. That is nothing but IT Sector. ఈరోజు ఐ.టి.కి work to work environment కల్పించాలి. అలాగే Encouraging Start up companies.

MR. SPEAKER: Ganesh, Put your supplementary question, please.

SRI VASUPALLI GANESH KUMAR : Speaker Sir, Animation and other sectors ను improve చేయాలి. అలాగే ఈ ITIR కు విశాఖపట్టణంలో మంచి వాతావరణం ఉంది. దీనిని ఇమ్మీడియట్‌గా అభివృద్ధి చేయవలసిన బాధ్యత ఉంది. ఎందుకంటే ఒకవైపు తెలంగాణాలోని హైదరాబాదులో 202 చ.కి.మీ.లో అక్కడ ITIR వస్తుంది. ఇక్కడ రూ.2,19,000 కోట్లు వెచ్చిస్తున్నారు. అలాగే 35,00,00 ఉద్యోగాలు ప్రత్యక్షంగా, పరోక్షంగా రావచ్చు.

MR. SPEAKER: Please be brief.

శ్రీ వాసుపల్లి గణేష్ కుమార్ : అధ్యక్షా, పక్కనే బెంగళూరులోకూడా అదే విధంగా ఉంది. ఆంధ్రప్రదేశ్‌లో ITIR ఇమ్మీడియట్‌గా రాకపోతే Brain drain జరుగుతుంది. The world has initiated in England. ఇంగ్లాండులో 1960వ సంవత్సరంలో అది Originate అయింది. ఇంగ్లాండులో ఉన్న manpower U.S. కి వెళ్లిపోయింది. ఈరోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ITIR Platform రాకపోతే ఇమ్మీడియట్‌గా Manpower, Human Resources అన్నిటినీ పక్క రాష్ట్రాలు చూస్తాయి. మైక్రోసాఫ్ట్ బిల్‌గేట్స్ ఏమన్నారంటే నా సంస్థ నుంచి 20 ....

మిస్టర్ స్పీకర్: గణేష్‌గారూ, మినిష్టరుగారు ITIR వస్తుందని చెప్పారు గదా.

శ్రీ వాసుపల్లి గణేష్ కుమార్ : అధ్యక్షా, ITIR ను అతి త్వరలో చేయకపోతే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి భారీ నష్టం జరుగుతుంది అధ్యక్షా, జైహింద్.

MR. SPEAKER: Vishnu kumar Raju garu, please be brief there are many questions to be answered.

శ్రీ పి. విష్ణుకుమార్ రాజు (విశాఖపట్నం – నార్త్)ః అధ్యక్షా, నాకు కొంచెం టైం ఇవ్వాలి. ఎందుకంటే, నేను మాట్లాడేటప్పుడు మీరు బెల్ కొట్టేస్తే...

MR. SPEAKER: దాని గురించి ఏమి కావాలో చెప్పండి.

శ్రీ పి. విష్ణుకుమార్ రాజు (విశాఖపట్నం – నార్త్)ః అధ్యక్షా, సభలో నారా చంద్రబాబునాయుడుగారి తర్వాత, వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిగారి తర్వాత నాకు మాట్లాడటానికి సమయం ఇవ్వవలసిన బాధ్యత మీమీద ఉంది అధ్యక్ష.

MR. SPEAKER: Sure. Be relevant to the topic.

శ్రీ పి. విష్ణుకుమార్ రాజు (విశాఖపట్నం ఉత్తరం)ః అధ్యక్షా, మేం బిజెఎల్‌పీ. మావైపు కూడా చూడండి. అధ్యక్షా, రాష్ట్ర విభజన తర్వాత, విభజనకు ముందు కూడా ITIR కావాలని ఈ రాష్ట్రంనుంచి మొట్టమొదటిగా కోరింది నేనే. నేను అంటే వ్యక్తిగతంగా కాదు. నేను IT Parks Association కి విశాఖపట్టణంలో అధ్యక్షుణ్ణి. ఆ కెపాసిటీలో మీటింగ్స్ పెట్టి, ఎట్టి పరిస్థితిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ITIR కావాలని మేం గొడవ చేయడంతోబాటు చాలా సెమినార్స్ నిర్వహించడం జరిగింది. దానిని దృష్టిలో పెట్టుకుని ITIR అనేది స్టార్ట్ అయింది. ఇంకా పూర్తి కాలేదు. ఇదివరకు హైదరాబాదులో శ్రీ నారా చంద్రబాబునాయుడుగారు ఏ విధంగా అయితే ITని అభివృద్ధి చేద్దామని అనుకున్నారో, తరువాత డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిగారు విశాఖపట్టణంలో IT Park కి ల్యాండ్స్ ఇచ్చారు. చాలా నిష్పక్షపాతంగా వారు అడిగిన వారందరికీ ల్యాండ్స్ ఇచ్చారు. వారి ఫొటోస్ కూడా ఇంకా మా ఆఫీస్‌లలో ఉన్నాయి. IT Parks విషయంలో డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డిగారికి అంత గౌరవం ఉంది. తరువాత వారి మరణానంతరం, మాకు తిప్పలు మొదలయ్యాయి.

ఇక్కడ IT Park, SEZ Hill No.2 డీనోటిఫై చేయండి, డీనోటిఫై చేస్తే గానీ ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి ఇక్కడ కంపెనీలు పెట్టటానికి అవకాశముండదని చెప్పి మేం మంత్రుల చుట్టూ తిరిగాం.

MR. SPEAKER: Vishnu kumar Raju garu, please listen. Kindly remember that this is the Question Hour.

శ్రీ పి. విష్ణుకుమార్ రాజు : అధ్యక్షా, జరిగినదంతా ఒక్కసారి వినాలి.

మిస్టర్ స్పీకర్: జరిగిందంతా చెప్పడానికి ఇక్కడ టైం చాలదు.

MR. SPEAKER: Vishnuraju garu please listen. Kindly remember that this is a question hour.

శ్రీ పి. విష్ణుకుమార్ రాజు : అధ్యక్షా, ఐ.టి. అభివృద్ధి చెందాలి అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్: ఐ.టి.అభివృద్ధి చెందడానికే శాంక్షన్ చేశారు కదా. Minister has answered that.

శ్రీ పి. విష్ణుకుమార్ రాజు : అధ్యక్షా, ఐ.టి. మంజూరు చేయడమే కాదు, ఇక్కడ నత్తనడక నడుస్తుంది.

MR. SPEAKER : You put that question.

శ్రీ పి. విష్ణుకుమార్ రాజు: అధ్యక్షా, ఐ.టి.పార్కు అక్కడ ఉన్నప్పుడు, ఐ.టి. కార్యాలయం హైదరాబాదులో ఇక్కడెందుకు అధ్యక్షా? ఇక్కడ నుంచి తీసుకొచ్చి విశాఖపట్టణంలో పెట్టమని చెబుతాం.

మిస్టర్ స్పీకర్: ఆ క్వశ్చన్ అడగండి.

శ్రీ పి. విష్ణుకుమార్ రాజు : అధ్యక్షా, అప్పుడు మంత్రుల దగ్గరకు వెళ్లి మాకు డీనోటిఫై చేయమంటే షేక్‌హేండ్ ఇచ్చారు. షేక్‌హేండ్ ఇచ్చి వేలితో గోకారు. అది మాకు అర్థం కాలేదు. షేక్‌హేండ్ ఇచ్చి గోకారు. కానీ ఆ మంత్రిగారు ఇప్పుడు మన రాష్ట్రంలో లేరు, వేరే రాష్ట్రంలో ఉన్నారు. ఆ గోకడం ఏంటో నాకు అర్థం కాలేదు.

MR. SPEAKER: Please conclude.

శ్రీ పి. విష్ణుకుమార్ రాజు : అధ్యక్షా, ఇప్పుడు ఏం చేయాలంటే, మంత్రిగారు ఎట్టి పరిస్థితిలోనూ తప్పనిసరిగా ఐ.టి. కార్యాలయాలు విశాఖపట్టణంలో పెట్టవలసిన అవసరం ఉంది.

మిస్టర్ స్పీకర్: శ్రీకాంత్‌రెడ్డిగారూ.

…

శ్రీ జి. శ్రీకాంత్‌రెడ్డి : అధ్యక్షా, ఐ.టి.ఐ.ఆర్. అంటే ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఇన్వెస్ట్‌మెంట్ రీజియన్ అని అనుకుంటాను. తప్పుంటే కరెక్ట్ చేయమని చెప్పండి. 2004 సంవత్సరానికి ముందు ఇంత చేశారు, ఆ తరువాత అంత చేశారు అని చెప్తున్నారు కాబట్టి నేను చెప్తున్నాను.

మిస్టర్ స్పీకర్ః శ్రీకాంత్‌రెడ్డి గారూ, మీరు ప్రశ్న అడగండి.

శ్రీ జి. శ్రీకాంత్‌రెడ్డిః అధ్యక్షా, నేను ప్రశ్ననే అడగబోతున్నాను. 2004వ సంవత్సరం నుండి 2009 సంవత్సరం వరకు ఐ.టి.ఐ.ఆర్.కు సంబంధించి ఎంతమేరకు పనులు జరిగాయనే విషయం కూడా గౌరవసభ్యులు తెలుసుకోవాలి. దాంతోబాటు మంత్రిగారు ఒక విషయంలో స్పష్టతనివ్వాలి. ఐ.టి.ఐ.ఆర్. అంటే కేవలం మనం చూపించేటువంటి ల్యాండ్ మాత్రమే. అక్కడకు వచ్చిన కంపెనీలు ఏమైనా ఉన్నాయా? ఆ కంపెనీలకు మీరిచ్చే ఫెసిలిటీస్ ఏమిటి? ఇప్పుడున్నటువంటి కంపెనీలే మూతపడే పరిస్థితుల్లో ఉన్నాయి. ఐ.టి. పరిశ్రమ అంటే మాకు కూడా గౌరవమే. మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఐ.టి. రంగంలో అభివృద్ధి చెందాలి. కానీ, ఐ.టి.ఐ.ఆర్. వచ్చేసింది అనడం తప్పవుతుందని నా ఉద్దేశం. ఏ పరిశ్రమలు వచ్చాయో మంత్రిగారు స్పష్టంగా తెలిపితే సంతోషిస్తాము.

మిస్టర్ స్పీకర్ః వెంకటేశ్వర రావు గారు.

శ్రీ వనమాడి వెంకటేశ్వర రావు (కాకినాడ సిటీ)ః అధ్యక్షా, గత ప్రభుత్వం ఉన్నప్పుడు తూర్పుగోదావరి జిల్లాలోని కాకినాడలో ఐ.ఐ..ఐ.టి. రూ.180 కోట్లతో మంజూరైనదని, 27.01.20.14న శంకుస్థాపన చేశారు. ఈ ఐ.ఐ..ఐ.టి. కొరకు సుమారు 100 ఎకరాల స్థలం అవసరమవుతుంది. ఆ స్థలంలో కాకుండా, జె.ఎన్.టి.యు. కాలేజ్‌లో శిలాఫలకం వేసి శంకుస్థాపన చేశారు. దానిని ఎన్నికల్లో పెద్ద ఎత్తున ప్రచారం చేసుకున్నారు. ఐఐఐటిని తీసుకువచ్చాం, విద్యారంగాన్ని మెరుగుపరుస్తాం అంటూ పెద్ద ఎత్తున ప్రచారం చేసుకున్నారు. నేటికి దాదాపు సంవత్సరం కాబోతోంది. అసలు ఐఐఐటి కాకినాడలో మంజూరయిందా, లేదా? ఒకవేళ మంజూరైతే ప్రభుత్వం దృష్టిలో ఉందా? ఉంటే, ఒకవేళ దానికి కావలసిన స్థలం కాకినాడలో ఉంది. కాబట్టి, ఐఐఐటి కాలేజ్‌ని అక్కడ నిర్మించాలని తమద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

అధ్యక్షా, మరొక్క విషయం. కేంద్ర విద్యాలయం ఏర్పాటు చేస్తామని, కాకినాడ పబ్లిక్ స్కూల్‌లో ఒక కార్యాలయం ఏర్పాటుచేశారు. ఆ కార్యాలయం కూడా పనిచేస్తున్నట్లు కనిపించడం లేదు. ఇవన్నీ కూడా ప్రచారం కోసం చేసినట్లు కనిపిస్తున్నాయే తప్ప అసలు కేంద్రం నుండి మంజూరు లభించిందా? మంజూరు వస్తే మీ దృష్టిలో ఉన్నాయా? ఉంటే వాటి నిర్మాణం ఎప్పుడు చేపడతారని గౌరవ మంత్రిగారిని తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ పల్లె రఘునాథ రెడ్డి ః అధ్యక్షా, వాసుపల్లి గణేష్ కుమార్‌గారు, విష్ణుకుమార్ రాజు గారు, శ్రీకాంత్‌రెడ్డి గారు మరియు వెంకటేశ్వరరావుగార్లు అనేక ప్రశ్నలు అడిగారు. వారడిగిన ప్రశ్నలకు సమాధానాలు వరుసగా...

అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ విడిపోక ముందు, సమైక్యాంధ్రప్రదేశ్‌లో ఈ ఐ.టి. టర్నోవర్ దాదాపుగా రూ.65,000/-కోట్లు. రాష్ట్ర విభజన జరిగిన తరువాత, క్రొత్త ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతమున్న ఐ.టి. టర్నోవర్ రూ.1600/- కోట్ల నుండి రూ.1700/-కోట్లుగా ఉంది. అంటే 2.05 శాతం మాత్రమే. అదేవిధంగా ఎంప్లాయ్‌మెంట్ విషయానికొస్తే, సమగ్ర ఆంధ్రప్రదేశ్‌లో 3,24,850 మంది ఉంటే, విడిపోయిన ఆంధ్రప్రదేశ్‌లో 21,794 మంది ఉన్నారు. అంటే 3.24 శాతం మాత్రమే ఉన్నారు. అంటే ఒక్క మాటలో చెప్పాలంటే, న్యూ ఆంధ్రప్రదేశ్‌లో స్క్రాచ్ ఉంది. జీరో ఐ.టి. ఉంది.

కానీ గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు ఈ ఐ.టి. రంగాన్ని అభివృద్ధి చేయాలనే ఆలోచనతో ఒక బృహత్తరమైన ప్రణాళిక వేసి, మూడు పాలసీలను ప్రవేశపెట్టారు. ఐ.టి., ఎలక్ట్రానిక్స్, ఇన్నొవేషన్ అండ్ కెపాసిటీ బిల్డింగ్ పాలసీలను ప్రవేశపెట్టారు. భారతదేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఆంధ్రప్రదేశ్‌లో మనం ప్రవేశపెట్టిన పాలసీలు, ఆ ఫెసిలిటీస్ లేవు. గుజరాత్ తరహాలో సింగిల్ విండో సిస్టమ్ పెట్టాం. ఎక్కడా, ఎవరూ కూడా కనీవినీ ఎరుగని రీతిలో ఒక సింగిల్ విండో సిస్టమ్ పెట్టాము. దానివల్ల చాలా కంపెనీలు వచ్చే ప్రయత్నాలు జరుగుతున్నాయి. మా టార్గెట్‌లు ఏమంటే, ఆంధ్రప్రదేశ్‌ను ఐ.టి. రంగంలో నెం.1గా మార్చాలి. సిలికాన్ కారిడార్ ఆఫ్ ఇండియాగా మార్చాలి. రానున్న 5 సంవత్సరాల లోపల, ఐ.టి. రంగంలో రూ.12 వేల కోట్ల టర్నోవర్ తీసుకురావాలి. ఎలక్ట్రానిక్ రంగంలో రూ.30 వేల కోట్ల టర్నోవర్ తీసుకురావాలి. నేషనల్ ఎక్స్‌పోర్ట్స్‌లో 5 శాతానికి తీసుకురావాలి. ఇవీ మా లక్ష్యాలు.

రానున్న 5 సంవత్సరాల్లో ఐ.టి.రంగంలో 5 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించాలనీ, ఎలక్ట్రానిక్స్ రంగంలో 4 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించాలని, అంతేకాకుండా, ఐ.టి.ఐ.ఆర్.లు విశాఖపట్నం, అనంతపూర్ మరియు తిరుపతిలో పెట్టాలనే ఆలోచనతో ప్రభుత్వం ఉంది. 10 నుండి 20 ఎలక్ట్రానిక్ మాన్యుఫాక్చరింగ్ క్లస్టర్స్ తయారుచేయాలనీ, ఎలక్ట్రానిక్ మాన్యుఫాక్చరింగ్ హబ్‌ను విశాఖపట్నంలో ఏర్పాటుచేయాలనే ఉద్దేశంతో మా ప్రభుత్వం ఉంది. ఈ రాష్ట్రంలో ప్రతి ఒక్క ఇంటిలో ఒక ఇ-లిటరేట్‌ను తయారుచేయాలనీ, ప్రతి ఒక ఇంటిలో ఒక పారిశ్రామికవేత్తను తయారుచేయాలనే ఉద్దేశంతో బృహత్తర బ్లూప్రింట్ గానీ, రిఇమేజనింగ్ ఆంధ్రప్రదేశ్‌గానీ, కొత్త పాలసీలు, న్యూ సిస్టమ్స్, ఇలా చాలా ఫెసిలిటీస్ కల్పించాము.

కంపెనీలకు భూమి కేటాయింపు విషయంలో, 24x7 విద్యుత్ సరఫరా విషయంలో గానీ చాలా సౌకర్యాలు కల్పిస్తున్నాము. అవన్నీ వెబ్‌సైట్‌లో పెట్టడం జరిగింది. అంతే గాకుండా, వైజాగ్‌లో ఏం జరిగిందని విష్ణుకుమార్‌రాజు గారు ఒక విషయం అడిగారు. మరొక్క రెండు నిమిషాలు సమయమిస్తే వారి ప్రశ్నకు సమాధానం చెప్తాను.

మొదటి సి.సి.ఐ.టి. సమావేశంలో 9 కంపెనీలను రికమెండ్ చేశాము. 34.5 ఎకరాల స్థలం కేటాయించాము. 4260 మందికి ఉద్యోగవకాశాలు కలుగజేస్తామని చెప్పారు. రెండవ సి.సి.ఐ.టి. సమావేశంలో 9 కంపెనీలను రికమెండ్ చేశాము. 22.5 ఎకరాల స్థలం కేటాయించాము. 8,400 మందికి ఉద్యోగవకాశాలు కలుగజేస్తామని చెప్పారు. అంటే, మొత్తంగా 57 ఎకరాల స్థలం ఇస్తూ, 12,660 మందికి ఉద్యోగావకాశాలు కలుగజేసేందుకు అగ్రిమెంట్లు కూడా తీసుకున్నాము. స్పేస్‌కు సంబంధించి, మొదటి సి.సి.ఐ.టి. సమావేశంలో 5 కంపెనీలను రికమెండ్ చేశాము. 10,000 చ.అ.ల బిల్డింగ్ ఇచ్చాము. 330 మందికి ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నారు. రెండవ సి.సి.ఐ.టి. సమావేశంలో 3 కంపెనీలను రికమెండ్ చేశాము. 3,850 చ.అ.ల బిల్డింగ్ ఇచ్చాము. 85 మందికి ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నారు. అంటే, మొత్తంగా 13,850 చ.అ.ల భవనం ఇవ్వడమే కాకుండా ఉద్యోగావకాశాలు కూడా కల్పించాము. అదే విధంగా హిల్-1లో 7 ఎకరాల స్థలం 2 కంపెనీలకు ఇస్తూ, 550 మందికి ఉద్యోగావకాశాలు, హిల్-2లో 40.70 ఎకరాలు 13 కంపెనీలకూ, నాన్-సెజ్ ఏరియా క్రింద 25 ఎకరాల స్థలం 6 కంపెనీలకు ఇస్తూ, 1250 మందికి ఉద్యోగావకాశాలు కల్పించాము. హిల్-3లో 104.8 ఎకరాల స్థలం కేటాయించడం జరిగింది. 7 కంపెనీలు వచ్చాయి. **13.4** ఉద్యోగాలు ఇచ్చాము. అదేవిధంగా విప్రో కంపెనీ వారు 6400 ఉద్యోగాలు కల్పిస్తామంటే వారికి స్పేస్ ఇచ్చాము. టెక్ మహీంద్ర కంపెనీకి 5000 మందికి ఉద్యోగాలు ఇస్తామంటే, వారికి 10 ఎకరాల స్థలం ఇచ్చాము. షమీర్‌కు 13 ఎకరాలు, స్మాల్ వి-సెజ్‌లో 6000 మంది ఉన్నారు. మొత్తం 14,000 మంది ఇప్పుడు అక్కడ ఉద్యోగాలు చేస్తున్నారు. ఈ ప్రభుత్వం చేస్తున్న ప్రక్రియ పట్ల నాకు నమ్మకం, విశ్వాసమున్నాయి. రానున్న 5 సంవత్సరాలలోపల నెం.1 ఐ.టి. స్టేట్ గా మన రాష్ట్రం మారుతుంది. గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారి వల్లనే, ప్రపంచ పటంలో హైదరాబాద్‌కు ప్రత్యేక స్థానం లభించింది. కాబట్టి ఆయన చొరవ, ఆయన శక్తి సామర్థ్యాల వలన ఐ.టి. ఆంధ్రప్రదేశ్‌గా మారుతుంది. ఇది సిలికాన్ కారిడార్ స్టేట్‌గా మారుతుందనడంలో ఏవిధమైన సందేహం లేదు.

**MR.SPEAKER: Question No.616 (3), Minister for Finance.**

ప్రశ్న నెం.616 (3)

**శ్రీ ఆదిమూలపు సురేష్, ఎం.ఎల్.ఎ.,**

అ) 13వ ఆర్థిక సంఘం ద్వారా రాష్ట్రానికి బకాయి ఉన్న గ్రాంటు మొత్తమెంత ?

ఆ) ఇందుకు సంబంధించి శాఖ వారీ వివరాలేమిటి ?

ఇ) వివిధ శాఖలకు విడుదల చేసిన మొత్తం పరిమాణం వివరాలేమిటి ?

ఈ) 13వ ఆర్థిక సంఘం గ్రాంటుకు సంబంధించి కేంద్రం నుండి మిగిలిన గ్రాంటును పొందడానికి రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చాల్సిన అవసరమున్న షరతులేమిటి ?

ఉ) ప్రభుత్వం ఆ షరతులన్నింటిని నెరవేర్చిందా, 75 శాతం గ్రాంటు కోసం వినియోగ ధృవపత్రాన్ని ఇచ్చిందా, లేనట్లయితే అందుకు గల కారణాలేమిటి ?

**ఆర్థిక మరియు ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి (శ్రీ యనమల రామకృష్ణుడు) :**

అ) 13వ ఆర్థిక సంఘం గ్రాంట్ల క్రింద కేంద్ర ప్రభుత్వం నుండి రూ.2,783.00 కోట్ల మొత్తం బకాయి ఉంది.

ఆ) శాఖ వారీ వివరాలను 1వ అనుబంధంలో ఇవ్వడమయింది.

ఇ) శాఖ వారీ వివరాలను 1వ అనుబంధంలో ఇవ్వడమయింది.

ఈ) వివరాలను 2వ అనుబంధంలో ఇవ్వడమయింది.

ఉ) అవునండీ.

## అనుబంధం - I

రూ. కోట్లలలో

2014-15లో 13 ఆర్థిక సంఘం క్రింద గ్రాంట్లను పేర్కొనే పట్టిక

| వరుస సంఖ్య | రంగం | శాఖ | 2014-15 సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం నుండి బకాయివున్న మొత్తం | కేంద్ర ప్రభుత్వం నుండి అందిన మొత్తం | ఇప్పటివరుకు శాఖకు విడుదల చేసిన మొత్తం | 2014-15లో కేంద్ర ప్రభుత్వం నుండి అందవలసిన మిగులు మొత్తం |
|---|---|---|---|---|---|---|
| 1 | స్థానిక సంస్థలు | | | | | |
| ఎ) | పిఆర్ సంస్థలు | పిఆర్&ఆర్‌డి శాఖ | 1774.80 | 629.19 | 1246.35 | 1145.61 |
| బి) | పట్టణ స్థానిక సంస్థలు | ఎంఎ&యుడి శాఖ | 818.36 | 184.99 | 334.99 | 633.37 |
| సి) | ప్రత్యేక ప్రాంత గ్రాంటులు | పిఆర్&యుడి శాఖ | 11.65 | 2.79 | 11.61 | 8.86 |
| | మొత్తం స్థానిక సంస్థలు | | 2604.81 | 816.97 | 1592.95 | 1787.84 |
| 2. | న్యాయం అందించడాన్ని మెరుగుపర్చడం | న్యాయ శాఖ | 89.87 | 0.00 | 2.38 | 89.87 |
| 3. | రాష్ట్ర, జిల్లా స్థాయిలో గణాంక విధానాన్ని మెరుగుపర్చడం | ప్రణాళికా శాఖ | 7.80 | 0.00 | 2.60 | 7.80 |
| 4. | ఉద్యోగి & పింఛను డేటా బేస్ | ఆర్థిక శాఖ | 4.37 | 0.00 | - | 4.37 |
| 5. | రోడ్లు, వంతెనల నిర్వహణ | పిఆర్&ఆర్‌డి, టిఆర్&బి&డబ్ల్యు శాఖలు | 326.00 | 156.00 | 275.01 | 170.00 |
| 6. | సామర్థ్యం పెంపు (ఎస్‌డిఆర్‌ఎఫ్) | రెవెన్యూ(డిఎం) శాఖ | 10.69 | 0.00 | 3.50 | 10.69 |
| 7. | రాష్ట్ర విపత్తుల సహాయ నిధి | రెవెన్యూ(డిఎం) శాఖ | 230.85 | 230.85 | 230.85 | 0.00 |
| 8. | ఎలిమెంటరీ విద్య | పాఠశాల విద్యా శాఖ | 120.72 | 0.00 | - | 120.72 |

-2-

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 9. | అటవీ సంరక్షణ | ఇఎఫ్ఎస్&టి శాఖ | 36.39 | 0.00 | 23.95 | 36.39 |
| | రెన్యువేబుల్ ఎనర్జీకి ప్రోత్సాహం(*) | ఇంధన శాఖ | 0.00 | - | - | 0.00 |
| 10. | శిశు మరణ రేట్లను తగ్గించేందు కోసం ప్రోత్సాహకం(*) | హెచ్ఎం&ఎఫ్‌డబ్ల్యు శాఖ | 0.00 | 0.00 | 6.41 | 0.00 |
| 11. | యుఐడిలను జారీ చేసేందుకోసం ప్రోత్సాహకం | ప్రణాళికా శాఖ | 66.19 | 0.00 | - | 66.19 |
| 12. | జిల్లా నవీకరణ నిధి | ప్రణాళికా శాఖ | 6.50 | 0.00 | 7.07 | 6.50 |
| 13. | రాష్ట్ర నిర్దిష్ట అవసరాలు | | 513.09 | 30.46 | 128.78 | 482.63 |
| | వెరశి మొత్తం | | 4017.28 | 1234.28 | 2273.50 | 2783.00 |

(*) ఎఫ్‌సి నివేదికలో నిర్దిష్ట పరిచినట్లుగా పనితీరు ఆధారంగా గ్రాంటు మొత్తాన్ని నిర్ణయించడమవుతుంది.

| క్రమ సంఖ్య | పథకం | శాఖ | 2014-15 సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన మొత్తం | కేంద్ర ప్రభుత్వం నుంచి అందిన మొత్తం | ఇప్పటివరకు శాఖకు విడుదల చేసిన మొత్తం | 2014-15లో కేంద్ర ప్రభుత్వం నుంచి అందవలసిన మిగిలిన మొత్తం |
|---|---|---|---|---|---|---|
| | రాష్ట్ర విభజన అనంతరం కింద ఉన్న పథకాలు | | | | | |
| 1. | ఉప్పు ప్రభావిత ప్రాంతాలలో నీటి నాణ్యతను మెరుగుపరచడానికి గ్రాంటులు | ఆర్‌డబ్ల్యుఎస్ శాఖ | 257.00 | 0.00 | 35.82 | 257.00 |
| 2. | దుర్భేద్య గిరిజన ప్రాంతాలలో త్రాగు నీటి కల్పన | టిడబ్ల్యు శాఖ | 69.11 | 0.00 | 11.76 | 69.11 |
| 3. | సీడ్ బ్యాంకు పథకం | ఎ&సి శాఖ | 12.49 | 7.49 | 21.73 | 5.00 |
| 4. | హైదరాబాదు, విశాఖపట్టణంలో గ్రేహౌండ్స్ ప్రాంతీయ శిక్షణా సదుపాయాలను పటిష్ఠపరచడం. | హోం శాఖ | 0.37 | 0.00 | - | 0.37 |
| 5. | అంబర్‌పేట నుండి మెదక్‌కు పోలీస్ శిక్షణా కళాశాలను మార్చడం. వరంగల్ వద్ద పోలీస్ శిక్షణా కళాశాల స్థాయిని పెంచడం. కరీంనగర్‌లో పోలీసు శిక్షణా కళాశాలను స్థాపించడం. | హోం శాఖ | 0.00 | 0.00 | 9.60 | 0.00 |
| 6. | జైళ్ళ నిర్మాణం | హోం శాఖ | 20.00 | 10.00 | 12.18 | 10.00 |
| 7. | సంస్కృతి సంరక్షణ కాపాడటం & ప్రచారం చేయడం | వైఎటి&సి శాఖ | 14.04 | 0.00 | 0.00 | 14.04 |

-2-

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 8. | విజయవాడ, నెల్లూరు, అనంతపురము & వరంగల్ వద్ద శిల్పారామంను నెలకొల్పడం | వైఎటి&సి శాఖ | 11.25 | 0.00 | 1.00 | 11.25 |
| 9. | అగ్ని మాపక అత్యవసర సర్వీసులు | హోం శాఖ | 2.29 | 1.44 | 2.36 | 0.85 |
| 10. | 560 రక్షిత పురాతన వారసత్వ స్థలాలను రక్షించడం | వైఎటి&సి శాఖ | 17.46 | 8.73 | 23.31 | 8.73 |
| 11. | ప్రత్యేకించి గ్రామీణ ప్రాంతాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను స్థాపించడం | హెచ్ఎం&ఎఫ్డబ్ల్యు శాఖ | 100.60 | 0.00 | 8.22 | 100.60 |
| 12. | గాలి, నీరు పర్యవేక్షణా పరికరాన్ని సమకూర్చడానికి, పర్యవేక్షణా పద్ధతులను నెలకొల్పి మూల ధన వ్యయాన్ని సమకూర్చడానికి కాలుష్య నియంత్రణ మండలిని పటిష్టపరచడం. | ఇపిఎస్&టి శాఖ | 8.48 | 2.80 | 2.80 | 5.68 |
| | మొత్తం | | 513.09 | 30.46 | 128.78 | 482.63 |

## అనుబంధం - II

### 13వ ఆర్థిక సంఘం క్రింద గ్రాంట్ల విడుదల కోసం నిర్ధిష్టపరచిన షరతులు (సంక్షిప్తంగా)

1. స్థానిక సంస్థ గ్రాంట్లు

| | |
|---|---|
| ఎ. ప్రాథమిక గ్రాంట్లు | ఇప్పటికే అందిన గ్రాంట్ల కోసం నిర్ధిష్టపరిచిన నమూనాలో వినియోగ ధృవపత్రాన్ని సమర్పించిన పిదప గ్రాంట్లను విడుదల చేయడమవుతుంది. |
| బి. నిర్వహణ గ్రాంట్లు | దిగువ షరతులను పాటించిన తర్వాత గ్రాంట్లను విడుదల చేయడమవుతుంది. |
| 1. సాధారణ షరతులు | స్థానిక సంస్థలకు ఎన్నికల నిర్వహణ |
| 2. ఆర్థిక, అకౌంట్స్, బడ్జెట్ | ఈ షరతును పాటిస్తున్నట్లు తెలియజేసేందుకు ఏదేని రాష్ట్ర ప్రభుత్వం.<br>ఎ) బడ్జెట్ పత్రాలకు సంబంధిత అనుబంధాన్ని సమర్పించాలి.<br>బి) సిఫారసు చేసినట్లుగా అకౌంటింగ్ పద్ధతులను గ్రామీణ, పట్టణ స్థానిక సంస్థలలో ప్రవేశపెట్టడమయిందని ధృవీకరణ. |
| 3. పిఆర్ఐలు/యుఎల్‌బిల ఆడిట్ | ఈ షరతును పాటిస్తున్నట్లు తెలియజేసేందుకు సి &ఎజి నుండి ధృవీకరణ |
| 4. ఆంబుడ్స్‌మెన్ | స్వతంత్ర స్థానిక సంస్థ పద్ధతిని రాష్ట్ర ప్రభుత్వం తప్పనిసరిగా అమలుచేయాలి. ఈ షరతును పాటిస్తున్నట్లు తెలియజేసేందుకు రాష్ట్ర ప్రభుత్వంచే స్వీయ ధృవీకరణ. |
| 5. ఎలక్ట్రానిక్ నిధుల బదిలీ | అమలుచేసిన ఏర్పాట్ల వివరణతో ఈ షరతును పాటిస్తున్నట్లు తెలియజేసేందుకు రాష్ట్ర ప్రభుత్వాలచే స్వీయ ధృవీకరణ. |
| 6. ఎస్ఎఫ్‌సిలు-ఎస్ఎఫ్‌సి సభ్యులుగా నియామకం కోసం యోగ్యులైన వ్యక్తుల అర్హతలను నిర్ధిష్టపరచడం. | ఈ షరతును పాటిస్తున్నట్లు తెలియజేసేందుకు సంబంధిత చట్టం దాని ప్రకటన చేయడం. |

| | |
|---|---|
| 7. ఆస్థిపన్ను విధింపు | ఆస్థిపన్నును విధించేందుకు అన్ని స్థానిక సంస్థలకు పూర్తిగా అధికారమివ్వాలి(అన్ని రకాల నివాస, వాణిజ్య ఆస్తుల పన్నుతో కలుపుకుని) ఈ విషయంలో అడ్డంకులను తొలగించాలి. ఈ షరతును పాటిస్తున్నట్లు తెలియజేసేందుకు రాష్ట్ర ప్రభుత్వంచే స్వయం-ధృవీకరణ. |
| 8. ఆస్థిపన్ను బోర్డు | ఈ షరతును పాటిస్తున్నట్లు తెలియజేసేందుకు ఆస్థిపన్ను బోర్డు ఏర్పాటు అలాగే రాష్ట్ర ప్రభుత్వ గెజిట్‌లో బోర్డుచే పని ప్రణాళిక ప్రచురణ కోసం సంబంధిత చట్టం చేయడం లేదా రాష్ట్ర ప్రభుత్వంచే అవసరమైన కార్యనిర్వాహక ఆదేశాల జారీ. |
| 9. సేవల బట్వాడా ప్రమాణాలు | వచ్చే ఆర్థిక సంవత్సరం ముగిసేనాటికి సాధించాలని ప్రతిపాదించబడిన నాలుగు సేవా రంగాలు - నీటి సరఫరా, మురుగుపారుదల, వరదనీటి కాలువలు, ఘన వ్యర్థ్యాల నిర్వహణకోసం సేవా ప్రమాణాలను రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించాలి లేదా మునిసిపలు కార్పొరేషన్లు, మునిసిపాలిటీలు ప్రకటించేలా చూడాలి. అట్టి ప్రచురణ ఈ షరతును పాటిస్తున్నట్లు తెలియజేస్తుంది. |
| 10. విపత్తుల నిర్వహణ | ఒక మిలియన్ కంటే ఎక్కువ జనాభా ఉన్న (2001 జనాభా లెక్కలు) అన్ని మునిసిపలు కార్పొరేషన్లు తమ సంబంధిత అధికార పరిధిలో అగ్ని ప్రమాదాలకు స్పందన & నివారణ ప్రణాళికను తప్పనిసరిగా అమలుచేయాలి. సంబంధిత రాష్ట్ర ప్రభుత్వ గెజిట్‌లో ఈ ప్రణాళికల ప్రచురణ ఈ నిబంధనను పాటిస్తున్నట్లు తెలియజేస్తుంది. |

2. రోడ్లు వంతెనల నిర్వహణ కోసం గ్రాంట్లు :

ఎంహెచ్ 3054 - ప్రణాళికేతరం క్రింద 2012-13, ఆర్ఇ 2013-14, బిఇ 2014-15 సంవత్సరానికి వాస్తవ వ్యయం నిర్ధిష్టపరచిన మొత్తాల కంటే తక్కువ ఉండకూడదు.

3. అడవుల గ్రాంట్లు :

1. ఎంహెచ్ 2406-ప్రణాళికేతరం క్రింద, 2012-13, ఆర్ఇ 2013-14, బిఇ 2014-15 సంవత్సరానికి వాస్తవ వ్యయం నిర్ధిష్టపరిచిన మొత్తాల కంటే తక్కువ ఉండకూడదు.
2. నిర్వహణ ప్రణాళికలను 80 శాతానికిపైగా ఆమోదించాలి.

-3-

Chairman

ఎలిమెంటరీ విద్య గ్రాంట్లు :

ఎంహెచ్ 22[illegible] ఎస్ హెచ్(01) - ప్రణాళిక, ప్రణాళికేతరం క్రింద 2012-13, ఆర్ఇ 2013-14, బిఇ 2014-15 సంవత్సరానికి వాస్తవ వ్యయాన్ని గత సంవత్సరం కంటే 8 శాతం పెంచాలి.

5. పునరుత్పాదక ఇంధన ప్రోత్సాహకం :

01-04-2010 నుండి 31-03-2014 వరకు ఎండబ్ల్యుల్లో అదనపు పునరుత్పాదక ఇంధన సామర్థ్యంలో రాష్ట్రాల సాఫల్యతపై ప్రోత్సాహాలు ఆధారపడి ఉంటాయి. రాష్ట్రాలచే అదనపు సామర్థ్యంపై భారత ప్రభుత్వం ప్రచురించిన డేటా ఆధారంగా పనితీరు సమీక్ష ఉంటుంది.

6. శిశు మరణాల రేటు తగ్గుదలకు ప్రోత్సాహకం :

ఐఎంఆర్ సూచికలలో మెరుగుదలను బట్టి వార్షికంగా ప్రతి రాష్ట్ర అర్హతను నిర్ధారించడమవుతుంది. భారత రిజిస్ట్రారు జనరల్ (ఆర్‌జిఐ)చే వార్షికంగా నిర్వహించబడిన శాంపిల్ రిజిస్ట్రేషన్ సిస్టం(ఎస్ఆర్ఎస్) క్రింద సర్వే నుండి ఈ నిర్ధారణ ఉంటుంది.

7. అన్ని ఇతర గ్రాంట్లు :

I. శాఖ ఇప్పటికే పొందిన గ్రాంట్ల కోసం నిర్దిష్ట నమూనాలో వినియోగ ధృవపత్రాన్ని సమర్పించాలి.

II. వినియోగ ధృవపత్రం ఆధారంగా, తదుపరి గ్రాంట్లను విడుదల చేయమని కేంద్ర ప్రభుత్వ సంబంధిత మంత్రిత్వ శాఖలు కేంద్ర ప్రభుత్వ ఆర్థిక మంత్రిత్వ శాఖకు సిఫారసు చేయాల్సిఉంటుంది.

శ్రీ ఆదిమూలపు సురేష్ (సంతనూతలపాడు)ః అధ్యక్షా, ధన్యవాదాలు. 13వ ఆర్థిక సంఘం గడువు వచ్చే మార్చి 31వ తారీఖున ముగియనుంది. ఆలోపే మనకు రావలసిన నిధులన్నింటినీ రాబట్టుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. 13వ ఆర్థిక సంఘం నుండి ఇంతవరకు విడుదల కాబడినవి గానీ, రావలసినవి గానీ అన్నీ కలుపుకొని సుమారు రూ.6000/-కోట్లు. ఇప్పటివరకు వివిధ శాఖలకు విడుదల చేసిన మొత్తం కన్నా, 2014-15 సంవత్సరానికి సంబంధించి కేంద్రప్రభుత్వం నుండి రావలసిన బకాయి ఎక్కువగా ఉంది. గౌరవనీయులైన కేంద్ర ఆర్థిక మంత్రిగారిచ్చిన సమాధానాన్ని బట్టి ఈ క్రింది విధంగా తెలుస్తోంది.

12 శాఖలకు ఇప్పటివరకు విడుదల చేసిన మొత్తం రూ.2144.72 కోట్లు. దానితోపాటు రాష్ట్ర నిర్దిష్ట అవసరాలకోసం స్పెషల్ ప్రాజెక్ట్స్ ఏమైనా ఏర్పాటు చేసుకుంటే, వాటికోసం సపరేట్‌గా అలాట్‌మెంట్ ఇస్తారు. అవి ఇప్పటివరకు రూ.128.78 కోట్లు. మొత్తం కలిసి రూ.2273.50 కోట్లు మాత్రమే ఇప్పటి వరకు కేంద్రం నుండి వచ్చింది. అదేవిధంగా 2014-15 సంవత్సరానికి, రాష్ట్ర నిర్దిష్ట అవసరాలతో మొత్తం కలిపి, సుమారు రూ.4017/-

కోట్లు రావలసి ఉంది. కాని ఇప్పటివరకు కేవలం రూ.1,234 కోట్లు మాత్రమే కేంద్రప్రభుత్వం నుంచి వచ్చింది. ఇంకా రూ.2,783 కోట్లు కేంద్రప్రభుత్వం నుంచి రాబట్టుకోవల్సిన అవసరం ఉంది.

MR.SPEAKER: Suresh garu, kindly put your question.

శ్రీ ఆదిమూలపు సురేష్ ః అధ్యక్షా, కేంద్రప్రభుత్వం నుంచి మిగిలిన నిధులను రాబట్టుకోవాల్సిన సమయం మార్చి 31, 2015 వరకు మాత్రమే ఉంది. ఇప్పటివరకు వచ్చిన నిధులలో మనం డెబ్బై శాతం ఖర్చుపెట్టి యుటిలైజేషన్ సర్టిఫికేట్ ఇస్తే తప్ప, మిగిలిన నిధులు వచ్చే అవకాశం లేదు. ఈ నిధులలో అధికభాగం స్థానికసంస్థలకు రావలసినవి ఉన్నాయి. పారిశుద్ధ్యం, నీటి పథకాలకు విడుదల కావలసిన నిధులు కేవలం పదమూడవ ఆర్థిక సంఘంపై ఆధారపడిన విషయం సభలో ఉన్న 175 మంది ఎమ్మెల్యేలకందరికీ తెలిసిన విషయమే. ఏసీడీపి నిధులు మనకు లేవు కనుక స్థానికసంస్థలకు నిధులు విడుదల కాకపోవడానికి ప్రధాన కారణం మనందరకూ తెలిసిన విషయమే. స్థానికసంస్థలకు ఎన్నికలు జరుగలేదు. పదమూడవ ఆర్థిక సంఘం నిధుల కోసం నిర్దిష్టమైన షరతులలో ఇది సాధారణ షరతు.

మిష్టర్ స్పీకర్ః సురేష్ గారూ, ముగించండి.

శ్రీ ఆదిమూలపు సురేష్ అధ్యక్షా, రెండు నిమిషాలలో ముగిస్తాను. ఇది ముఖ్యమైన ప్రశ్న.

స్థానికసంస్థలకు 2014-15వ సంవత్సరానికి కేంద్రప్రభుత్వం నుంచి బకాయి ఉన్న మొత్తం రూ.2,604 కోట్లు, కానీ మనకు రూ.1,592 కోట్లు మాత్రమే వచ్చింది. నిర్దిష్ట అవసరాల కోసం ప్రతిపాదించిన పథకాలు కొన్ని ఉన్నాయి. అందులో ఉప్పు ప్రభావిత ప్రాంతాలు ముఖ్యమైనది.

MR.SPEAKER: Suresh garu put your question.

DR.A.SURESH ః Sir, I am putting the same question through you. I would like to ask the Hon'ble Minister - what efforts are being made by them to take some extension? Sir, I got some specific questions. The main problem with the Government is …'మాటలేమో కోటలు దాటుతున్నాయి, చేతలేమో గడపలు దాటడం లేదు' అన్న చందంగా ప్రభుత్వ తీరు ఉన్నది. They came up with some lofty ideals. From our side, we give hundred percent co-operation to them. We wish that they should achieve all their aims and objectives. ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలు తప్పకుండా నెరవేర్చాలి. 13వ ఆర్థిక సంఘం మైనర్ పంచాయితీలకు కరెంట్

బిల్లులను కూడా తగ్గించే ఆలోచనలు చేస్తుందని బయట నుంచి వార్తలు వినిపిస్తున్నాయి. I would like the Hon'ble Finance Minister, through you, to give clarification on this point. Sir, 13th Finance Commission is a Constitutional body, and we are unable to obtain money from that Constitutional Body. 13వ ఆర్థిక సంఘం కాలపరిమితి అయిపోవడానికి వచ్చింది. 14వ ఆర్థిక సంఘం కూడా వచ్చింది. విదేశీ పెట్టుబడులు వస్తున్నాయంటే ఎలా నమ్మాలి. My intention is very very clear. 13వ ఆర్థిక సంఘం నిధులు మనకు చాలా అవసరం. ట్రైబల్ వెల్ఫేర్, పంచాయితీరాజ్ శాఖ పరిధిలో ఉప్పు ప్రభావిత ప్రాంతాలు ఉన్నాయి. ఈ రెండు ప్రాజెక్టులు నిర్ధిష్టమైన ప్రాజెక్టులు. రూ.265 కోట్లు, రూ.65 కోట్లు నిధులను గౌరవ మంత్రివర్యులు కేటాయించారు. ఇంతవరకు ఒక్క రూపాయి రాలేదు.

MR. SPEAKER: Suresh garu, please be seated. Yes, Minister for Finance.

SRI YANAMALA RAMAKRISHNUDU: Sir, the 13th Finance Commission is a Constitutional body and as decided by it, we will get lot of grants. అందులో ఏ విధమైన అనుమానం లేదు. రెండవ విషయం, గత ఎన్నికలలో అప్పటి ప్రభుత్వం ఎన్నికల సమయంలో దానిని ఆపేసింది. ఇప్పటివరకు రూ.1,234.28 కోట్లు కేంద్రప్రభుత్వం ఇచ్చింది. మేము రూ.2,273.50 కోట్లు విడుదల చేశాం. దాదాపు కేంద్ర ప్రభుత్వం నుంచి చాలావరకు నిధులు వచ్చాయి. ఇంకా మిగిలిన నిధులు రావలసిన అవసరం ఉంది. దీన్నిబట్టి చూస్తే, కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చిన దానికంటే రాష్ట్ర ప్రభుత్వం దాదాపు రూ.1,000 కోట్లు ముందుగా విడుదల చేసింది. రాష్ట్ర ఖజానా ఇబ్బందికరంగా ఉన్నా, లోకల్ బాడీస్, మిగిలిన సంస్థలు ఇబ్బంది పడకుండా ఉండేందుకు రూ.2,000 కోట్ల పైచిలుకు విడుదల చేశాం. తరువాత వచ్చిన నిధులను సర్దుబాటు చేసుకోవచ్చునన్న ఉద్దేశంతో అదనంగా రూ.1,000 కోట్లు రాష్ట్ర బడ్జెట్‌నుంచి విడుదల చేశాం. కేంద్రప్రభుత్వం నుంచి మిగిలిన నిధులు మార్చి 31వ తేదీ లోపల వస్తాయి. 13వ ఆర్థిక సంఘం సూచించిన శాతం ప్రకారం నిధులు మనకు నిర్ధిష్ట సమయంలో తప్పకుండా వస్తాయి. We are pursuing the matter with the Government of India.

మూడవ విషయం, రాష్ట్ర ప్రభుత్వం తరుపున అన్ని యుటిలైజేషన్ సర్టిఫికేట్లు కేంద్రప్రభుత్వానికి పంపించాం. 13వ ఆర్థిక సంఘం సూచించిన దాని ప్రకారం నిధులు విడుదల అవుతాయి. ఆ నిధులు వచ్చిన వెంటనే రాష్ట్రప్రభుత్వం ముందుగా ఇచ్చిన నిధులను మినహాయించుకొని మిగిలిన నిధులు లోకల్ బాడీస్‌కు, మిగిలిన సంస్థలకు విడుదల చేస్తాం. ఇందులో ఏ విధమైన సంశయం అక్కరలేదు. ప్రభుత్వం ఇటీవల పవర్ బిల్లులను విడుదల చేసింది. పంచాయితీలు, మున్సిపాలిటీలు, కార్పోరేషన్లు అందులో నుంచే చెల్లించాలని స్పష్టంగా సూచనలు ఇచ్చాం.

**మిస్టర్ స్పీకర్: ప్రశ్న నెంబరు.595**

**ప్రశ్న నెంబరు.595(4):**

**సర్వశ్రీ యరపతినేని శ్రీనివాసరావు, జి.వి.ఆంజనేయులు, దామచర్ల జనార్ధనరావు, ఎమ్మెల్యేలు.**

**గౌరవనీయులైన వ్యవసాయశాఖ మంత్రి గారు దయచేసి ఈ కింది సమాచారం తెలియజేస్తారా:**

అ) రాష్ట్రంలో బిందు, తుంపర సేద్యం క్రింద ఉన్న ఎకరాల జిల్లా వారీ సంఖ్య ఎంత?

ఆ) బిందు, తుంపర సేద్యాన్ని ప్రోత్సహించడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి?

**వ్యవసాయ శాఖా మంత్రి (శ్రీ పత్తిపాటి పుల్లారావు):**

అ) అవునండీ, బిందు, తుంపర విధానాలతో సహా 2003-04 సంవత్సరం నుంచి 2013-14 సంవత్సరం వరకు రాష్ట్రంలో సూక్ష్మసేద్యం క్రింద ఇంతవరకు 13,90,974 ఎకరాలకు వర్తింపచేయడమయింది. జిల్లావారీ వివరాలను సభాసమక్షంలో ఉంచడమయింది.

ఆ) అవునండీ, బిందు, తుంపర సేద్యాన్ని ప్రోత్సహించడానికి ప్రభుత్వం ఈ క్రింది చర్యలను తీసుకుంటున్నది.

1) కేంద్ర ప్రభుత్వం 2014-15 నుంచి జాతీయ సూక్ష్మ సేద్య మిషన్ (ఎస్ఎంఎంఐ)ను ఏకీకరణ, విలీనం చేస్తూ జాతీయ సుస్థిర వ్యవసాయ మిషన్ (ఎన్ఎంఎస్ఏ) అనే నూతన పథకాన్ని రూపొందించింది. ఎన్ఎంఎస్ఏ కింద నిర్వహించే నాలుగు అంశాలలో వ్యవసాయ సంబంధ నీటి నిర్వహణను (ఓఎఫ్‌డబ్ల్యుఎం) సూక్ష్మ సేద్యం వ్యవహరిస్తుంది. 2014-15 సంవత్సరానికి రూ.311.54 కోట్ల వ్యయంతో 41895 హెక్టార్ల ప్రాంతాన్ని వర్తింపచేయడానికి ఓఎఫ్‌డబ్ల్యుఎం కోసం కేంద్ర ప్రభుత్వం వార్షిక కార్యాచరణ ప్రణాళికను ఆమోదించింది.

2) ఆంధ్రప్రదేశ్ రైతుల ప్రయోజనం కోసం ఎస్ఎంఎస్ఎ ప్రమాణాల ప్రకారం, కేంద్ర ప్రభుత్వం సమకూర్చిన సహాయానికి అదనంగా రాష్ట్ర ప్రభుత్వం అదనపు సహాయాన్ని అందిస్తున్నది.

3) 10 ఎకరాల వరకు భూమిని కలిగివున్న అనంతపురము జిల్లా రైతులకు ప్రత్యేక సబ్సిడీని అంటే 90 శాతం సబ్సిడీని ప్రభుత్వం అందిస్తున్నది.

4) జిల్లాలోని ఏదేని మీసేవ కేంద్రం నుంచి రైతులు వారి దరఖాస్తులను నమోదు చేసుకోవడానికి అవకాశం ఇవ్వడమయింది. సకాలంలో ఏదేని ప్రదేశంలోని మీ-సేవ కేంద్రాల ద్వారా రైతులు వారి దరఖాస్తుల స్థితిని తెలుసుకోవచ్చు.

5) దరఖాస్తుల నమోదు సీనియారిటీ ఆధారంగా మంజూరులను జారీ చేయడమయింది.

6) జిల్లాలోని జాబితాలో చేర్చిన ఎంఐ కంపెనీల నుండి ఏదేని ఎంఐ కంపెనీని రైతు ఎంపిక చేసుకోవచ్చు.

7) నమోదు సమయంలో, సబ్సిడీ మంజూరు తుది విడుదల సమయంలో రైతులకు ఎస్ఎంఎస్ అలర్ట్‌లను పంపడమవుతుంది.

శ్రీ యరపతినేని శ్రీనివాసరావు (గురజాల): అధ్యక్షా, ఉద్యానవన పంటలకు, కూరగాయల పంటలకు ఈ బిందు, తుంపర సేద్యం అనుకూలంగా ఉంటుంది. మెట్ట ప్రాంతాలలో, నీటి లభ్యత తక్కువగా ఉన్న ప్రాంతాలలో ఈ పంటలను కాపాడడం దీని ప్రధాన ఉద్దేశం. 2013-14 సంవత్సరం వరకు రాష్ట్రంలో సూక్ష్మసేద్యం కింద ఇంతవరకు 13,90,974 ఎకరాలకు వర్తింప చేయడమయిందన్నారు. దీనిలో ప్రధానంగా ఎస్ఎస్ఎంఎ ప్రమాణాల ప్రకారం కేంద్ర ప్రభుత్వం నుంచి ఒక ఎకరాకు ఎంత సబ్సిడీ ఇస్తున్నారు? దానికి అదనంగా రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎంత సబ్సిడీ రైతాంగానికి వర్తింపచేస్తున్నారు? ఈ పద్ధతిలో గతం నుంచి కొన్ని ఆరోపణలు ఉన్నాయి.

...

అదేమంటే పేపర్ల మీద చూపించే ఎకరాలకన్నా, క్షేత్ర స్థాయిలో జరుగుతున్న ఆచరణ విషయంలో చూసినట్లయితే అవి తక్కువగా ఉన్నాయని ఒక ఆరోపణ వుంది. ఇది వాస్తవమేనా? అయితే ఇక్కడ జిల్లాలవారీగా ఫిగర్స్ ఇచ్చారు. ఆ ఫిగర్స్ వాస్తవమయితే ఏయే ప్రాంతాల్లో ఎంత ఉందనేది నియోజకవర్గాల వారీగా ఇస్తే బాగుంటుంది. ముఖ్యంగా మెట్ట ప్రాంతాల్లోని రైతులకు వర్తింపచేయటానికి తీసుకున్న ప్రమాణాలేమిటి? ఎంత సబ్సిడీ ఇస్తున్నారు? ఆ సబ్సిడీని ఎన్ని ఎకరాల వరకు వర్తింపచేస్తున్నారు? అనంతపురం జిల్లాలోని రైతులకు 90 శాతం వరకు సబ్సిడీ

ఇస్తున్నామని ఇందులో చెప్పడం జరిగింది. ఒక్క అనంతపురం జిల్లాలోనే కాకుండా మిగతా జిల్లాలలో ఎన్ని ఎకరాల వరకు రైతులు సబ్సిడీని పొందడానికి సాగుచేసుకోవచ్చో చెప్పాలని, అదే విధంగా సబ్సిడీ మొత్తాన్ని రైతుల అకౌంట్లలోకి నేరుగా వేస్తారా? వేస్తే ఎన్ని రోజుల్లో వేస్తారు? లేకపోతే ఈ సబ్సిడీ మొత్తాన్ని రైతులకు ఏ విధంగా అందజేస్తారో చెప్పాలి. అలాగే స్ప్రింక్లర్ తదితర పరికరాలను రైతులే కొనుక్కోవాలా, లేక ప్రభుత్వమే ఇస్తుందా అనేది కూడా చెప్పాలని నేను మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ చింతల రామచంద్రా రెడ్డి (పీలేరు)ః అధ్యక్షా, చిత్తూరు జిల్లాలో వెయ్యి అడుగుల వరకు వేస్తే కాని బోర్లలో నీరు రావడం లేదు. అక్కడ ఎక్కువ మంది సన్నకారు, చిన్నకారు రైతులున్నారు. వారిలో చాలా మంది డ్రిప్ ఇరిగేషన్ కింద స్ప్రింక్లర్స్ కోసం అప్లికేషన్లు పెట్టుకున్నారు. వాటిని మంజూరు చేయకుండా కార్యాలయాల చుట్టూ తిప్పుకుంటున్నారు తప్ప అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఇవ్వడం లేదు. వారందరికీ వీలైనంత తొందరగా ఆ అప్లికేషన్లను స్క్రూటినీ చేసి మంజూరు చేయాలని నేను మంత్రి గారిని కోరుతున్నాను.

అదేవిధంగా చిత్తూరు జిల్లాలోని పడమటి ప్రాంత నియోజకవర్గాలైన పీలేరు, పుంగనూరు, మదనపల్లి, తంబళ్లపల్లి ప్రాంతాలలోని రైతులు వర్షం లేక అనేక ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి చిత్తూరు జిల్లాలో రైతులకు కూడా అనంతపురం జిల్లా రైతులకు ఇచ్చిన విధంగానే 90 శాతం సబ్సిడీతో డ్రిప్ ఇరిగేషన్ కింద స్ప్రింక్లర్స్ తదితర పరికరాలివ్వాలని నేను మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను. ముఖ్యంగా ఇది ముఖ్యమంత్రి గారి జిల్లా. ఆ జిల్లాలోని పడమటి ప్రాంత నియోజకవర్గాలలోని రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని 90శాతం సబ్సిడీని వర్తింప చేయాలని నేను ప్రభుత్వానికి తమ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి (రాజమండ్రి రూరల్)ః అధ్యక్షా, తూర్పుగోదావరి జిల్లాలోని కడియం వద్ద ఉన్న వేలాది నర్సరీలు ఆర్థికమాంద్యంతో కొట్టుమిట్టాడుతున్నాయి. అవి ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన నర్సరీలే అయినప్పటికీ వాటికి గిట్టుబాటు కావడం లేదు. పైగా వాటికి వ్యవసాయానికి వర్తించినట్లుగా ఉచిత విద్యుత్ వర్తించడం లేనందున, వాటికి ఎక్కువగా నీటి సరఫరా అవసరమయినందువల్ల వారికి కూడా సబ్సిడీని వర్తింప చేసి స్ప్రింక్లర్లను సరఫరా చేసే విషయాన్ని పరిశీలించాలని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ప్రత్తిపాటి పుల్లా రావు ః అధ్యక్షా, డ్రిప్ ఇరిగేషన్‌కు సంబంధించిన స్ప్రింక్లర సరఫరా గురించి గౌరవసభ్యులు శ్రీ యరపతినేని శ్రీనివాస రావు గారు అడిగినదానికి తెలియజేసేదేమంటే షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలకు చెందిన రైతులకు వంద శాతం సబ్సిడీ మీద ఐదు ఎకరాల వరకు లక్ష రూపాయల వరకు గరిష్ట రాయితీ పరిమితి. సన్నకారు, చిన్నకారు రైతులకు 90 శాతం రాయితీ. విస్తీర్ణం ఐదెకరాలు. సబ్సిడీ గరిష్ట పరిమితి లక్ష

రూపాయలు. పై రెండు వర్గాలు కాకుండా ఇతరులందరికీ సబ్సిడీ 50 శాతం. విస్తీర్ణం పన్నెండున్నర ఎకరాలు. గరిష్ట రాయితీ పరిమితి లక్ష రూపాయలు. అనంతపురం జిల్లా దేశంలోనే అత్యల్ప వర్షపాతమున్న జిల్లా కాబట్టి ఆ జిల్లాకు వర్తించే విధంగా గౌరవ ముఖ్యమంత్రి గారు ఇటీవలే ప్రత్యేకంగా జీవోనెంబర్ 60, తేది 11.12.2014న జారీ చేయడం జరిగింది. ఆ జీవో ప్రకారం ఆ జిల్లాలో ఎస్సీ, ఎస్టీలకు ఐదెకరాల వరకు వంద శాతం సబ్సిడీ, లక్ష రూపాయల గరిష్ట పరిమితి. సన్న, చిన్నకారు రైతులకు 90 శాతం రాయితీ, విస్తీర్ణం ఐదెకరాలు. గరిష్ట పరిమితి సబ్సిడీ మొత్తం లక్ష రూపాయలు. అదేవిధంగా పదెకరాల నుంచి పన్నెండున్నర ఎకరాల వరకు 50 శాతం సబ్సిడీ. అదేవిధంగా అనంతపురం జిల్లాకు ప్రత్యేకంగా ఒక జీవో జారీ చేయడం జరిగింది. ఈ రోజున డ్రిప్ స్ప్రింక్లర్ సిస్టంలో వీటిని అమర్చడానికి ఒక హెక్టారుకు రూ.18,417/-లు గ్రౌండ్‌నట్‌కు అవుతుంది. ఆ విధంగా ఒక్కో పంటకు ఒక్కో విధంగా రేటు ఫిక్స్ చేయడం జరిగింది. దాని కోసం కేంద్ర ప్రభుత్వం నుంచి రూ.118.33 కోట్లు వస్తున్నది. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం రూ.132,03,56,000 భరిస్తుంది. ఆ విధంగా చూస్తే మొత్తం రూ.311,04,32,000 చొప్పున 41,898 హెక్టార్లకు ఇవ్వడం జరుగుతుంది. అదేవిధంగా ఒక హెక్టారుకు ఆ పరికరాలను అమర్చడానికయ్యే ఖర్చు కొబ్బరికి రూ.25,001, పామాయిల్ రూ.29,947, మామిడికి రూ.26,692, బత్తాయి, నిమ్మ, రూ.29,003, దానిమ్మ రూ.32,557, అరటి, బొప్పాయికి రూ.64,607, పత్తి, మొక్కజొన్నకు లక్ష రూపాయలు, చెరకుకు రూ.79,249, కూరగాయలు, మిర్చికి లక్ష రూపాయలు, ఇతర పుష్పాలు, సుగంధ ద్రవ్యాలకు లక్ష రూపాయలు, వేరుసెనగ, పప్పు ధాన్యాలు, నూనెలకు రూ.18,417. సబ్సిడీ కూడా నెల రోజుల్లోనే రైతులకివ్వడం జరుగుతుంది. గౌరవసభ్యులు రామచంద్రా రెడ్డి గారు చిత్తూరు జిల్లాకు కూడా అనంతపురం జిల్లా విధానాన్ని అమలు చేయమని అడిగారు. తక్కువ నీరున్న చోట ఎక్కువ పంటలు పండించడానికి చంద్రబాబునాయుడుగారి ప్రభుత్వం బిందు, తుంపర సేద్యాన్ని ప్రోత్సహించడం జరుగుతున్నది. రాబోయే నాలుగున్నర సంవత్సరాల కాలంలో దీనికింద కూడా ఎనిమిది లక్షల హెక్టార్ల సాగును ఈ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నది. అందుకవసరమైన ఆర్థిక సౌకర్యాలను కూడా ఏర్పాటుచేయాలన్నది గౌరవ ముఖ్యమంత్రి గారి ఆలోచన. సభ్యులు శ్రీ రామచంద్రారెడ్డిగారి విజ్ఞప్తిని కూడా ఈ ప్రభుత్వం తప్పకుండా పరిశీలనలోకి తీసుకుంటుందని తెలియజేస్తున్నాను. అదేవిధంగా సభ్యులు శ్రీ గోరంట్ల బుచ్చయ్యచౌదరిగారు అడిగినట్లు ఎక్కడైతే మెట్ట ప్రాంతం, మెరక ప్రాంతం వుందో అక్కడ కూడా డ్రిప్ ఇరిగేషన్ సౌకర్యం కల్పించడం జరుగుతుంది. గౌరవ ముఖ్యమంత్రి గారు ఇటీవలే మొబైల్ డ్రిప్ ఇరిగేషన్ కూడా చేపట్టాలని ఒక డైరెక్షన్ ఇచ్చారు. అది కూడా టెక్నికల్‌గా ఏ విధంగా చేయవచ్చునేది మా ప్రభుత్వ పరిశీలనలో ఉంది.

MR.SPEAKER: From now onwards only single supplementaries.
ప్రశ్న నెం.553 (5)

**సర్వశ్రీ అనిల్‌కుమార్ పోలుబోయిన, గడికోట శ్రీకాంత్ రెడ్డి, వెంకట సుజయ్ కృష్ణ రంగారావు రావు, భూమా నాగిరెడ్డి, బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, కోన రఘుపతి -ఎమ్ఎల్ఏలు**

**గౌరవనీయులైన సాంఘిక సంక్షేమం & సాధికార మరియు గిరిజన సంక్షేమం & సాధికార శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?**

అ) రాష్ట్ర విభజన అనంతరం పేద విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం అమలు విషయంలో ప్రతిష్టంభన ఏర్పడిన విషయం వాస్తవమేనా?

ఆ) తెలంగాణ రాష్ట్రంలో నివసిస్తున్న ఆంధ్రా విద్యార్థులు మాత్రమే కాకుండా మన రాష్ట్రంలోని విద్యార్థులు కూడా నష్టపోకుండా చూడడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

ఇ) తెలంగాణ రాష్ట్రంలో నివసిస్తున్న ఆంధ్రా విద్యార్థుల సంఖ్య ఎంత?

ఈ) తెలంగాణ రాష్ట్రంలో నివసిస్తున్న ఆంధ్ర విద్యార్థుల రీయింబర్స్‌మెంట్ ఫీజు మొత్తాన్ని ప్రభుత్వం పూర్తిగా రీయింబర్స్ చేస్తుందా?

**సాంఘిక సంక్షేమం & సాధికార మరియు గిరిజన సంక్షేమం & సాధికార శాఖ మంత్రి (శ్రీ రావెల కిశోర్ బాబు) :**

అ) లేదండీ.

ఆ) ఎస్‌సి/ఎస్‌టి/ఇబిసి/మైనారిటీ వికలాంగ విద్యార్థులకు పోస్ట్-మెట్రిక్ స్కాలర్‌షిప్స్ (పిఎమ్ఎస్) పథకం విషయంలో 2014-15 విద్యా సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 18.10.2014 తేదీ గల సాంఘిక సంక్షేమ విద్య-2) శాఖ, జి.ఓ.ఎమ్ఎస్.నెం.72 ద్వారా ప్రకటించిన తన విధానంలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన విద్యార్థులకు మరియు రాష్ట్ర ప్రమాణాల ప్రకారంగా ఆంధ్రప్రదేశ్ స్థానికత కలిగి ఉన్నట్టి తెలంగాణలో ఉన్న సంస్థలలో చదువుతున్న విద్యార్థులకు పోస్ట్-మెట్రిక్ స్కాలర్‌ష్‌లను మంజూరు చేయడమవుతుందని నిబంధించింది.

ఇ) కోరిన సమాచారం సాంఘిక సంక్షేమ శాఖ వద్ద లభ్యంగా లేదు.

ఈ) అవునండీ.

...

శ్రీ పోలుబోయిన అనిల్‌కుమార్ (నెల్లూరు సిటీ)ః అధ్యక్షా, ముఖ్యంగా దేశంలోని ప్రతీ పేదవాడు చదువుకోవాలని, కులమతాలకు సంబంధం లేకుండా విద్యార్థులందరికీ ఉన్నత విద్య అందించాలని ఈ పథకాన్ని తీసుకొచ్చిన మహానేత డా.రాజశేఖర రెడ్డిగారు. మంత్రిగారిని ప్రశ్న అడిగితే లేదని చెప్పారు. 2013-14సంవత్సరానికి సంబంధించి 14లక్షల మందికి రూ.900కోట్లు బకాయిలున్నాయి. 2014-15 సంవత్సరానికి రూ.3300 కోట్లు కాగా, మొత్తం కలిపి రూ.4400కోట్లు ఉండగా, ప్రస్తుత సంవత్సరం బడ్జెట్‌లో కేటాయించినది రూ.2000కోట్లు మాత్రమే. ఆ విధంగా లోటు రూ.3200కోట్లు ఉంది. 2013-14 సంబంధించి దాదాపు 50 శాతం కూడా ఫీజు రీయింబర్స్‌మెంట్ అందడం లేదని కాలేజీ యాజమాన్యాలు చెబుతున్నాయి. 2014-15 ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇప్పటివరకు ప్రారంభం కాలేదు. విద్యాసంవత్సరం ఇంకా మూడు నెలలు మాత్రమే ఉంది. కానీ మంత్రి గారు వారి సమాధానంలో లేదని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ గురించి జీవో నంబరు.72 జారీ చేసి దాని ప్రకారం చేస్తామని చెప్పారు. ఆ జీవోలో ఏమీ లేదు. ఆధార్ కార్డు పెట్టాలి, కుల ధ్రువీకరణపత్రాలు పెట్టాలని మాత్రమే ఉంది. గతంలో చంద్రబాబు నాయుడు గారు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కేంద్ర ప్రభుత్వం గ్యాస్ వినియోగదారులకు ఆధార్ లింకేజ్ చేస్తే దానిని వ్యతిరేకించారు. ఇటీవలే సుప్రీంకోర్టు ఆధార్ కార్డుల విషయమై స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినా కూడా ప్రతి దానికి ఆధార్ లింకేజ్ చేస్తూ ఆయా పథకాలలో కోతలు విధిస్తున్నారు.

తెలుగుదేశం పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో బీసీ విద్యార్థులకు ఆధార్‌తో సంబంధం లేకుండా ఫీజు రీయింబర్స్‌మెంట్ అమలుచేస్తామని చెప్పారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ పొందుతున్నవారు దాదాపు 15లక్షలు ఉంటే అందులో బీసీలు 10లక్షల మంది ఉన్నారు. వారిలో 7లక్షలు బీసీలు కాగా, 2.78లక్షల మంది ఈబీసీలు. మొత్తం కలిపితే దాదాపు 10లక్షల మంది ఉన్నారు. ఈ రోజు తెలుగుదేశం పార్టీ బీసీల మీద కపట ప్రేమ చూపిస్తున్నది. బీసీలను మోసం చేసి మరలా ఆధార్ లింకేజ్ పెడుతున్నారు.

(అంతరాయం)

జీవో నెంబరు 72లో చాలా స్పష్టంగా ఉంది. తెలంగాణలో దాదాపు 50వేల మంది ఆంధ్ర ప్రాంత విద్యార్థులు చదువుతున్నారు. మీ గెజిట్ 'ఈనాడు'లో 24వేల మంది చదువుతున్నారని స్పష్టం చేసింది. కానీ మంత్రి గారు 14,000 మంది విద్యార్థులున్నారని చెబుతున్నారు. ఇప్పటికైనా వారికి ఫీజులు చెల్లిస్తారా, చెల్లించరా? లేక వారు అప్పులు చేసి ఫీజులు చెల్లించుకోవాలా అనే విషయంలో స్పష్టత లేదు. It is almost 7 months over. ఎక్కడా లేని విధంగా ఈ రాష్ట్రంలో విద్యార్థులు ధర్నాలు చేస్తున్నారు. విశాఖపట్నంలో విద్యార్థులు ధర్నా చేస్తే పోలీసులతో లాఠీ ఛార్జ్ చేపించి 34 మందిపై కేసులు పెట్టారు. ఈ ప్రభుత్వం చాలా అబద్ధాలు చెబుతున్నది. అందుకు ఒక చిన్న విషయం కోట్ చేస్తున్నాను. If there is any university in the world which

wants to give Doctorate ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ కావచ్చు, కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ కావచ్చు, ఉస్మానియా లేదా శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం కావచ్చు. For excellence in telling lies and deceiving people, cheating people the only one name goes to first is Chief Minister Chandra Babu Naidu Garu పది లక్షల మంది విద్యార్థులు..........(మైక్ కట్ చేయబడింది)

శ్రీ రావెల కిశోర్‌బాబు (ప్రత్తిపాడు): అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు చాలా ఆవేశంగా అబద్ధాలు మాట్లాడి ప్రజలను తప్పుదారి పట్టించి మోసం చేయాలని చూస్తున్నారు. అవినీతికి మారుపేరు రాజశేఖరరెడ్డిగారు, అవినీతి చక్రవర్తి రాజశేఖరరెడ్డిగారు. మీ నాయకుడు జగన్మోహన్‌రెడ్డిగారిపై ఎన్ని కేసులున్నాయి? ఆయన ఎపుడు జైలుకు వెళతారో ఆయనకు తెలియదు. ఇటీవలే ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ రూ.43కోట్ల రూపాయలు అటాచ్ చేసింది. దళిత, పేద, బడుగు, బలహీనవర్గాలను మోసం చేసింది రాజశేఖరరెడ్డిగారు. ఎస్సీ, ఎస్టీ కార్పోరేషన్ నిధులను దారి మళ్లించింది రాజశేఖరరెడ్డిగారు. ఈ రాష్ట్రాన్ని సర్వనాశనం చేసింది కాంగ్రెస్ పార్టీ. అది తల్లి కాంగ్రెస్ కాగా మీది పిల్ల కాంగ్రెస్ పార్టీ. ఈ రాష్ట్రాన్ని అడ్డగోలుగా పరిపాలించి ప్రజల ధనాన్ని దోచుకున్నారు. అటువంటి పార్టీకి చెందిన సభ్యులు మా నాయకుడు శ్రీ నారా చంద్రబాబునాయుడు గారి గురించి మాట్లాడడం తప్పు అని తెలియజేస్తున్నాను.

(ప్రధాన ప్రతిపక్షసభ్యుల నుంచి అంతరాయం)

దయచేసి వాస్తవాలు చెప్పండి.

(ప్రధాన ప్రతిపక్షసభ్యుల నుంచి అంతరాయం)

మిస్టర్ స్పీకర్: మంత్రి గారూ, కూర్చోండి. (ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి) మీరు కూడా కూర్చోండి. మీరు సబ్జెక్ట్‌పై ఏదైనా మాట్లాడవచ్చు, విమర్శించవచ్చు. తమలపాకు, తలుపుచెక్క లాగా ఉంటుంది. We can move to the next Question.

**Now Question No.596, Minister for Civil Supplies.**

ప్రశ్న నెం.596 (6)

**సర్వశ్రీ రమణమూర్తి బగ్గు, బూరుగుపల్లి శేషారావు, అనగాని సత్యప్రసాద్, ఎమ్మెల్యేలు.**

**గౌరవనీయులైన ధరల పర్యవేక్షణ, వినియోగదారు వ్యవహారాలు, ఆహారం మరియు పౌరసరఫరాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ కింది సమాచారం తెలియజేస్తారా:**

అ) ధాన్యాన్ని సరఫరా చేయడానికి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఏ ప్రాతిపదికన కాంట్రాక్టర్లు నియమించబడినారు?

ఆ) ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రవాణా కాంట్రాక్టర్లు తక్షణమే అందుబాటులో లేరనే విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా?

ఇ) రైతుల ధాన్యాన్ని రవాణా చేయడానికి వీలుకల్పించే విధంగా ప్రభుత్వం చేపట్టిన చర్యలు ఏమిటి?

**ధరల పర్యవేక్షణ, వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం మరియు పౌరసరఫరాల శాఖ మంత్రి (శ్రీమతి పరిటాల సునీత):**

అ) ధాన్యం రవాణా కాంట్రాక్టర్ల నియామకం కోసం కలెక్టర్ల ఆధ్వర్యంలోని (సిఎస్) జిల్లా సేకరణ కమిటీ (డిపిసి) టెండర్లను ఆహ్వానిస్తుంది. అతి తక్కువ స్లాబ్ రేటులను ఉటంకించి టెండర్ వేసినవారిని డిపిసి ఆమోదంతో ధాన్యం రవాణా కాంట్రాక్టరుగా నియమించబడినారు.

ఆ) ఈ ప్రశ్న ఉత్పనం కాదు.

ఇ) ఈ ప్రశ్న ఉత్పనం కాదు.

శ్రీ రమణమూర్తి బగ్గు (నరసన్నపేట): అధ్యక్షా, ఇవాళ ధాన్యం రవాణా కొరకు టెండర్లు పిలిచి తక్కువ కోట్ చేసినవారిని కాంట్రాక్టర్లుగా నియమించారు. కానీ కొనుగోలు కేంద్రాలలో వారు అందుబాటులో లేరు. నా నియోజకవర్గంలో పర్యటించినపుడు అక్కడ ధాన్యం రవాణా కాంట్రాక్టరు ఎవరు అని అడిగినా వారు అసలు కనిపించడంలేదు. రైతులే ధాన్యం కొనుగోలు కేంద్రాలకు, మిల్లులకు తీసుకెళుతున్నారు. కానీ మధ్యవర్తులు ఆ ధాన్యం రవాణా మొత్తాన్ని కాజేసే పరిస్థితి ఉంది. టెండర్లు పిలిచి కాంట్రాక్టర్లను నియమించారు కాబట్టి వారు అందుబాటులో ఉంటే వారితో పంపించండి. వారు అందుబాటులో లేకపోతే కొనుగోలు కేంద్రాలకు రైతులు తమ ధాన్యాన్ని తీసుకెళ్లిన తరవాత ఆ రైతుల అకౌంట్లకే ఆ రవాణా ఛార్జీల మొత్తాన్ని జమచేయాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. మా జిల్లాలో 1001 వరి ధాన్యంతోబాటు మరి కొన్ని రకాల ధాన్యం వర్షాలు, తుపానుల వల్ల ఎంపిక కాలేదు. బయట

జిల్లాల నుంచి బాయిల్డ్ రైస్ మిల్లులవారు ప్రభుత్వం నిర్ణయించిన ధరకే కొనుగోలు చేస్తున్నారు.

...

బయటి జిల్లాల నుంచి ఉప్పుడు మిల్లుల వాళ్లు కొనుగోలు చేయడానికి వచ్చి ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకే కొంటున్నారు. వాటి రవాణాకు ఎటువంటి ఆటంకాలు లేకుండా, వాటిని పంపించడానికి అనుమతి ఇవ్వాల్సిందిగా గౌరవ మంత్రిగారిని మీద్వారా కోరుతున్నాను. ఆ విధంగా చేస్తే రైతులను కొంతవరకు ఆదుకున్నవాళ్లమవుతాం. వాళ్లకు ఏమైనా ఆంక్షలు విధిస్తే, వాళ్లు పండించే ధాన్యం కొనుగోలు చేయక, రైతులు రోడ్డున పడే అవకాశం ఉంది. కాబట్టి అటువంటి ధాన్యం కొనుగోలు చేయడంలో ఎటువంటి ఆంక్షలు విధించవద్దని గౌరవ మంత్రి గారిని మీద్వారా కోరుతున్నాను.

శ్రీమతి పరిటాల సునీత (రాప్తాడు)ః అధ్యక్షా, ఎంఎల్ఏ గారు అడిగినట్లుగా ఇతర జిల్లాల్లో అమ్ముకోవడానికి రవాణాకి ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని జాయింట్ కలెక్టర్లకు ఆదేశాలివ్వడం జరిగింది. లారీకి సరిపడా లోడు ఉంటే రైతుల వద్దకే రవాణా సదుపాయం కల్పించడానికి ఆదేశాలిచ్చాము.

మిస్టర్ స్పీకర్ః మినిస్టర్ గారూ, ఎఫ్‌సిఐ ప్రొక్యూర్‌మెంటు 75 శాతం నుంచి 25 శాతానికి తగ్గించిన నేపథ్యంలో సివిల్ సప్లైస్ కొనుగోలు కేంద్రాల్లో రైతులకు న్యాయం జరగడం లేదని సర్వత్రా విమర్శ వినిపిస్తోంది. దయచేసి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

**Next question No.452** (7) **Minister for Information, Civil Supplies & Minority Welfare.**

**ప్రశ్న నెం. 452 (7) సర్వశ్రీ భూమా నాగిరెడ్డి, ఎస్.వి.మోహన్ రెడ్డి, ఎం.ఎల్.ఏ.లు,**

**గౌరవనీయులైన సమాచార మరియు పౌర సంబంధాలు, మైనారిటీల సంక్షేమం & సాధికారత శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ః**

అ) కర్నూలులో రూ.3 కోట్లతో హజ్ హౌస్‌ను మంజూరు చేసిన విషయం వాస్తవమేనా;

ఆ) ఇందుకోసం వక్ఫ్‌బోర్డు అనుమతినిచ్చిందా;

ఇ) అయితే, హజ్ హౌస్ నిర్మాణం ఇప్పటి వరకు ప్రారంభం కాలేదన్న విషయం కూడా వాస్తవమేనా;

ఈ) అందుకు గల కారణాలేమిటి;

ఇ) హజ్ హౌస్‌ను ఎప్పటిలోగా పూర్తి చేయడమవుతుంది?

**సమాచార & పౌర సంబంధాలు, మైనారిటీల సంక్షేమం మరియు సాధికారత శాఖ మంత్రి (శ్రీ పల్లె రఘునాథరెడ్డి)**

అ) అవునండీ.

ఆ) అవునండీ.

ఇ) అవునండీ.

ఈ) రాష్ట్ర విభజన మరియు రాష్ట్రంలో సాధారణ ఎన్నికల కోడ్ వల్ల కేటాయించిన బడ్జెట్‌ను నిలిపివేయడమయింది. (పి.డి. అకౌంట్లను మూసివేయడమయింది) అందువలన పనిని చేపట్టడానికి వీలు కాలేదు. తదుపరి వివిధ ముస్లిం సంస్థలు (కర్నూలులోని స్వాత్‌ఖాన్ మాస్క్ ప్రాంగణంలో హజ్ హౌస్ నిర్మాణానికి అభ్యంతరం తెలిపాయి. అందువలన పనిని నిలిపి వేయడమయింది.

ఉ) వక్ఫ్ బోర్డు విభజన తరువాత తగిన చర్యను ప్రారంభించడమవుతుంది.

శ్రీ భూమా నాగిరెడ్డి (నంద్యాల): అధ్యక్షా, గత సంవత్సరం డిసెంబరు నెలలో హజ్ హౌస్ నిర్మాణానికి దాదాపు రూ.3 కోట్లు శాంక్షన్ చేశారు. అది శంకుస్థాపన వరకే పరిమితమైంది. పనులు చేపట్టడంలో విఫలం చెందారు. స్థల సేకరణ లేనందువలన ఈ రూ.3 కోట్లు ల్యాప్స్ అయిన విషయం గౌరవ మంత్రివర్యులు ఒప్పుకోవడం లేదు. ఈ రూ.3 కోట్లు చాలా చిన్న మొత్తం. ఒకవేళ ల్యాప్స్ అయిన నిధులను తిరిగి మంజూరు చేసే అవకాశం ఉందా అని అడుగుతున్నాను. చాలా మంది ముస్లిం మైనారిటీ సోదరులను అడిగితే ముస్లింల పట్ల ఈ ప్రభుత్వానికి ప్రేమ లేదనే విషయాన్ని స్పష్టంగా చెబుతున్నారు. ఎందుకంటే బిజెపితో పొత్తు పెట్టుకున్నందు వలన......

(ట్రెజరీ బెంచెస్ నుంచి అంతరాయం)

నేను వాస్తవం చెబుతున్నాను. నేను అంటున్న మాట కాదు. ముస్లిమ్ సోదరులు అంటున్న మాట అది.

(అంతరాయం)

అధ్యక్షా, రూ.3 కోట్లు శాంక్షన్ చేసే అవకాశాలున్నాయా? ఒకవేళ బడ్జెట్ లేదంటే కనీసం చందాలు వేసుకునైనా సరే హజ్ హౌజ్ నిర్మాణం చేపడతామని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను.

MR.SPEAKER: Mustafa garu, please be brief.

శ్రీ మొహమ్మద్ ముస్తఫా షేక్ (గుంటూరు తూర్పు): అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలు కలిసి ఉన్నప్పుడు ఆంధ్రప్రదేశ్ హజ్ హౌస్ హైదరాబాద్‌లో ఉండేది. ఇప్పుడు రాష్ట్రం విడిపోవడం వలన ఆంధ్రప్రదేశ్‌లో హజ్ హౌస్ ఎక్కడా లేదు. ప్రతీ సంవత్సరం మన రాష్ట్రం నుండి హజ్‌యాత్రకు గుంటూరు జిల్లా నుంచి దాదాపుగా 600 నుంచి 800 మంది వరకూ వెళుతుంటారు.

MR.SPEAKER: Please put your question.

శ్రీ మొహమ్మద్ ముస్తఫా షేక్ : గుంటూరు, విజయవాడలలో దాదాపు 6 లక్షల మంది ముస్లిం సోదరులున్నారు. కావున ఆంధ్రప్రదేశ్ హజ్ హౌస్‌ని గుంటూరులో నిర్మిస్తే ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న అన్ని జిల్లాల వారికి ఈ ప్రాంతం అందుబాటులో ఉంటుంది. ఇక్కడకు రావడానికి అన్ని రకాల రోడ్డు, రవాణా సౌకర్యాలున్నాయి. ముఖ్యంగా విజయవాడలోని గన్నవరం వద్దనున్న విమానాశ్రయం ఈ ప్రాంతాలన్నింటినీ కలుపుతున్నందున ఆంధ్రప్రదేశ్ హజ్ హౌస్‌ని గుంటూరులో నిర్మించాలని కోరుతున్నాను.

శ్రీ పల్లె రఘునాథరెడ్డి : అధ్యక్షా, 2013వ సంవత్సరంలో కర్నూలు నియోజకవర్గంలో ఒక హజ్ హౌస్‌ని నిర్మాణం చేయాలని రూ.2.95 కోట్లు విడుదల చేస్తూ ఒక అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఇచ్చారు. తరువాత ఈ డబ్బుని క్రెడిట్ చేసుకోవాలని కలెక్టర్ గారికి కూడా ఆదేశాలిచ్చారు. తరువాత దీనిలో ఒక్క ఇబ్బంది వచ్చింది. కొంత మంది ముస్లిం మైనారిటీ సోదరులు సవత్‌ఖానా మసీదు స్థలం వద్దు, వేరే స్థలం ఉపయోగించాలని అభ్యంతరం తెలియచేయడం జరిగింది. ఆ స్థలం కూడా సర్వే నెం.209/1 లో ఒక ఎకరా 51 సెంట్ల స్థలం ఉంది. బుధవారపేట సుల్తానియా మసీదు నిర్మాణం చేసుకోవాలని ఆ స్థలం ఇచ్చారు. బడ్జెట్ రిలీజ్ అయినా ఎలక్షన్ కోడ్ వచ్చింది, తరవాత రాష్ట్ర విభజన జరగడంతో తాత్కాలికంగా నిలిచిపోయింది. ప్రస్తుతానికి ఈ విభజన అయిపోయిన తరువాత గౌరవ సభ్యులు నాగిరెడ్డి

గారు చెప్పినట్లుగా తప్పకుండా ఈ మసీదు నిర్మాణాన్ని కర్నూలు జిల్లా మైనారిటీ సంక్షేమ సంఘంలోని ముస్లిం సోదరులను దృష్టిలో పెట్టుకుని చేయడం జరుగుతుంది.

ముస్లిం మైనారిటీల మీద ప్రేమ లేదని నాగిరెడ్డి గారు ఆరోపణలు చేశారు. దానికి సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది. గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వం ముస్లిం మైనారిటీల అభివృద్ధి, సంక్షేమం పట్ల చిత్తశుద్ధితో ఉందని ఈ సందర్భంగా గుర్తు చేస్తూ గతంలో 1999-2004 సంవత్సరాల మధ్య కాలంలో భారతదేశంలో కనీవినీ ఎరుగని రీతిలో 7500 మసీదుల మరమ్మత్తులను చేయడమే కాకుండా ప్రతీ ఒక్క మసీదుకి రూ.25,000 నుంచి రూ.30,000 వరకూ ఇవ్వడం జరిగింది. బరియల్ గ్రౌండ్స్, ఈద్గా, షాదీఖానాలను కూడా కట్టడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత కనీసం మసీదుకి సున్నం కొట్టడానికి పైసా కూడా ఇవ్వలేదు. ముఖ్యమంత్రిగారు ఇటీవల విజయవాడలో రంజాన్‌ని రాష్ట్ర పండుగగా ప్రకటించి బడ్జెట్ కూడా కేటాయించడం జరిగింది. ముస్లిం మైనారిటీల అభివృద్ధికి, సంక్షేమానికి చిత్తశుద్ధితో, అంకితభావంతో అహర్నిశలూ కృషి చేయడానికి ఈ ప్రభుత్వం సిద్ధంగా ఉంది. సభ్యులు అడిగినట్లుగా ముస్లిం మైనారిటీ సోదరులు ఈ రాష్ట్రంలో 50 లక్షల మంది ఉన్నారు. అన్ని ప్రాంతాల ప్రజల అభిప్రాయాలను దృష్టిలో ఉంచుకుని, అన్ని ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని అందరికీ ఆమోదయోగ్యమైన, సముచితమైన స్థానంలో హజ్ హౌస్ నిర్మిస్తామని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

**MR.SPEAKER: Question No.581 (8) is postponed at the request of the Member.**

**Question No.617 (9) Minister for Health & Medical Education.**

**ప్రశ్న నెం.617(9) సర్వశ్రీ గొట్టిపాటి రవి కుమార్, పోతుల రామారావు, ఆదిమూలపు సురేష్, ఎం.ఎల్.ఏ.లు,**

**గౌరవనీయులైన ఆరోగ్య, వైద్య విద్యా శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;**

అ) ఎన్‌టిఆర్ ఆరోగ్య సేవ కింద వర్తింపు చేసే వ్యాధుల సంఖ్య; గరిష్టంగా అందించే ఆర్థిక సహాయ పరిమాణం ఎంత;

ఆ) ప్రస్తుతం వున్న రాజీవ్ ఆరోగ్యశ్రీ స్థానంలో కొత్త హెల్తు కార్డులను జారీ చేసేందుకు ప్రభుత్వం వద్ద ఏదేని ప్రతిపాదన ఉందా;

ఇ) ఎన్‌టిఆర్ ఆరోగ్యసేవ, అందుబాటులో వున్న రిఫరల్ ఆసుపత్రులలో వివిధ క్యాన్సర్ వ్యాధులతో బాధపడుతున్న రోగులకు లభ్యంలో ఉన్న సదుపాయాల వివరాలు ఏమిటి?

**ఆరోగ్య, వైద్య విద్యా శాఖ మంత్రి (డా.కామినేని శ్రీనివాస్):**

అ) డాక్టర్ ఎన్‌టిఆర్ వైద్య సేవ క్రింద 1038 ప్రొసీజర్లు వర్తింపు అవుతాయి. ఒక్కో కుటుంబానికి ఏడాదికి ఆర్థిక పరిమితి రూ.2.5 లక్షలుగా ఉంది.

ఆ) లేదండీ.

ఇ) సర్జికల్, రేడియేషన్, మెడికల్ ఆంకాలజీ స్పెషాలిటీల క్రింద 233 ప్రొసీజర్లు వర్తింపు అవుతాయి. అంతేగాక డాక్టర్ ఎన్‌టిఆర్ వైద్య సేవ క్రింద క్యాన్సర్ రోగులకు సమగ్ర చికిత్సను అందించడమవుతున్నది. డాక్టర్ ఎన్‌టిఆర్ వైద్య సేవ క్రింద కేన్సర్ రోగులకు చికిత్స అందించడం కోసం 53 రిఫరల్ ఆసుపత్రులను (ఆంధ్రప్రదేశ్‌లో 25, తెలంగాణలో 28) జాబితాలో చేర్చడమయింది.

...

శ్రీ గొట్టిపాటి రవికుమార్ (అద్దంకి): అధ్యక్షా, తమరిద్వారా మంత్రిగారి దృష్టికి తీసుకొచ్చేదేమంటే డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారు చేపట్టిన ఆరోగ్యశ్రీ కార్యక్రమం ఎక్కడ నిర్వీర్యమైపోతుందోనని మా ఆవేదన. ఇవాళ మంత్రిగారు తెలియజేస్తూ దాదాపు 1032 వ్యాధులు, అట్లాగే రెండున్నర లక్షల రూపాయల వరకు వ్యయాన్ని పెంచడం జరిగిందని తెలియజేయడం జరిగింది. కానీ ఈరోజున ఉన్న వాస్తవ పరిస్థితులను చూస్తే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా ఉన్నప్పుడు ఆరోగ్యశ్రీ క్రింద దాదాపు రూ.925 కోట్లను బడ్జెట్లో కేటాయించడం జరిగింది. రాష్ట్రం విడిపోయిన తర్వాత మన దామాషా ప్రకారం చూస్తే రూ.537 కోట్లను ఆరోగ్యశ్రీ క్రింద బడ్జెట్‌లో కేటాయించాల్సి ఉంది. కానీ రూ.450 కోట్లను మాత్రమే బడ్జెట్‌లో కేటాయించారు. మరి కొత్తగా వంద రకాల జబ్బులను చేర్చడం, రెండు నుండి రెండున్నర లక్షలకు వ్యయాన్ని పెంచడం జరిగింది. ఈ బడ్జెట్‌ను తగ్గించి రెండున్నర లక్షలకు పెంచడం వలన ఈ ఎక్స్‌పెండిచర్‌ను ఏ విధంగా మీట్ కాగలుగుతారు. జబ్బులను చేర్చినట్లు చెబుతున్నారు, రెండు నుండి రెండున్నర లక్షలకు పెంచామని చెబుతున్నారు, కానీ కార్పోరేట్ ఆసుపత్రుల్లో ఎక్కడ కూడా వైద్యం అందుతున్న దాఖలాలు కనిపించడం లేదు.

అదేవిధంగా ఎంప్లాయిస్‌కి హెల్త్ కార్డులను జారీ చేశారు. ఏ ప్రైవేటు కార్పోరేట్ ఆసుపత్రిలో ఎక్కడా కూడా హెల్త్ కార్డులు ఉపయోగంలోకి రావడం లేదు. వేల మంది ఉద్యోగులు ఆరోగ్యం అందక ఇబ్బంది పడుతున్న విషయం వాస్తవం కాదా? దాని మీద దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. అదేవిధంగా ఎప్పుడో ఏడు సంవత్సరాల క్రితం ఇచ్చిన టారిఫ్‌లతో ఈ రోజున కూడా ఆరోగ్యాన్ని అందించామని చెబుతున్నారు. ప్రైవేటు ఆసుపత్రుల్లో ఎక్కడా కూడా పేద ప్రజలకు ఆరోగ్యాన్ని అందించే దాఖలాలు కనిపించడం లేదు. అదేమంటే వాళ్లకు లాభాలు వచ్చే జబ్బులకు మాత్రమే వైద్యాన్ని అందిస్తున్నారు. ఎక్కడైతే లాభం లేని జబ్బులు ఉన్నాయో వాళ్లకు వైద్యం అందించని మాట వాస్తవం కాదా? మీరొక్కసారి పూర్తిగా దృష్టి పెట్టండి. ఎందుకంటే చాలా చోట్ల గతంలో రాజశేఖరరెడ్డి గారు ఉన్నప్పుడు ఆరోగ్యశ్రీ ద్వారా చాలా మంది పేద ప్రజలకు వైద్యం జరిగేది. కానీ ఈరోజున ఎక్కడా కూడా వైద్యం అందుతున్న దాఖలాలు కనిపించడం లేదు. ఆరోగ్యశ్రీ పేరును మార్చడంలో ఉన్నంత శ్రద్ధ ఆ పథకం అమలులో ఎక్కడా కనిపించడం లేదని తమరి ద్వారా తెలియజేస్తున్నాను.

ముఖ్యంగా, ఈ మధ్య కాలంలో చాలా మంది పిల్లలకి తలసేమియా అనే వ్యాధితో చాలా మంది పిల్లలు ఇబ్బంది పడుతున్నారు. వారికి చికిత్సకోసం నెలకు లక్షన్నర రూపాయల పైగా ఖర్చవుతుందని చెబుతున్నారు. ఈ వ్యాధికి ఆరోగ్యశ్రీ వర్తించడం లేదని చెబుతున్నారు. ఈ వ్యాధిని కూడా ఖచ్చితంగా ఆరోగ్యశ్రీలో చేర్చాలి. అదే విధంగా కిడ్నీ వ్యాధులు కూడా ఈ మధ్య కాలంలో చాలా ఎక్కువ అవుతున్నాయి. చాలా మందికి డయాలసిస్ కిట్‌లుగానీ, డయాలసిస్‌కి సంబంధించిన సౌకర్యాలు అందుబాటులో లేక చాలా ఆసుపత్రుల్లో డయాలసిస్ అందని మాట వాస్తవం.

మిస్టర్ స్పీకర్ : కిడ్నీస్ ఆర్ ఇంక్లూడెడ్.

శ్రీ గొట్టిపాటి రవికుమార్: ఆరోగ్యశ్రీలో ఉంది సార్, లేదని అనడం లేదు. వైద్యం అందడం లేదు, డయాలసిస్ కిట్‌లు సరిపోవడం లేదు. ఆసుపత్రుల్లో వైద్యం అందక చాలా మంది ఇబ్బంది పడుతున్నారు.

డా.కామినేని శ్రీనివాస్ : అధ్యక్షా, బడ్జెట్లో రూ.500 కోట్లు ఉన్నాయి, చీఫ్ మినిస్టర్ రిలీఫ్ ఫండ్‌లో రూ.247 కోట్లు ఉన్నాయి, మొత్తం రూ.747 కోట్లు బడ్జెట్ అందుబాటులో ఉంది. కావాలంటే దీనికి అదనపు బడ్జెట్‌ని కూడా ఇంకా తీసుకోవచ్చు. అలాగే టారిఫ్‌లను 2013వ సంవత్సరంలోనే రివైజ్ చేశారు. మొన్న కూడా కొన్నింటికి తక్కువగా ఉన్నాయంటే రివైజ్ చేయడం జరిగింది. అలాగే ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్‌కి సంబంధించి 475 ఆసుపత్రులు పార్టిసిపేట్ చేస్తున్నాయి. కేవలం 33 ఆసుపత్రులు మాత్రమే పార్టిసిపేట్ చేయడం లేదు. తలసేమియా ఆల్‌రెడీ ఎన్‌టిఆర్ హెల్త్ స్కీములో ఉంది. అలాగే డయాలసిస్‌కి కూడా 11

అసుపత్రుల్లో పిపిఏ మోడ్‌లో ఉన్నాయి. ప్రస్తుతం 170 మెషిన్స్ ఉన్నాయి, మరో 100 మెషిన్లను యాడ్ చేస్తాం.

**ప్రశ్న నెం.430(10) శ్రీ నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, ఎం.ఎల్.ఏ.,**

**గౌరవనీయులైన దేవాదాయ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:**

అ) దేవాలయాలలో పని చేస్తున్న ఉద్యోగులకు జీతాలను చెల్లించకపోవడం వల్ల వారు అనేక ఇబ్బందులు పడుతున్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా?

ఆ) ధార్మిక పరిషత్తు నిధుల నుండి జీతాలు చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించిన విషయం వాస్తవమేనా?

ఇ) అయితే, దానిని అమలు చేయకపోవడానికి గల కారణాలు ఏమిటి?

**గౌరవనీయులైన దేవాదాయ శాఖ మంత్రి (శ్రీ పి.మాణిక్యాలరావు)**

అ) లేదండీ.

ఆ) లేదండీ.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ నల్లమిల్లి రామకృష్ణారెడ్డి (అనపర్తి): అధ్యక్షా, ఈరోజు రాష్ట్రంలో దేవాలయాల్లో పని చేస్తున్న ఉద్యోగులలో రెగ్యులర్ బేసిస్‌లో పని చేస్తున్నవారు 4500 మంది ఉన్నారు. అదే విధంగా కన్సాలిడేటెడ్ పే, అవుట్ సోర్సింగ్ విధానంలో పని చేస్తున్నవారు కూడా ఉన్నారు. వీళ్లకి ఆర్‌జేసీ, డీ.సీ. టెంపుల్స్‌లో ఇచ్చిన విధంగా శాలరీస్ ఇవ్వడం లేదు. 6ఎ, 6బి, 6సి టెంపుల్స్‌కి, వాళ్లకు ఆదాయంనుంచి వచ్చిన దాని నుంచి మాత్రమే వాళ్లు జీతాలు తీసుకునే విధంగా ఉంది. దీనిపైన గతంలో సుప్రీంకోర్టులో ఓ.ఎస్.నెం.638/1987 లో ఒక కేసు జరగడం, దానిని ఎండోమెంట్ యాక్ట్ 30/87 కింద జడ్జ్‌మెంట్‌ను తేది.09.05.1997 నాడు సుప్రీంకోర్టు ఇవ్వడం జరిగింది. ఆ తర్వాత 01.06.1997లో అర్చకులు, దేవాలయ ఉద్యోగులు సంక్షేమ పథకం క్రింద ఆ రోజు చంద్రబాబునాయుడుగారి నాయకత్వంలోని ప్రభుత్వం కొన్ని నిర్ణయాలను తీసుకొని ఎండోమెంటు యాక్ట్ 65 తీసుకురాగా, దాని తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం దానిని సవరిస్తూ 2008వ సంవత్సరంలో నిర్ణయం తీసుకొని 820

జీవోను, 326 జీవోను 2010వ సంవత్సరంలో జారీ చేయడం జరిగింది. కానీ అది ఇప్పటివరకు అమలు కాలేదు. దేవాలయ ఉద్యోగులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. వాళ్లు రిటైర్ అయిన తర్వాత వాళ్లకు ఏ విధమైన పెన్షన్ గానీ, గ్రాట్యుటీ సౌకర్యాలు లేనందువలన అనేక ఇబ్బందులు పడుతున్నారు. 1983 నుంచి ఇప్పటి వరకు ఎక్యుమ్యులేట్ అయిన అమౌంటు రూ.158 కోట్లు ఉంది. దాని నుంచి వారికి ఈ జీవోలు ఏ విధంగా ఇంప్లిమెంట్ చేస్తారు? ఎప్పటివరకు ఇంప్లిమెంట్ చేస్తారో తెలియజేయాల్సిందిగా తమరి ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ పి.మాణిక్యాలరావుః అధ్యక్షా, దేవాలయాలు వాటి ఆదాయం ఆధారంగా జీతాలను చెల్లిస్తుంటాయి. ఒక్కొక్క చోట భూముల మీద, అద్దెల మీద వచ్చే ఆదాయం, టెంపుల్ హుండీ కలెక్షన్ ద్వారా వచ్చే ఆదాయాల్లో వ్యత్యాసాల కారణంగా ఒక నెల రెండు నెలలు ఆలస్యం కావడం, అడ్జెస్ట్‌మెంటు అవుతూ ఉంటుంది. ఒక వేళ ఎక్కువ కాలం ఇబ్బంది ఉన్న టెంపుల్స్ ఉంటే ప్రక్కనున్న ఆదాయం వచ్చే టెంపుల్స్ నుంచి అప్పు రూపేణా ఈ దేవాలయానికి ఇప్పించి జీతాలను అడ్జెస్ట్ చేయడం జరుగుతోంది. ఇదే కాకుండా కొన్ని ఆదాయాలు లేని దేవాలయాలకు సంబంధించి, ఆదాయాలు వచ్చే దేవాలయాలు అంటే ఉదాహరణకు విజయవాడ కనకదుర్గమ్మ దేవాలయాల వంటి దేవాలయాలకు కొన్నింటిని అడాప్ట్ చేసి ఈ దేవాలయం ఆదాయం నుంచి వాటిలో పనిచేసే ఉద్యోగులకు వేతనాలు ఇచ్చే విధానం ఉంది. ఎక్కడ కూడా వేతనాలకు సంబంధించి కొద్ది రోజులు ఇబ్బంది త ప్ప పూర్తి ఇబ్బంది లేదు. దీనిని కూడా పూర్తిగా సంస్కరించి అందరికీ జీతాలను ఇచ్చే దిశగా ప్రియతమ ముఖ్యమంత్రి గారు ఆదేశాలిచ్చారు. ఆ దిశగా ఒక ప్రణాళికను కూడా దేవాలయాల్లో పనిచేసే సిబ్బంది మొత్తానికి ప్రతి నెల రూ.5000 ఇచ్చే విధంగా ఒక ప్రణాళికను తయారుచేస్తున్నాము. అతి త్వరలో ఎక్కడా ఇబ్బంది లేని ఒక మంచి వాతావరణాన్ని తీసుకురావాలని ఉద్దేశంతో రూ.100 కోట్లతో ఒక నిధిని కూడా ఏర్పాటు చేసి, ఆ నిధి నుంచి చెల్లించాలని అలోచన చేస్తున్నాము.

Mr, SPEAKER : Now, I have an announcement to make.

## ANNOUNCEMENT

MR.SPEAKER: I am to announce that a Sensitization Programme is being conducted by the Athena Infonomics, in collaboration with British High Commission on **"sustainable development and green growth"**, keeping in line with the State's **"Swarnandhra vision"** in the Committee Hall of Assembly Buildings, soon after the adjournment of the House, on Friday the 19th December, 2014.

All the Hon'ble Members are requested to participate in the Programme.

MR. SPEAKER: Now, Zero Hour.

## జీరో అవర్

శ్రీ బొబ్బిలి చిరంజీవులు (పార్వతీపురం): అధ్యక్షా, మా నియోజకవర్గంలో తోటపల్లి ప్రాజెక్టు తర్వాత ఎక్కువగా రైతులకు ఉపయోగపడే ప్రాజెక్టు జంఝావతి ప్రాజెక్టు. ఈ జంఝావతి ప్రాజెక్టుకు గతంలో ప్రారంభోత్సవం చేసినప్పటికీ, ఒడిశా రాష్ట్రంతో ముంపు తాలుకు 15 గ్రామాలతో ఇంకా సమస్య ముడిపడి ఉంది. అందుచేత గౌరవ మంత్రి గారు గత నెలలో వచ్చి జంఝావతి ప్రాజెక్టును చూశారు. కాబట్టి తప్పనిసరిగా ఏదైతే ఒడిశాతో, ముంపుకు సంబంధించిన 15 గ్రామాల సమస్య ఉందో దానిని పరిష్కరించమని తమరి ద్వారా కోరుతున్నాను. అంతేకాకుండా గత ప్రభుత్వంలో ప్రారంభించబడిన రైల్వే ఓవర్ బ్రిడ్జిలు, కేంద్ర ప్రభుత్వ సహాయంతో ప్రారంభోత్సవం చేయడానికి, ఈ రైల్వే క్రాసింగుల వద్ద (1) పార్వతీపురం టౌన్ కొత్త వలస వద్ద (2) సీతానగరం మండలం రైల్వే క్రాసింగు వద్ద ప్రాజెక్టులు అసంపూర్తిగా ఉన్నాయి. గౌరవ మంత్రి గారు దయచేసి కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి ఆ రైల్వే ఓవర్ బ్రిడ్జిలను పూర్తి చేయమని కోరుతున్నాను.

శ్రీ పల్లె రఘునాథరెడ్డి : గౌరవ సభ్యులు చెప్పిన సూచనను నోట్ చేసుకున్నాము. సంబంధిత మంత్రి గారికి తెలియజేస్తాము.

...

శ్రీమతి వి.కళావతి (పాలకొండ): అధ్యక్షా, మా పాలకొండ నియోజకవర్గం గిరిజన నియోజకవర్గం. ముఖ్యంగా మాట్రైబల్ ఏరియాలో అటవీశాఖ అభ్యంతరం వలన రోడ్ల నిర్మాణ పనులు ఆగిపోయాయి. వాటి గురించి సి.ఎఫ్.ఓ గారు, ఆర్ఓఎఫ్ఆర్, ఎఫ్సీ యాక్ట్ను గానీ ఫాలో కావడం లేదు. ఆర్ఓఎఫ్ఆర్ యాక్ట్ ద్వారా గిరిజన కమ్యూనిటీ అవసరాలు తీర్చేందుకు కొంతమేరకు అంటే రెండు నుండి ఐదు హెక్టార్స్ వరకు డైవర్ట్ చేసుకునే వెసులుబాటు ఉన్నప్పటికీ రోడ్స్ వేయడం లేదు. అలాగే టిఎఫ్సీ ద్వారా, డిసిడిపి నిధులు ద్వారా ఏవిధంగానైతే ట్రైబల్ ఏరియాను డెవలప్ చేస్తున్నారో అలాగే సబ్క్యాస్ట్లో ఉన్న మా గిరిజన ప్రజలకు ఆ పథకం వర్తింపజేసి, మా జిల్లాలోని 19 మండలాలలోని ఐటిడిఏ పరిధిలోని గిరిజనులందరినీ డెవలప్ చేసేందుకు ప్లాన్ చేయాల్సిందిగా కోరుతున్నాను. అలాగే అటవీ, రహదారులు మరియు భవనాలు, మరియు పంచాయితీరాజ్ శాఖలను కోఆర్డినేట్ చేసి గిరిజన ప్రాంతాల ప్రజలకు రహదార్లు కల్పించాలని కోరుతున్నాను. ఈ కారణంగా రాష్ట్ర ప్రభుత్వాల నుండి మా ప్రాంతానికి కేటాయించబడిన నిధులు వెనుకకు వెళ్లిపోయే ప్రమాదం ఉన్నందున వీలైనంత త్వరగా పరిష్కరించాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీమతి పీతల సుజాతః గౌరవ సభ్యురాలు చెప్పిన విషయాలు నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రిగారి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం చేయడం జరుగుతుంది.

శ్రీ పి.శ్రీనివాసులురెడ్డి (కోవూరు)ః అధ్యక్షా, ప్రియతమ ముఖ్యమంత్రిగారు ఇసుక రేవుల తవ్వకాల కాంట్రాక్టులను డ్వాక్రా గ్రూపులకు ఇవ్వాలని, మహిళా సాధికారత సాధించాలనే కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారు. చాల సంతోషం. ఇసుక క్వారీలను మహిళా సంఘాలకు అప్పగించక ముందు మా నెల్లూరు జిల్లాలో వందలాది కుటుంబాలు టైరు బండితో ఇసుక రవాణా చేస్తూ జీవనం కొనసాగించేవారు. కోవూరు చక్కెర కర్మాగారానికి చెరకు రవాణా చేస్తూ జీవనం సాగిస్తున్న వందలాది కుటుంబాలు జీవనోపాధి కోల్పోయి రోడ్డుపై పడిన సందర్భం ఉంది.

జిల్లా కలెక్టర్‌గారు వాణిజ్యపరంగా క్యూబిక్ మీటర్ ఇసుక ధర రూ.100 చొప్పున చెల్లించడం ద్వారా అమ్మకాలు జరుపుతున్నారు. అదేవిధంగా టైరు బండిద్వారా ఇసుక రవాణా చేసే వారందరినీ చెల్లించమనటం చాలా దారుణమైన పరిస్థితి. తమద్వారా ప్రభుత్వానికి తెలియజేయడమేమనగా, ఇసుక సహజ సంపద కాబట్టి, ఏ దిక్కూ లేని వందలాది కుటుంబాలు టైరుబండితో ఇసుక రవాణా చేస్తూ జీవనోపాధి గడుపుతున్నారో, వారికి ఎటువంటి చెల్లింపులు లేకుండా రోజుకు రెండు ట్రిప్పులు ఉదయం, సాయంత్రం ఇసుక రవాణాకు అనుమతులు ఇవ్వాల్సిందిగా మంత్రి గారిని ప్రభుత్వాన్ని తమద్వారా కోరుతున్నాను.

శ్రీమతి పీతల సుజాత ః అధ్యక్షా గౌరవ సభ్యులు చెప్పిన మాటలు నోట్ చేసుకున్నాను. తప్పకుండా పరిశీలిస్తాం.

మిస్టర్ స్పీకర్ ః గౌతమ్ రెడ్డి గారు.

(Mr.Goutam Reddy was not available at that time in the House)

మిస్టర్ స్పీకర్ : నేమ్స్ పంపించారు. సభ్యులు లేకపోతే ఎలా? సునీల్ కుమార్ గారు.

శ్రీ పి. సునీల్ కుమార్ (గూడూరు)ః అధ్యక్షా, ఈ రోజు కావలి నియోజకవర్గంలో ముఖ్యంగా రైతులు నీళ్లందక ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయం గతంలో సభ దృష్టికి తీసుకు వచ్చాము. కావలి నియోజకవర్గంలో నీరు కాలువల ద్వారా మాత్రమే వస్తుంది. కానీ సంగం బ్యారేజ్ వద్ద ఇసుక బస్తాలు అడ్డు వేస్తేనే కాలువ ద్వారా నీరు కావలికి వచ్చేవి. ఈ విషయాన్ని ఇటీవల జరిగిన సమావేశంలో మంత్రిగారికి, జిల్లా కలెక్టరు గారికి చెప్పడం జరిగింది. గత మూడు సంవత్సరాలుగా పంటలు ఎండిపోతున్నాయి. ఈ సంవత్సరమైనా జాగ్రత్తలు తీసుకొని

కావలి కాలువ  కింద రైతులను ఆదుకోవాలని కోరాము. కానీ బదిలీలు  మరియు ఇతర కారణాలు అంటూ ఇప్పటికి కూడా సంగం బ్యారేజ్ వద్ద ఇసుక బస్తాలు వేయకుండా ఉన్నారు. ఈరోజు రైతులందరూ నాట్లు వేసుకొని ఉన్నారు. నీరు అందక పంటలు ఎండిపోయే పరిస్థితులున్నాయి. నీరు ఇవ్వలేము అని అంటున్నారు. ఇది చాలా దారుణం. కావలి కాలువకు వెనువెంటనే నీరు అందించాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీమతి పీతల సుజాత : అధ్యక్షా గౌరవ సభ్యులు చెప్పిన మాటలు నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రిగారి దృష్టికి తీసుకువెళతాం.

శ్రీ ఆర్.ప్రతాప్ కుమార్ రెడ్డి (కావలి): నెల్లూరు జిల్లా గూడూరు మున్సిపాలిటీలో2008వ సంవత్సరంలో దాదాపు రూ.64.30 లక్షలతో కండలేరు జలాశయం నుండి గూడూరు పట్టణానికి మంచినీరు అందించాలని అప్పటి ప్రభుత్వం శాంక్షన్ చేయగా, తరువాత 2010 సంవత్సరంలో ఆ పనులు పూర్తయ్యాయి. కానీ కాంట్రాక్టర్ అవినీతి వలన ఆ నీరు ఉపయోగపడటం లేదు. ఈ విషయంపై అనేక సార్లు మున్సిపల్ మంత్రి గారికి, జిల్లా కలెక్టరు గారికి అర్జీలు ఇవ్వడం జరిగింది కానీ ఫలితం లేదు. అదే కాంట్రాక్టరుకు ఈరోజు ఆర్‌డబ్ల్యుఎస్ వారు రూ.80కోట్లతో మరో పనిని అప్పగించారు. పైపుల కింద కనీసం ఒక అడుగు పరిమాణమైనా ఇసుక వేయకుండా నాసిరకం పైపులు వేశారు.  ఈ నీటి పథకాలను అస్తవ్యస్తంగా తయారుచేశారు. దయచేసి ఈ కాంట్రాక్టర్ రూ.64.30లక్షలతో చేపట్టిన పనులపై విచారణ జరిపించాల్సిందిగా తమద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీమతి పీతల సుజాత : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినది నోట్ చేసుకున్నాం. తప్పకుండా సంబంధిత మంత్రి దృష్టికి తీసుకు వెళ్లి పరిశీలిస్తాము.

శ్రీ పి.విష్ణుకుమార్ రాజు : అధ్యక్షా, విశాఖపట్నం కింగ్ జార్జ్ హాస్పటల్‌కు చాలా పేరుంది. ఈ రోజు ఆ హాస్పిటల్ పరిస్థితి చాలా ఘోరాతిఘోరంగా ఉంది. యాక్సిడెంట్ జరిగి చికిత్స పొందుతున్న నలుగురు ఇటీవల మరణించారు. బర్న్సువార్డ్ అని బ్రహ్మాండంగా రాసి ఉంది. లోపలికి వెళ్లి చూస్తే మొత్తం 36 పడకలు కలిగి ఉండగా, అందులో 16 పడకలు పూర్తి స్థాయి బర్న్సువార్డ్ కాగా, మరో 20 వార్డ్సు ప్లాస్టిక్ సర్జరీ వార్డ్సుగా ఉన్నాయి.  అక్కడున్న సిబ్బంది చూస్తే డే షిఫ్ట్‌లో ఇద్దరు నర్స్‌లు, మధ్యాహ్నం, సాయంత్రం షిఫ్ట్‌లలో ఒకొక్కరు పనిచేస్తున్నారు, ఇది వాస్తవం.

ఇది చాలా దారుణం అధ్యక్షా. చాలా ఘోరాతి ఘోరం. దయచేసి మంత్రివర్యులు చర్యలు తీసుకొని నర్సింగ్ స్టాఫ్‌ను నియమించాల్సిందిగా కోరుతున్నాను. కేజీహెచ్‌కు 1140 మంది స్టాఫ్ కావలసి ఉండగా ప్రస్తుతం పనిచేస్తున్నది 210 మంది మాత్రమే. ఇంతటి  షార్ట్‌ఫాల్

ఉంది. విశాఖపట్టణాన్ని మనం స్మార్ట్‌సిటీ చేద్దామని అనుకోవడం అంత అప్రాప్రియేట్ కాదు. దయచేసి ముందుగా కేజీహెచ్‌ను స్మార్ట్ హాస్పటిల్‌గా తయారు చేయాలి.

డా.కామినేని శ్రీనివాస్ః అధ్యక్షా, విష్ణుకుమార్ రాజు గారు చెప్పిన విషయాలపై తప్పకుండా చర్యలు తీసుకుంటాం.

...

శ్రీ టి.శ్రావణ్‌కుమార్ (తాడికొండ)ః అధ్యక్షా, మా నియోజకవర్గంలో ప్రత్తి బాగా పండుతుంది. మిర్చి, ప్రత్తి ప్రధాన పంటలు. ప్రత్తి కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ఓపెన్ చేసింది. రూ.4,050/- కొనుగోలుగా ఉంది. కానీ, అక్కడ జరుగుతోన్నది ఏంటంటే సిసిఐ కేంద్రంలో ప్రత్తిలో తేమ ఉందని చెప్పి, రేటు వేసే విషయంలో కొద్దిగా తేడాలున్నాయి. అందుకనే రైతులు ముందుకు రాలేకపోతున్నారు. కేజీ ప్రత్తి తీయటంకోసం రూ.10/-లు ఖర్చవుతుంది. కాబట్టి తమరిద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసేదేమంటే, రైతుకు అదనంగా రూ.500/-లు ఇన్సెంటివ్ ఇస్తే ప్రత్తిని అమ్మటానికి ముందుకొస్తారు. అంతేగాకుండా, వాళ్లకి నష్టం లేకుండా ఉంటుంది. కేజీకి రూ.10/- లు పెట్టి ప్రత్తి తీయటంవలన, క్వింటాలుకు రైతులపై రూ.1000 భారం పడుతుంది. గిట్టుబాటు ధర వచ్చే పరిస్థితి లేనందువలన రూ.500/-లు ప్రభుత్వం ఇన్సెంటివ్‌గా ప్రకటించే మార్గాన్ని చూడాలని తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీమతి పీతల సుజాత ః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినది నోట్ చేసుకున్నాం. తప్పకుండా సంబంధిత మంత్రిగారి దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వపరంగా చర్యలు తీసుకొంటాం.

శ్రీ వి. ప్రభాకర్ చౌదరి (అనంతపూర్ అర్బన్)ః అధ్యక్షా, మా నియోజకవర్గం జిల్లా ముఖ్యకేంద్రం అయిన అనంతపూర్‌లో 7 లక్షల జనాభా ఉన్నది. మా నియోజవర్గంలో ఒక సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కావాలని అనాదిగా అక్కడి ప్రజల అభిప్రాయం. సంబంధిత శాఖామంత్రిగారు కూడా ఆ నియోజకవర్గంలో పర్యటించి హామీ ఇచ్చారు. అనంతపురం జిల్లా హెడ్‌క్వార్టర్స్‌లో ఎప్పుడు ఆ సూపర్ స్పెషాలిటీ హాస్పటల్‌ను ఏర్పాటుచేస్తారో చెప్పాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

డా. కామినేని శ్రీనివాస్ః అధ్యక్షా, కేంద్రప్రభుత్వం పిఎమ్ఎస్ఎస్‌వై కింద రూ.150 కోట్లు ఇచ్చింది. తప్పకుండా త్వరలోనే చర్యలు తీసుకుంటాం.

శ్రీ జంకె వెంకటరెడ్డి (మార్కాపురం)ః అధ్యక్షా, మా మార్కాపురం మునిసిపాలిటీలో సుందరయ్య కాలనీలో 450 కుటుంబాలు దాదాపు 10 సంవత్సరాల నుండి ఉన్నారు. ఆ కాలనీ భూమి దేవస్థాన భూమి అని కోర్టు తీర్పు ఇచ్చింది. ఆ దేవస్థాన భూమిని ఈనాడు

కొనుగోలు చేసి, దాదాపు 450 మంది కుటుంబాలు నివసిస్తున్నాయి. వారిలో దాదాపు 350 మంది దళితులున్నారు. వారికి పట్టాలు ఇప్పించే ఏర్పాటుచేయవలసిందిగా మీ ద్వారా ఎండోమెంట్ మినిష్టరుగారిని కోరుతున్నాను.

శ్రీ పైడికొండల మాణిక్యాలరావు: అధ్యక్షా, తప్పనిసరిగా పరిశీలించి, తగిన చర్యలు తీసుకుంటాం.

శ్రీ పూలపర్తి నారాయణమూర్తి (గన్నవరం): అధ్యక్షులవారికి నమస్కారం. తమరిద్వారా ఎండోమెంట్ మినిష్టరుగారికి తెలియజేసేదేమంటే, మా నియోజకవర్గంలో చిన్న దేవాలయాలు, పెద్ద దేవాలయాలు చాలా ఉన్నాయి. వాటియొక్క భూములు 200 ఎకరాల వరకు ఉన్నాయి. కానీ ఇ.ఓ.లు రైతులకు కౌలుకి ఇవ్వటం, ఆ కౌలు యొక్క శిస్తు వసూలుచేయకపోవటం, ఈ శిస్తు వసూలుచేయకపోవటం వలన చిన్న దేవాలయాల్లో ధూప, దీప నైవేద్యాలు ఇవ్వటానికి కూడా అవకాశం లేకుండా పోతుంది. ఈ శిస్తులు కట్టకపోవటం వలన ఈ ఇ.ఓ.లమీద, రైతాంగం మీద మీరు ఏమైనా చర్యలు తీసుకొనే కార్యక్రమం చేస్తున్నారా అని అడుగుతున్నాను.

అలాగే ఒక్కొక్క ఇ.ఓ.గారు మూడేసి దేవస్థానాలను ఇన్‌చార్జ్‌లుగా ఇచ్చారు. ఆ ఇ.ఒ. కూడా వారానికి ఒకసారో, లేదా రెండు వారాలకొకసారో వస్తారు. వాళ్ల ఇష్టానుసారంగా సాగుతున్న ఆటలకు, మరియు దుర్వినియోగమవుతున్న ఆస్తుల మీద కూడా చర్యలు తీసుకోమని తమరిద్వారా ఎండోమెంట్ మినిష్టరుగారిని కోరుతున్నాను.

శ్రీ పైడికొండల మాణిక్యాలరావు : అధ్యక్షా, ప్రస్తుతం ఈ ఇ.ఓ.ల అలకేషన్ తెలంగాణాలో పూర్తి కావచ్చే పరిస్థితిలో ఉంది. అది పూర్తయితే కొంతవరకు ఇ.ఓ.లు రెగ్యులరైజ్ అవుతారు. అలాగే ఆదాయాలు, ఈ భూమి శిస్తుల గురించి గత పది సంవత్సరాలుగా గత ప్రభుత్వాల అవినీతి కారణంగా, అందులో భాగంగా దేవాదాయశాఖలో ఇవన్నీ పెండింగ్ పడటం జరిగింది. ఇవన్నీ స్ట్రీమ్‌లైన్ చేస్తున్నాం. అవన్నీ కూడా వసూలు చేయటానికి, అక్కడ ఎక్కడైనా ఇబ్బంది ఉన్నచోట ఆ అధికారులమీద కూడా చర్యలు తీసుకోటానికి దేవాదాయ శాఖ సంసిద్ధంగా ఉంది.

## సంతాప తీర్మానాలు

మిస్టర్ స్పీకర్:

**1) ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ రాజా కన్నబాబు గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని**

తెలియజేస్తున్నది. శ్రీ రాజా కన్నబాబు గారు 1982-83వ సంవత్సర కాలంలో విశాఖపట్టణం జిల్లా అనకాపల్లి శాసనసభ నియోజకవర్గం నుండి ప్రాతినిధ్యం వహించారు. వీరు తమ నియోజక అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. వీరు 2014వ సంవత్సరం అక్టోబరు 5వ తేదీన మరణించారు.

2) ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ జొన్నా సూర్యనారాయణ గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది. శ్రీ జొన్నా సూర్యనారాయణ గారు 1994-99వ సంవత్సర కాలంలో అనంతపురం జిల్లా, కదిరి శాసనసభ నియోజకవర్గం నుండి ప్రాతినిధ్యం వహించారు. వీరు తమ నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. వీరు 2014వ సంవత్సరం అక్టోబరు 30వ తేదీన మరణించారు.

3) 2014, అక్టోబరు 12వ తేదీన సంభవించిన హుద్‌హుద్ తుపానులో ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని కోరుతూ, మృతుల కుటుంబాలకు ఈ సభ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తున్నది. వారి ఆత్మలకు శాంతి చేకూరాలని కోరుతూ, వారి మృతికి సంతాపంగా కొద్దిసేపు ఈ సభ మౌనం పాటిస్తుంది.

(సభ్యులందరూ తమ తమ సీట్లవద్ద నిలబడి మౌనం పాటించారు)

(బెల్)

**MR.SPEAKER: All the papers included in the agenda are deemed to have been laid on the Table of the House.**

## PAPERS LAID

1. "A copy of the Andhra Pradesh Value Added Tax (Amendment) Ordinance, 2014 (A.P.Ordinance No.4 of 2014), as required under Clause 2 (a) of Article 213 of the Constitution of India.

2. "A copy of the 54th Annual Report and Accounts of the Andhra Pradesh State Warehousing Corporation for the year 2011-12, as required under Section 31(11) of the Warehousing Corporations Act, 1962.

## PAPERS PLACED

"A copy of the Report on the decisions of the Business Advisory Committee taken at its meeting held on 18th December, 2014".

MR.SPEAKER: Now, tea break for ten minutes.

**(The House then adjourned at 10.47 a.m for Tea Break for 10 minutes)**

**( స్వల్ప విరామానంతరం సభ ఉదయం 11.18 గంటలకు తిరిగి సమావేశమైనది. గౌరవ ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)**

మిస్టర్ డిప్యూటి స్పీకర్: ఇప్పుడు నిబంధన 344 హుద్ హుద్ తుపాను మీద చర్చ చేపడదాం. కూన రవికుమార్ గారూ, మీరు చర్చను ప్రారంభించండి.

(ఈ సందర్భంగా శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారు తాను మాట్లాడడానికి మైక్ కావాలని కోరసాగారు)

**"హుద్‌హుద్ తుపాను కారణంగా ఆస్తి నష్టం" గురించి ఆంధ్రప్రదేశ్ శాసనసభలో వ్యవహార కార్యవిధానం మరియు కార్యనిర్వహణ నియమావళిలోని 344వ నియమం క్రింద శాసనసభ్యులు శ్రీ కళా వెంకట్రావు ఇచ్చిన నోటీసు నెం.5కు గౌరవ ఉప-ముఖ్యమంత్రి (హోం, విపత్తు నిర్వహణ) గారు చేయు వివరణ.**

ఆంధ్రప్రదేశ్ విస్తృతంగా వ్యాపించి ఉండటం మరియు విశిష్టమైన భౌగోళిక ప్రాంతంగా ఉండటం కారణంగా దేశంలో అనేక జాతీయ విపత్తులకు గురవుతున్న అత్యంత దుర్భరమైన రాష్ట్రాలలో ఒకటిగా ఉన్నది. రాష్ట్రం 974 కిలోమీటర్ల సుదీర్ఘమైన తీర రేఖతో, గుజరాత్ తరువాత దేశంలో రెండో పెద్ద రాష్ట్రంగా ఉన్నది. రాష్ట్రంలోని తొమ్మిది తీరప్రాంత జిల్లాలలో 92,906 చదరపు కిలోమీటర్లకు పైగా తీరప్రాంతం వ్యాపించి ఉన్నది. 4.93 కోట్ల మొత్తం జనాభాలో 69.2 శాతం మంది (341.9లక్షలు) రాష్ట్రంలో తొమ్మిది తీరప్రాంత జిల్లాలలో ఉండగా మిగిలిన 30.8 శాతం మంది (151.85 లక్షలు) నాలుగు రాయలసీమ జిల్లాలలో నివసిస్తున్నారు.

12.10.2014 భారతీయ కాలమానం 12.00 గంటలు 13.00 గంటల మధ్య చాలా తీవ్రమైన హుద్‌హుద్ పెను తుపాను విశాఖపట్టణం తీరాన్ని దాటింది. 1891 సంవత్సరం నుండి ఆంధ్రప్రదేశ్ తీరాన్ని దాటిన 77వ తుపాను ఇది. హుద్‌హుద్ తుపాను దాదాపు గంటకు 220 కిలోమీటర్ల గాలివేగం రాష్ట్రాన్ని తాకి, 57 సెంటీమీటర్లకుపైగా వర్షపాతంతో విశాఖపట్టణం తీరాన్ని దాటింది. ఫలితంగా, విశాఖపట్టణం, శ్రీకాకుళం, విజయనగరం మరియు తూర్పు గోదావరి జిల్లాలలోని ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తులకు మునుపెన్నడూ ఎరుగని నష్టం జరిగింది.

చాలా తీవ్రమైన హుద్‌హుద్ పెనుతుపాను, ప్రభావం చూపిన జిల్లాలలో నిస్సందేహంగా ఆస్తులకు పెద్ద నష్టాలను కలిగించింది. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు రెండింటి సన్నద్ధత, సకాలంలో చర్య తీసుకోవడంవలన, నష్టాన్ని, ప్రత్యేకించి మానవ నష్టాన్ని చాలా వరకు తగ్గించగలిగాము. టెలిఫోన్లు, ఫ్యాక్స్ మిషన్లు తదితరాలను సిద్ధపరచుకొని రాష్ట్ర ప్రధాన కార్యస్థానం, జిల్లా ప్రధాన కార్యస్థానాలలో కంట్రోల్ రూములను ప్రారంభించడం ద్వారా నిర్దిష్టమైన ఆదేశాలతో అధికారులను తగురీతిగా భాగస్వాములను చేస్తూ ప్రభుత్వం రేయింబవళ్లు పర్యవేక్షణను చేపట్టింది. తుపాను స్థితి గురించి ఎప్పటికప్పుడు టెలివిజన్/రేడియో/వార్తాపత్రికల ద్వారా విస్తృతమైన ప్రచారాన్ని చేయడమయింది. చేపలు పట్టే కార్యకలాపాలను రద్దు చేసి, మత్స్యకారులను సముద్రంలోకి వెళ్లరాదని సలహా ఇవ్వడమయింది.

వివిధ ప్రాంతాలకు సీనియర్ అధికారులను పంపడం, అధునాతన సాంకేతిక విజ్ఞానాన్ని వినియోగించడం, ప్రభావిత జిల్లాలలో బృందాలను ఉంచడం, సకాలంలో చర్య తీసుకోవడానికి సహాయపడి నష్టాన్ని తగ్గించింది. రాష్ట్ర స్థాయి కంట్రోల్ రూమ్‌ల వద్ద ఐ.ఎ.ఎస్. మరియు డిప్యూటీ కలెక్టర్లను నియమించడమయింది. పర్యవేక్షణకు మరియు జిల్లా పరిపాలన యంత్రాంగానికి సహాయపడటానికి శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం జిల్లాలలో సీనియర్ ఐ.ఎ.ఎస్. అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించడమయింది. తుపానుకు ముందు ప్రధాన కార్యదర్శితో వీడియో సంప్రదింపు ద్వారా క్యాబినెట్ కార్యదర్శి మూడుసార్లు అందించిన సూచనలతో కలిపి, భారత వాతావరణ శాఖ నుండి హెచ్చరిక అందినప్పటి నుండి ప్రధాన కార్యదర్శి రోజుకు రెండుసార్లు కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్సులను నిర్వహించడం ద్వారా పరిస్థితిని పర్యవేక్షించి, ఉపద్రవాన్ని మరింత సమర్థవంతంగా ఎదుర్కొనడానికి రాష్ట్ర పాలనా యంత్రాంగానికి సహాయపడింది.

తీవ్రమైన పెనుగాలులు, భారీ వర్షాల వలన విశాఖపట్టణం నగరంలో ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తికి తీవ్ర నష్టం జరిగింది. వ్యవసాయం, ఉద్యానవన పంటలు, చేపల పరిశ్రమ, పశు సంవర్థక శాఖ, చేనేత, జౌళి శాఖలు తీవ్రంగా నష్టపోయాయి. ప్రభావిత జిల్లాలలో రహదారులు, భవనాలు, సాగునీరు, తాగునీరు, విద్యుత్తు తదితర ప్రభుత్వ మౌలికసౌకర్యాలు బాగా దెబ్బతిన్నాయి. విద్యుత్తు సరఫరా, సమాచార సాంకేతిక వ్యవస్థ మొత్తం విఫలమయింది. విశాఖపట్టణం మరియు ఇతర ప్రభావిత ప్రాంతాలలోని ప్రజలు ఒక వారానికి పైగా విద్యుత్తు సరఫరా లేకుండానే జీవించారు. ఫలితంగా తాగునీటి సరఫరాలో అంతరాయం ఏర్పడింది.

హైదరాబాదు నుండి పరిస్థితిని సమీక్షించిన తరువాత గౌరవ ముఖ్యమంత్రిగారు వెంటనే అక్టోబరు 12వ తారీఖున నష్టపోయిన జిల్లాలకు చేరుకొని, 13వ తేదీ ఉదయాన్నే ఏరియల్ సర్వే నిర్వహించి, విశాఖపట్టణం చేరుకొని నష్టపోయిన జిల్లాలలో సహాయ, పునరావాస కార్యకలాపాలను పర్యవేక్షించి, అవసరమైన ఆదేశాలను జారిచేసి తుపాను వలన దారుణంగా

దెబ్బతిన్న ప్రాంతాలను సందర్శించారు. సంక్షోభంలో 8 రోజులు ప్రజలతో ఆయన ఉండటం ప్రజల విశ్వాసాన్ని పెంచింది. 14.10.2014 తేదిన విశాఖపట్టణంలో నష్టపోయిన ప్రాంతాలను గౌరవ ప్రధానమంత్రిగారు సందర్శించి, పరిస్థితిని సమీక్షించి తక్షణమే రూ.1.000కోట్ల తాత్కాలిక పరిహార సహాయాన్ని ప్రకటించినపుడు ప్రజల నమ్మకం మరింత పెరిగింది.

విధ్వంసం కాలంలో, తరువాత స్వల్పకాలంలో చేపట్టిన యావత్ సహాయ కసరత్తులో అమలుపరచిన సహాయచర్యలు అప్పటికప్పుడు నిబద్ధతతో చేపట్టడం జరిగింది. సహాయ సంరక్షణ చర్యలలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొన్నారు. ముందు జాగ్రత్త చర్యగా లోతట్టు ప్రాంతాల నుండి 2.22లక్షల మంది ప్రజలను తరలించి, 310 సహాయ శిబిరాలను నిర్వహించడం జరిగింది.

అటవీ ప్రాంతానికి, చెట్లకు భారీ నష్టం సంభవించింది, పడిపోయిన 7073 చెట్లను తొలగించి, సాధారణ స్థితికి తీసుకొనిరావడం జరిగింది. తుపాను ప్రభావిత ప్రాంతాలకు విద్యుత్తు సరఫరా పునరుద్ధరణను పర్యవేక్షించడానికి రాష్ట్రంలోని ఇతర జిల్లాల నుండి 2000మంది సాంకేతిక సిబ్బందిని తీసుకోవడమయింది. కమ్యూనికేషన్ సిస్టం పునరుద్ధరణ కోసం సెల్ టవర్ ఆపరేటర్లకు సంబంధించిన కార్యకలాపాలను పూర్తిగా పర్యవేక్షించడం జరిగింది. మృతి చెందిన బంధువులకు రూ.5.00లక్షల మొత్తాన్ని ఎక్స్‌గ్రేషియాగా ప్రకటించడం జరిగింది. 233 వైద్య శిబిరాలను నిర్వహించడం జరిగింది. 400 మెట్రిక్ టన్నుల ఆహార పొట్లాలను, 82.51 లక్షల వాటర్ ప్యాకెట్లను పంపిణీ చేయడం జరిగింది.

బాధిత కుటుంబాలకు తక్షణ సహాయాన్ని అందించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం అనుకొనివున్న జిల్లాల నుండి, అంతేగాక దేశంలోని ఇతర రాష్ట్రాల నుండి వివిధ నిత్యావసర సరకులు సేకరించడం జరిగింది. మొత్తంగా రూ.33,114.48లక్షల మొత్తాన్ని ఖర్చు చేయడమయింది. ఇందులో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ ద్వారా చేసిన రూ.31972లక్షలు వ్యయం, ప్రభావిత జిల్లాలు/మార్కెటింగ్ శాఖ కాకుండా జిల్లాల యంత్రాంగం ద్వారా చేసిన రూ.1142.48 లక్షల వ్యయం చేరివుంది. బంగాళాదుంపలను పశ్చిమ బెంగాల్ నుండి, ఉప్పును రాష్ట్ర పరిధిలో, తమిళనాడు నుండి పొందడమయింది. కాకినాడ నుండి పామోలిన్, కర్నూలు, రాజమండ్రి, లాస్‌గాన్ (మహారాష్ట్ర) నుండి ఉల్లిపాయలను పొందడమయింది. ప్రభావిత ప్రజలందరికీ ఉచితంగా తక్షణమే సరఫరా చేయడం జరిగింది. చేనేతకారులు/ మత్స్యకార కుటుంబాలు వంటి జనాభాలోని వివిధ వర్గాలకు తీవ్రంగా దెబ్బతిన్న, పాక్షికంగా దెబ్బతిన్న ప్రాంతాలలో నివసిస్తూ ఆయా వర్గాల వారికి అవసరమయిన పరిమాణాలలో సరఫరా చేయడం జరిగింది.

పెనుగాలులు, భారీ వర్షాలు ఫలితంగా విశాఖపట్టణం నగరంలోని ప్రజల, ప్రభుత్వ ఆస్తికి అధిక నష్టం వాటిల్లింది. ఈ జిల్లాలలో వ్యవసాయ, దాని అనుబంధ రంగాలు, ప్రభుత్వ మౌలిక సదుపాయాలకు పెద్ద ఎత్తున నష్టం జరిగింది. మొత్తం మీద నష్టం చాలా ఎక్కువగా ఉంది. మొత్తంగా నాలుగు జిల్లాలలో గల 138 మండలాలలోని 7285 గ్రామాలలో విస్తరించివున్న 89 లక్షల మంది ప్రజలు తుపాను ద్వారా ప్రభావితమయ్యారు. 2,22,460 మంది ప్రజలను తరలించడం జరిగింది. దీనివల్ల మొత్తం ప్రాణ నష్టాన్ని 61కి తగ్గించగలగడం జరిగింది. మరో 102 మంది వ్యక్తులు గాయపడ్డారు.

ప్రభుత్వం యొక్క క్రియాశీలకమయిన, సకాలంలో తీసుకున్న చర్యలవల్ల ప్రాణనష్టాన్ని కనిష్టతరం చేయగలిగినప్పటికీ, వ్యవసాయ రంగానికి అపరిమిత నష్టం సంభవించింది. 2.38 లక్షల హెక్టార్ల వ్యవసాయ విస్తీర్ణం దెబ్బతింది. (> 50 శాతం) ఫలితంగా రూ. 947.90 కోట్ల మొత్తం మేర వ్యవసాయ పంటకు నష్టం వాటిల్లింది. తుపాను ప్రభావం ఉద్యానవన పంటల విషయంలోనూ తీవ్రంగా ఉంది. ఇందులో 87984.75 హెక్టార్ల విస్తీర్ణం దెబ్బతినడం ఫలితంగా 1339.22కోట్ల నష్టం వాటిల్లిందని అంచనా వేయడమయింది.

వ్యవసాయంలో రెండు ఇతర ఉప రంగాలైన పశుగణ సంపద, మత్స్య పరిశ్రమలు సైతం భారీ నష్టాలు చవి చూశాయి. 1406 పెద్ద పశువులు, 4468 చిన్న పశువులు, అపరిమిత పశుగ్రాస నష్టంతోపాటు 46.35 లక్షల కోళ్లు చనిపోయాయి. సామాజిక పశు ఆరోగ్య కేంద్రాలు, కోళ్ల షెడ్లు దెబ్బతిన్నాయి. పశుసంవర్థక రంగానికి మొత్తం నష్టం రూ.212.14 కోట్లుగా ఉంటుందని అంచనా వేయడమయింది. అదేవిధంగా, రూ.98.29 కోట్ల మేరకు చేపల పడవలు, వలలు, చేపల చెరువులకు భారీ నష్టాలు సంభవించాయి.

గృహనిర్మాణ రంగంలో సైతం భారీ నష్టాలు నమోదయ్యాయి. పెనుగాలులు, అధిక వేగం గాలులు, ఎడతెగని వర్షపాతం వల్ల 2లక్షలకుపైగా గృహాలు దెబ్బతిన్నాయి. 2470 గృహాలు పూర్తి గాను, 11097 గృహాలు తీవ్రంగాను, 1.36 లక్షల గృహాలు పాక్షికంగాను దెబ్బతినడంతోపాటు 49363 గుడిసెలు, 1359 పశువుల షెడ్లు కూడా దెబ్బతిన్నాయి. దెబ్బతిన్న గృహాల నష్టాన్ని మొత్తంగా రూ.3236.32 కోట్లుగా అంచనా వేయడమయింది. ఇందులో వాణిజ్య సంస్థలు, ఎపిఎల్‌కు చెందిన గృహాలకు జరిగిన నష్టాలు కూడా చేరివున్నాయి.

విశాఖపట్టణం జిల్లాలో తుఫాను వల్ల 824 తోపుడుబండ్లు, 3635 వీధి విక్రేత/రిక్షాలు, 160 ఆటోరిక్షాలు దెబ్బతిన్నాయి.

మౌలిక సదుపాయాలకు జరిగిన నష్టాలను ఇతర ప్రభుత్వ శాఖల నుండి కూడా నివేదించబడ్డాయి. ప్రధాన శాఖలలో ఆర్&బి(రూ.111.80కోట్లు), పంచాయతీరాజ్

(రూ.995.20కోట్లు), జిపి రోడ్లు (రూ.410కోట్లు), పురపాలక, పట్టణాభివృద్ధి (రూ.3621.56కోట్లు) ఆర్‌డబ్ల్యుఎస్, పారిశుద్ధ్యం (రూ.126.9కోట్లు), సాగునీరు (రూ.317.05 కోట్లు), పాఠశాల విద్య (రూ.51.29కోట్లు) ఎస్‌సి, ఎస్‌టి, బిసి సంక్షేమం (సుమారు 100కోట్లు), ఆరోగ్య మౌలిక సదుపాయాలు(రూ.308.78కోట్లు), విద్యుత్ రంగం (రూ.1290కోట్లు), అటవీ (రూ.315కోట్లు ), ఏపిఐఐసి పార్కులు(రూ.1275కోట్లు), ప్రైవేటు పరిశ్రమలు (రూ.6136.20) చేరి వున్నాయి.

పై దానికి అదనంగా వివిధ శాఖలు/ఏజెన్సీ లైనటువంటి పట్టు పరిశ్రమ, చేనేత మరియు జౌళి, ఇంటర్మీడియేట్ విద్య, ఈఎన్‌సి, ప్రజా ఆరోగ్యం, ఆంధ్రప్రదేశ్ గృహనిర్మాణ కార్పొరేషన్ లిమిటెడ్, రెవెన్యూ, మౌలిక సదుపాయాలు (విశాఖపట్టణం), అగ్నిమాపక సేవలు, ఎపిఎస్‌పి 5వ బెటాలియన్ కమాండెంట్, ఎపి బేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్‌కు కూడా నష్టాలు జరిగాయని నివేదించాయి.

**హాని / నష్టాల సంక్షిప్తి :**

శాఖలకు రూ.21,908కోట్ల మొత్తం నష్టం వాటిల్లినట్లు అంచనా వేయడమయింది.

హుద్‌హుద్ తుపాను వల్ల జరిగిన నష్టాలు/ హానికి సంబంధించి ఒక మెమోరాండంను కేంద్ర ప్రభుత్వానికి సమర్పించడమయింది. ఈ కింది విధంగా నివేదించడమయింది.

రక్షించడానికి, సహాయానికి, తాత్కాలిక పునరుద్ధరణ కోసం రూ.9856 కోట్ల మొత్తం అవసరమవుతుంది. (సహాయానికి & రక్షించడానికి రూ.1236 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వ ప్రమాణాల ప్రకారం తాత్కాలిక పునరుద్ధరణ కోసం రూ.4144 కోట్లు, దెబ్బతిన్న మౌలిక సదుపాయాల శాశ్వత పునరుద్ధరణ కోసం రూ.4477 కోట్లు).

రక్షించడానికి, సహాయానికి, తాత్కాలిక పునరుద్ధరణ కోసం రూ.9337 కోట్ల మొత్తం అవసరమవుతుంది. (సహాయానికి & రక్షించడానికి రూ.716 కోట్లు, జాతీయ విపత్తు స్పందన నిధి (ఎన్‌డిఆర్ఎఫ్) ప్రమాణాల ప్రకారం తాత్కాలిక పునరుద్ధరణ కోసం రూ.4144 కోట్లు, దెబ్బతిన్న మౌలిక సదుపాయాల శాశ్వత పునరుద్ధరణ కోసం రూ.4477 కోట్లు)

ప్రభావిత ప్రాంతాలకు తక్షణమే సహాయాన్ని అందించడానికి ముందస్తుగా రూ.1,000కోట్ల మొత్తాన్ని ప్రధానమంత్రి గారు ప్రకటించారు. అంతర్ మంత్రిత్వ శాఖల కేంద్ర బృందం నివేదిక, కేంద్ర ప్రభుత్వ హోం శాఖ మంత్రి నేతృత్వంలోని ఉన్నత స్థాయి కమిటీ (హెచ్

ఎల్‌సి) పరిశీలన, దాని సిఫారసులు పెండింగులో ఉండగా ముందస్తుగా రూ.400.00కోట్ల మొత్తాన్ని కేంద్ర ప్రభుత్వం విడుదల చేసింది.

తుపాను కారణంగా జరిగిన నష్టాలను ప్రత్యక్ష మదింపు చేయడానికి 2014, నవంబరు 25-28 కాలంలో సంబంధిత జిల్లాలలోని ప్రభావిత ప్రాంతాలను అంతర్ మంత్రిత్వ శాఖల కేంద్ర బృందం (ఐఎంసిటి) సందర్శించింది. ఉన్నత స్థాయి కమిటీ(హెచ్‌ఎల్‌సి) సమావేశం 15-12-2014 తేదీన జరిగింది. అంతర్ మంత్రిత్వ శాఖల కేంద్ర బృందం నివేదిక, కేంద్ర ప్రభుత్వ హెచ్‌సిఎల్ సిఫారసులను పరిశీలించిన మీదట ఎన్‌డిఆర్‌ఎఫ్ నుండి ఈ విషయంలో సహాయ పరిమాణాన్ని హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ, కేంద్ర ప్రభుత్వం నిర్ణయించడం జరుగుతుంది. రాష్ట్ర విపత్తు స్పందన నిధి (ఎస్‌బిఆర్‌ఎఫ్), జాతీయ విపత్తు స్పందన నిధి(ఎస్‌బిఆర్‌ఎఫ్), జాతీయ విపత్తు స్పందన నిధి(ఎన్‌డిఆర్‌ఎఫ్), పరిపాలన నియమ సంపుటిలోని 6వ పేరాలో పొందుపర్చిన నిబంధనల ప్రకారం నిధులను విడుదల చేయడమవుతుంది.

వ్యవసాయ ఇన్‌పుట్ సబ్సిడీ, పట్టు పరిశ్రమ ఇన్‌పుట్ సబ్సిడీ, గృహ నష్టాలు, పశువుల నష్టం, కోళ్ల పరిశ్రమ నష్టం, పశువుల షెడ్‌ల నష్టం, మత్స్య పరిశ్రమ, పడవలు మరియు వలల నష్టాలకు సంబంధించిన సహాయ/మద్దతు పరిమాణాన్ని పెంచడమయింది.

జివిఎంసి ప్రాంతంలోని ప్రభావిత కుటుంబాలకు 10 నిత్యావసర సరకుల సరఫరా, కాఫీ ప్లాంటేషన్, టేకు, యూకలిప్టస్, సర్వి చెట్లకు సంబంధించి ఇన్‌పుట్ సబ్సిడీ వంటి కొన్ని కొత్త అంశాల విషయంలో కూడా ఉపశమన సహాయాన్ని కూడా ప్రకటించడం జరిగింది.

ఈ తేదీవరకు వెరసి రూ.844.60కోట్ల మొత్తాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇంతవరకు విడుదల చేసింది. (ఎన్‌డిఆర్‌ఎఫ్ నుండి రూ.790.25కోట్లు మరియు టి.ఆర్.27 క్రింద సంబంధిత కలెక్టర్లు డ్రా చేసిన మొత్తం రూ.54.35కోట్లు).

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి (పులివెందుల): అధ్యక్షా, హుద్ హుద్ తుపాను వలన చాలా విధ్వంసం జరిగింది. దీనిపై శాసనసభ ఏకగ్రీవంగా తీర్మానం చేసి, సహాయం కోసం కేంద్రప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తే బాగుంటుంది. ఇటువంటి ముఖ్యమైన చర్చ జరిగేటప్పుడు ముఖ్యమంత్రి గారు సభలో లేకపోవడం, అసలు ఊర్లోనే లేకపోవడం, నిజంగా హుద్ హుద్ తుపాను బాధితులను కించపరచినట్లు అవుతుంది.

మిస్టర్ డిప్యూటి స్పీకర్‌: సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి రావడంతో ముఖ్యమంత్రి గారు విశాఖపట్టణానికి వెళ్లారు. ముందుగా మీరు చర్చ చేయండి, దానిపై సమాధానం ప్రభుత్వం నుంచి వస్తుంది.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి: అధ్యక్షా, శాసనసభ జరిగే తేదీలను తెలిపింది మేము కాదు, అధికారపక్షం వారే. అదికూడా శాసనసభ జరిగేది నాలుగు రోజులే. ఆ నాలుగు రోజుల్లో కూడా ముఖ్యమంత్రి గారు అందుబాటులో ఉండరు.

మిస్టర్ డిప్యూటి స్పీకర్‌: ఇప్పుడు అవకాశం వచ్చింది కాబట్టి చర్చించండి. దానికి సమాధానం ప్రభుత్వం నుంచి వస్తుంది. మీ సూచనలిస్తే దానిమీద చర్చ కొనసాగుతుంది కదా! కూన రవికుమార్ గారు.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి: ఒక్క నిముషం అధ్యక్షా. ముఖ్యమంత్రి గారు లేరు కనుక ఏకగ్రీవంగా తీర్మానం చేయడం కుదరదు. కాబట్టి, నిబంధన 344లో రైతులకు సంబంధించిన విషయం ఎలాగూ చర్చకు సిద్ధంగా ఉంది కనుక, మేము దానిని కొనసాగిస్తాము. ముఖ్యమంత్రి గారు రేపు సభలో ఉంటారు కాబట్టి, హుద్-హుద్ తుపానుకు సంబంధించిన చర్చ రేపు మొదలుపెడదాం. చర్చ జరిపిన తరువాత ఏకగ్రీవంగా తీర్మానం చేసి కేంద్రప్రభుత్వానికి పంపడానికి అవకాశముంటుంది.

(మైకు కట్‌చేయబడింది)

మిస్టర్ డిప్యూటి స్పీకర్‌: హుద్-హుద్ తుపాను బాధితులకు సహాయం చేయాలని అందరికీ ఉంటుంది. ముందుగా హుద్-హుద్ తుపాను మీద చర్చ మొదలుపెడుదాం. శ్రీ కూన రవికుమార్ గారు చర్చ మొదలుపెట్టండి.

(వైఎస్సార్ పార్టీ సభ్యుల నుంచి సభకు అంతరాయం)

శ్రీ కూన రవికుమార్ (ఆమదాలవలస): అధ్యక్షా, ప్రతిపక్షం వారికి తుపాను బాధితులపై ఇంత కక్ష ఎందుకండీ .

(వైఎస్సార్ పార్టీ సభ్యుల వారి వారి స్థానాల్లో నిలబడి అభ్యంతరాలు తెలియజేయసాగారు)

మిస్టర్ డిప్యూటి స్పీకర్‌: దయచేసి కూర్చోండి. ముందుగా సమస్యలను చర్చించండి. చర్చించిన తరువాత ఆ చర్చలపై తగిన నిర్ణయం తీసుకుందాం. చర్చను చేపట్టాం. చర్చపై మీ

సూచనలు, సలహాలు ఇవ్వండి. దానిపై ప్రభుత్వం తరపున తీర్మానం చేద్దాం. ఈ విషయంలో ప్రతిపక్ష సభ్యులు సహకరించాలి. కూన రవికుమార్ గారూ, మీరు చర్చను కొనసాగించండి.

(వైఎస్సార్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం కొనసాగింపు)

దీనిపై సభ్యుల అభిప్రాయాలు తెలుసుకుందాం. దయచేసి సహకరించండి.

(ఈ సందర్భంలో శ్రీమతి రోజా మైక్ లేకుండా మాట్లాడుతూ ముఖ్యమంత్రి గారు సభలో లేనపుడు చర్చ ఎలా మొదలు పెడతారని అన్నారు)

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి : (మైక్ లేకుండా) అధ్యక్షా, ఇది ప్రధానమైన సమస్య, దీనిపై చర్చించడానికి ముఖ్యమంత్రి లేకుంటే ఏలా?

మిస్టర్ డిప్యూటి స్పీకర్: నిజమే, ఇది ప్రధానమైన సమస్య. మనమంతా దీనిపై చర్చించుకుందాం.

(శ్రీ జగన్మోహన్ రెడ్డి గారికి మైక్ ఇవ్వాలని వైఎస్సార్ పార్టీ సభ్యులు గౌరవ ఉప సభాపతిని కోరసాగారు)

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి : అధ్యక్షా, ఇంత ప్రధానమైన సమస్య కాబట్టే శాసనసభ ఏకగ్రీవంగా తీర్మానం చేసి పంపుదామని అంటున్నాం. గౌరవ ముఖ్యమంత్రి సమక్షంలో చర్చ జరిగితే, వారి సమక్షంలోనే ఏకగ్రీవంగా తీర్మానం చేసి ఢిల్లీకి పంపిస్తే బాగుంటుందని చెబుతున్నాం. ప్రస్తుతం ముఖ్యమంత్రి లేరు కనుక ఈ అంశం రేపటికి వాయిదా వేసి, ముఖ్యమంత్రి గారు వచ్చిన తరువాత చర్చించి, తీర్మానం చేసి పంపుదాం. నిబంధన 344లో రైతులకు సంబంధించి అంశంపై ముఖ్యమంత్రి ఉన్నా, లేకున్నా ఈ రోజు చర్చిద్దాం.

మిస్టర్ డిప్యూటి స్పీకర్: జగన్మోహన్ రెడ్డి గారు, హుద్-హుద్ తుపాను మీద చర్చిద్దాం. చర్చ జరిగిన తరువాత తీర్మానం ప్రభుత్వం చేస్తుంది. దీనిపై మీ అభిప్రాయాలు చెప్పండి.

(వైఎస్సార్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి : అధ్యక్షా, మా అభిప్రాయాలు, సూచనలు తప్పకుండా చెబుతాం. ముఖ్యమంత్రి గారు లేరు కనుక నిబంధన 344 క్రింద. . . . (మైక్ కట్ చేయబడింది)

(వైఎస్సార్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం కొనసాగింపు)

మిస్టర్ డిప్యూటి స్పీకర్ః గంటా శ్రీనివాస రావు గారు.

శ్రీ గంటా శ్రీనివాసరావు ః అధ్యక్షా, ప్రతిపక్ష నాయకుడు హుద్-హుద్ తుపాను మీద ఏకగ్రీవ తీర్మానం చేసి పంపుదామనడం బాగానే ఉంది. దామోదరం సంజీవయ్య లా విశ్వవిద్యాలయం ప్రారంభం చాలా ముఖ్యమైన కార్యక్రమం. ఇది చాలా రోజుల క్రితమే ఫిక్స్ అయ్యింది. దానికి ముఖ్యమంత్రి పాల్గొనడం ఆనవాయితీ. ఆ కార్యక్రమానికి ముఖ్యమంత్రి గారు వెళితే దాన్ని కూడా వివాదం చేస్తున్నారు.

(వైఎస్సార్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

ఆ కార్యక్రమానికి ఛీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియా హాజరైతే ముఖ్యమంత్రి వెళ్లకుండా ఉండాలా? మీరు (వైఎస్సార్ పార్టీ సభ్యులనుద్దేశించి) చర్చించండి. ఆ కార్యక్రమం 12.30 గంటలకు అయిపోతుంది, ముఖ్యమంత్రి గారు వస్తున్నారు, ఈ చర్చ కొనసాగిద్దాం. అందరు సభ్యులు చర్చిండానికి సిద్ధంగా ఉన్నారు, ప్రభుత్వం తుపాను సహాయక చర్యలు ఏ విధంగా నిర్వహించిందో, అలాగే గౌరవ ప్రతపక్ష నాయకుడు విశాఖపట్టణంలో ధర్నా చేసి ఏ విధంగా అభాసుపాలైయ్యారో చాలా వివరంగా చర్చిద్దాం.

(ఈ సందర్భంలో అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు. వైఎస్సార్ పార్టీ సభ్యుల నుంచి అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి)

మిస్టర్ డిప్యూటి స్పీకర్ః కూన రవికుమార్ గారు.

శ్రీ కూన రవికుమార్ ః అధ్యక్షా, ప్రతిపక్షానికి తుపాను బాధితులను ఆదుకోవడంలో మానవత్వం లేకపోతే ఏలా? గౌరవ ప్రతిపక్షం వారు సహకరించాలి.

(వైఎస్సార్ పార్టీ సభ్యుల నుంచి సభకు అంతరాయం)

అధ్యక్షా, హుద్-హుద్ తుపాను మీద ఈ చర్చను ప్రారంభిస్తున్నాను. గత 100 సంవత్సరాలలో భారతదేశంలో ఎప్పుడూ, ఏ రాష్ట్రంలో కూడా ఇంత భారీ ఎత్తున పెనుగాలులు వీచి, ఇలాంటి విపత్తు ఎప్పుడూ జరగలేదు.

('మీ ప్రభుత్వ లెగ్ అటువంటిది' అని శ్రీమతి రోజా కామెంట్ చేశారు)

శ్రీమతి రోజా వారి నాయకుడి బాధ చూస్తే నాకు అర్థం కావడం లేదు. సంక్షోభం వచ్చినపుడు దాన్ని ఎలా ఎదుర్కోవాలో మా నాయకుడికి తెలుసు. దాన్ని ఎదుర్కొంటే మా నాయకుడికి ఎక్కడ మంచి పేరు వస్తుందన్న బాధ ప్రతిపక్షం వారికి ఉంది.

(అంతరాయం)

ఆంధ్రప్రదేశ్ అన్నపూర్ణగా పేరుగాంచింది. తెలుగుజాతిలో 'విభజన' అనే పెద్ద తుపాను వస్తే, ఈ హుద్-హుద్ తుపాను మూడు జిల్లాల ప్రజలకు అంతకంటే ఎక్కువ విషాదాన్ని మిగిల్చింది. విడిపోయిన ఆంధ్రప్రదేశ్‌లో 1,000 కిలోమీటర్ల సుదూర తీర ప్రాంతముంది. సహజమైన వనరులు ఎలా ఉన్నాయో, విపత్తులు కూడా భారీ స్థాయిలో ఉన్నాయి. విపత్తులను ఎలా ఎదుర్కోవాలో ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడుగారి నాయకత్వంలో ప్రభుత్వానికి ఉంది. గడిచిన ఏడు నెలల క్రితం ఎన్నికలల్లో మేమంతా సరైన ఆలోచన చేసి మంచి నాయకున్ని ఎన్నుకున్నామని హుద్-హుద్ తుపాను ప్రభావిత ప్రాంత ప్రజలు అంటున్నారు. దానికి ప్రతిపక్షం వారు ఓర్వలేక, చూడలేక సభలో హుద్-హుద్ తుపాను చర్చను రాకుండా చేయాలనే ఆలోచనలో ఉన్నారు. ఒక ప్రక్క సన్నాయి నొక్కులు నొక్కుడానికి ప్రతిపక్ష నాయకుడు ప్రయత్నిస్తున్నారు. ఈ సభలో దాని గురించి అందరు సభ్యులు చర్చించాల్సిన అవసరం ఉంది. ప్రతిపక్షం ఇచ్చే సూచనలు కూడా ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుంటుంది. ప్రతిపక్షం అంటే ప్రతిదాన్ని వ్యతిరేకించడం కాదని తెలుసుకోవాలి.

గత 37 సంవత్సరాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అనేక తుపానులు వచ్చాయి. 1996లో కోనసీమలో వచ్చిన తుపాను ఐదు గంటలలో జరిగింది. దానిలో కూడా ప్రాణనష్టం, ఆస్తి నష్టం ఎక్కువగానే జరిగింది. తుపాను సంభవించిన మరుసటి నిమిషమే శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు అప్పటి ముఖ్యమంత్రిగా రాజమండ్రిలో నెల రోజులున్నారు. తుపానులను జయించిన కార్యదీక్షాపరుడు మన ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరచడం ద్వారా తమ హర్షాతిరేకాలను వ్యక్తం చేశారు)

గత అక్టోబర్ ఆరవ తేదీ నాడు అమెరికా శ్యాటిలైట్ నుంచి మనకు తుపాను వచ్చే సూచనలు వచ్చాయి. ఇది అమెరికాలో వచ్చిన 'హరికేన్' - 'కత్రినా' తుపాన్ల కన్నా బీభత్సమైన తుపాను రాబోతందని ఇండికేషన్ వచ్చిన తరువాత మన ముఖ్యమంత్రిగారు ప్రభుత్వ యంత్రంగాన్ని అప్రమత్తం చేశారు.

హరికేన్ తుపాను కన్నా, కత్రినా తుపాను కన్నా బీభత్సమైన తుపాను రాబోతుందని మనకు ఇండికేషన్స్ వచ్చిన తరువాత మన ముఖ్యమంత్రిగారు ప్రభుత్వ యంత్రాంగాన్ని,

ప్రజలను అప్రమత్తం చేశారు. ఎప్పటికప్పుడు సమాచారాన్ని చేరవేసే ప్రక్రియలో మనకున్న కమ్యూనికేషన్ వ్యవస్థలను, టెక్నాలజీలని పూర్తిగా ఉపయోగించుకుని మనకున్న సమర్థవంతమైన ముఖ్యమంత్రిగారు అనేక సూచనలను మనకున్న ప్రచార మాధ్యమాల ద్వారా ప్రజలకు అందజేయగలిగారు. తుపాను తీవ్రతను తగ్గించలేకపోయాము కాని రాబోయే నష్టాన్ని తగ్గించగలిగామంటే, ప్రాణనష్టాన్ని నివారించగలిగామంటే దానికి కారణం సమర్థవంతమైన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారు తీసుకున్న ముందుస్తు చర్యలే కారణమని నేను ఈ సభ ద్వారా మీ దృష్టికి తీసుకొస్తున్నాను.

(అధికార పక్ష సభ్యుల నుంచి హర్షధ్వానాలు )

ఈనాడు రాజకీయ వ్యవస్థల మీద ప్రజలు నమ్మకం కోల్పోవడం జరిగింది. రాజకీయ నాయకులు అంటేనే తక్కువ భావన వుంది. ఈ సందర్భంలో మన ముఖ్యమంత్రి గారు తీసుకున్న చొరవ, ఆయన తీసుకున్న చర్యలు, ఆయన పనిచేసిన విధానం ఈనాడు రాజకీయ వ్యవస్థల మీద ఒక నమ్మకం కలిగించే విధంగా మన ముఖ్యమంత్రి గారు అన్ని చర్యలూ తీసుకున్నారనడంలో ఎటువంటి సందేహం లేదు. ప్రతిపక్ష నాయకుడు గానీ, మనందరం గానీ ఈ వ్యవస్థలో వున్నాము. ఈ వ్యవస్థకు ఒక గౌరవాన్ని తీసుకొచ్చిన మన ముఖ్యమంత్రిని అభినందించాల్సింది పోయి ప్రతిపక్షం అంటేనే విమర్శించడం అన్నట్లుగా వారు మాట్లాడుతున్నారు. 12వ తారీకున తుపాను వచ్చిన సందర్భంలో విశాఖపట్నంలో ఎవరూ లేరు. మేం కూడా శ్రీకాకుళంలో వున్నాము. శ్రీకాకుళంలో కూడా 175 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచాయి. విశాఖపట్నంలో అయితే 209 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచాయి. ఒక వైపున భీకరమైన వర్షం. మరొకవైపున నదులు పొంగే పరిస్థితి. విశాఖలో అయితే సముద్రం 15 మీటర్ల ఎత్తు వరకు ఉప్పొంగి అక్కడి భవనాల్లోని సెల్లార్లలో అయితేనేమి, ఇతర చోట్ల అయితేనేమి చాలా చోట్ల ఇసుక మేటలు వేసిన పరిస్థితి వుంది. వీటన్నిటినీ గమనించి ముఖ్యమంత్రి గారు తుపాను ఘడియలు సమీపించకముందే విశాఖపట్నం ఎలాగైనా చేరాలి, కష్టాల్లో వున్న ప్రజలకు ధైర్యం చెప్పాలి, వారిని అన్ని విధాలుగా ఆదుకోవాలని హైదరాబాదులో సమీక్ష జరిపి, అధికార యంత్రాంగాన్నంతా అప్రమత్తం చేసి, తాను ఎలాగైనా విశాఖపట్నం చేరుకోవాలని అనుకున్నప్పుడు వాతావరణం అనుకూలంగా లేదని అధికారులు చెప్పినా వినకుండా ఆయన ఆ సాయంకాలమే బయలుదేరి విజయవాడ వచ్చి, అక్కడ్నుంచి రోడ్డు మార్గం ద్వారా రాజమండ్రి వరకు మాత్రమే చేరుకునే పరిస్థితి వుంది. నిజంగా ఆనాడు అదొక నిశి రాత్రి. 12వ తారీఖున ఉదయం చూస్తే కనీసం ఒక్క ప్రాణి కూడా రోడ్డు మీదకు రాలేని పరిస్థితి. ఒకవైపు భీకరమైన వర్షం, మరొకవైపున భీకరమైన గాలులు. ఈ రెండింటి మధ్య ఏమైపోతామోనని బిక్కు బిక్కుమంటూ ప్రజలు ప్రాణాలను అరచేతిలో పెట్టుకున్నారు. భీకరమైన గాలులు, వర్షంలో ఏ చెట్టు ఏ వైపున ఒరుగుతుందో, ఏ స్తంభం ఎక్కడ కూలిపోతుందో, ఏ టవరు ఎక్కడ పూర్తిగా పెకలించబడిపోతుందో తెలియని పరిస్థితి.

అధికారులు కూడా సహాయ కార్యక్రమాలు చేపట్టలేని నిస్సహాయ పరిస్థితి. వారు బస్సులో వెళుతున్నా ఆ బస్సే ఎగిరిపోయే పరిస్థితి వచ్చిందంటే పరిస్థితి తీవ్రత ఎటువంటిదో అర్థం చేసుకోవచ్చు. ఆ గాలులు, ఆ వర్షాన్ని చూస్తే నిజంగా అక్కడ మనం ఉంటామా, పోతామా అన్న సందేహంతో ప్రజలు భయంతో కొట్టుమిట్టాడుతున్న పరిస్థితులున్నాయి. అలాంటి పరిస్థితుల్లో మనుసున్న ముఖ్యమంత్రిగారు మనసు పెట్టి బాధితులను ఆదుకోవాలనే ఉన్నతమైన ఆశయంతో ముఖ్యమంత్రి గారున్నారు. ఏదో హైదరాబాదులో కూర్చొని తుపాను వెళ్లిపోయిన 21వ రోజునాడు తుపాను ప్రాంతాలను సందర్శించే పద్ధతిలో కాకుండా ముఖ్యమంత్రి గారు తుపాను ఘడియలు దాటిన మరుక్షణం విశాఖపట్నం చేరుకున్నారు. వారం రోజులపాటు అక్కడున్నారు. అక్కడి అధికారులు కూడా వారుంటున్న చోట్ల ఇళ్లు కూలిపోయాయి, చెట్లు పడిపోయాయి, వారి భార్యా పిల్లల పరిస్థితి ఏమిటో, వారెలా ఉన్నారో అన్న ఆందోళనలతో, నిస్సహాయ పరిస్థితుల్లో ఉన్న సందర్భంలో ముఖ్యమంత్రి గారు విశాఖపట్నం చేరుకున్న మరుక్షణం అధికారుల్లో మానసికస్థైర్యం పెంపొందించి, అధికార యంత్రాంగం తిరిగి పనిచేసే విధంగా చేయడం జరిగింది. బహుశా ఈ భారతదేశంలోనే ఒకే ఒక్క రోజులోనే పూర్తిగా పడిపోయి, విశాఖ నగరమంతా చెట్లమయంగా మారిపోయిన రోడ్లన్నిటినీ కేవలం 24 గంటల్లోనే క్లియర్ చేయించి ట్రాఫిక్‌ను పునరుద్ధరింపచేయించిన ఘనత ఈ ప్రభుత్వానిది, మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారిదని నేను తెలియజేస్తున్నాను. తుపాను వల్ల అన్ని వ్యవస్థలు కుప్పకూలిపోయాయి. రాడార్లు కూడా పని చేయలేని పరిస్థితుల్లో తుపాను ఎక్కడ తీరం దాటుతుందో కూడా తెలుసుకోలేని పరిస్థితుల్లో ఇతర దేశాల శాటిలైట్ సమాచార వ్యవస్థ ద్వారా తెలుసుకొనడం జరిగింది. ఇంతవరకు మన దేశంలో ఎన్నడూ లేని విధంగా ఒక తుపాను వచ్చేటప్పుడు, తీరం దాటేటప్పుడు ఏదైనా ఒక నగరాన్ని తాకిన సందర్భాలు లేవు. కాని ఈ హుద్‌హుద్ తుపాను విశాఖపట్నం నగర నడిబొడ్డున తీరడం దాటిన పరిస్థితి రావడం వల్ల విశాఖ నగర అందాలన్నీ కూడా కొట్టుకుపోయాయి. పూర్తిగా బీడుగా మారిపోయిన పరిస్థితికొచ్చింది. ఈనాడు అన్ని వ్యవస్థలూ నాశనమయ్యాయి, కుప్పకూలిపోయాయి. కమ్యూనికేషన్ టవర్స్, విద్యుత్ వ్యవస్థలూ కుప్పకూలిపోవడం జరిగింది. పరిశ్రమలు తీవ్రంగా నష్టపోయాయి. సామాన్య ప్రజల ఇళ్లు కూలిపోయి వారు తీవ్రంగా నష్టపోయారు. విశాఖ స్టీల్ ప్లాంటులోనే పదివేల చెట్లు నేల కూలాయి. విశాఖ నగరమంతా చూసినట్లయితే ఒక్క చెట్టు కూడా లేకుండా అన్నీ కుప్పకూలిపోయాయి. ప్రతి చెట్టు మోడువారిపోయిన పరిస్థితి వుంది. తుపానులు వచ్చినప్పుడు విద్యుత్ వ్యవస్థ కుప్పకూలిపోయి కరెంటు లేక నానా ఇబ్బందులు పడే పరిస్థితులొచ్చాయి.

తుపానులు వచ్చినప్పుడు, ఆ సంక్షోభాన్ని ఏ విధంగా ఎదుర్కోవాలన్న పరిస్థితులొచ్చినప్పుడు, బాధితులను ఏ విధంగా ఆదుకోవాలి, బాధితుల పాలిట నేనున్నాను అనే ఒక ధైర్యం, వారిలో ఒక మానసిక స్థైర్యం, వారిని ఆదుకుంటామన్న ఒక నమ్మకం కల్పించే

విధంగా అధికార యంత్రాంగాన్ని సమర్థవంతంగా ఉపయోగించుకున్న మన ముఖ్యమంత్రి గారికున్న అపారమైన అనుభవం బాధితులకు ఎంతో ఉపయోగపడ్డాయనడంలో ఎటువంటి సందేహం లేదు. ఆనాడు కరెంటు లేదు, తాగడానికి మంచినీరు లేదు. అనేక సమస్యలతో ప్రజలు అల్లాడుతుంటే ముందుగా కరెంటును పునరుద్ధరించడానికి గాను అన్ని రాష్ట్ర ప్రభుత్వాలతో మాట్లాడి పక్కనే వున్న తమిళనాడు, కర్నాటక , ఒడిశా రాష్ట్రాలతో మాట్లాడి 40 వేల కరెంటు స్తంభాలు కుప్పకూలిపోతే వాటిని సత్వరమే పునరుద్ధరించడానికి చర్యలు తీసుకోవడం జరిగింది. ఎందుకంటే కరెంటు లేకపోతే అనేక సమస్యలొస్తాయి. పరిశ్రమలు నడవవు. అదేవిధంగా తాగడానికి నీరు లేకుండా ఇబ్బందిపడే పరిస్థితి వుండేది. ఈ రోజున అనేక సమస్యలకు కారణం కరెంటు. ఈ రోజున కరెంటు లేకపోతే ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేని పరిస్థితి. అలాంటి పరిస్థితులలో అన్ని రాష్ట్రాల నుంచి నాలుగు వేల మందిని తెప్పించి ఐదారు రోజుల్లోనే కరెంటును 90 శాతం పునరుద్ధరించడం జరిగింది.

...

ఈ దేశంలోనే కాదు, ప్రపంచంలో ఎక్కడ తుపానులు వచ్చినా, విద్యుత్ వ్యవస్థ కుప్పకూలిపోతే పునరుద్ధరించడానికి చాలా రోజులు పడుతుంది. అమెరికాలో శాండీ తుపాను 140 కి.మీ. వాయువేగంతో, ఈ.కె తుపాను 175 కి.మీ. వాయువేగంతో, కత్రినా తుపాను, రీటా తుపాను 195 కి.మీ. వాయువేగంతో వచ్చాయి. ఎంతో అభివృద్ధి చెందిన అమెరికాలో కూడా విద్యుత్ వ్యవస్థను పునరుద్ధరించడానికి కనీసం 13 రోజులు పట్టింది. ఈ.కె తుపాను టెక్సాస్‌లో సంభవించినపుడు అక్కడ విద్యుత్ వ్యవస్థను పునరుద్ధరించడానికి కనీసం 14 రోజులు పట్టింది. మన రాష్ట్రంలో విశాఖపట్నం సమీపంలో హుద్‌హుద్ తుపాను కూడా 195 కి.మీ. వాయువేగంతో సంభవించినపుడు 8 రోజులలోనే 90 శాతం విద్యుత్ వ్యవస్థను పునరుద్ధరించిన పరిస్థితి ఉంది.

అమెరికా మనకన్నా ఎన్నో రెట్లు అభివృద్ధి చెంది, సాంకేతిక పరిజ్ఞానంలో ముందున్నా అక్కడ కూడా విద్యుత్ వ్యవస్థను 12 రోజులలో పునరుద్ధరించిన పరిస్థితి లేదు. కానీ చంద్రబాబునాయుడుగారు సమర్థవంతమైన పరిపాలనానుభవంతో బాధితులను ఆదుకోవాలనే మనసున్న వ్యక్తిగా బాధితుల సంక్షేమానికి చర్యలు చేపడుతూ 8 రోజులలోనే విశాఖపట్నంలో విద్యుత్‌ను పునరుద్ధరించగలిగారంటే ఈ సభ యావత్తు ముఖ్యమంత్రి గారి కృషిని బేషరతుగా సమర్థిస్తూ వారికి అభినందనలు తెలియజేయాలని కోరుతున్నాను.

తుపానులు సంభవించినపుడు అనేక ఇబ్బందులు వస్తాయి. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాలలోని రైతుల పంటలు తుపానువలన పూర్తిగా నాశనమయ్యాయి. వెన్నుదశకు వచ్చిన వరి తుపానువల్ల దెబ్బతినడంతో రైతులు పూర్తిగా నష్టపోయారు. దాని వలన ప్రస్తుతం పంట నూర్పిడి జరుగుతుంటే ఎకరానికి కేవలం రెండు మూడు బస్తాల ధాన్యం మాత్రమే వస్తుంది. అలాగే ఉద్యానవన పంటలు, జీడిమామిడి తోటలు, పండ్ల తోటలు,

కూరగాయల సాగు బాగా దెబ్బతిన్నాయి. రైతులను ఆదుకోవడానికి ప్రభుత్వం ఇన్‌ఫుట్ సబ్సిడీ కూడా ఇస్తుంది. గత పది సంవత్సరాలలో రైతులకు ఇన్‌ఫుట్ సబ్సిడీ చాలా తక్కువగా ఇచ్చేది. ఇన్‌ఫుట్ సబ్సిడీ గురించి 2013లో జీవో జారీ చేసి హెక్టారుకు రూ.9000/-లుగా నిర్ధారించారు. పైలిన్ తుపాను నష్ట పరిహారంగా అందించడానికి 5.6.2014న ప్రభుత్వం జీవో జారీ చేస్తూ హెక్టారుకు రూ.10,000/-లుగా నిర్ధారించారు. ఈ రోజు ముఖ్యమంత్రి గారు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని, రైతులెవరూ ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో అటువంటి సంక్షోభాలు వచ్చినా రైతులు ధైర్యంగా ఎదుర్కొనేందుకు చంద్రబాబునాయుడు గారిచ్చిన ఈ ధైర్యంతో ముందుకు వెళ్లాలి. ఆ విధంగా రైతాంగం ముందుకు వచ్చే విధంగా హెక్టారుకు పరిహారాన్ని రూ.15,000/-లకు పెంచారు. అలాగే తుపానులు, ప్రకృతి వైపరీత్యాలలో చనిపోతే వారి కుటుంబసభ్యులకు రూ.1,50,000/-లు పరిహారంగా అందించేవారు. చనిపోయిన కుటుంబసభ్యులను తిరిగి తీసుకురాలేకపోయినా వారి కుటుంబసభ్యులకు ప్రభుత్వం అండగా ఉండాలని నిర్ణయించి ముఖ్యమంత్రిగారు ఆ పరిహారాన్ని రూ.5లక్షలకు పెంచారు.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

తుపానులు, ప్రకృతివైపరీత్యాల బాధితులకు ఇంతకు ముందు రూ.50వేలు పరిహారం అందించడం జరిగేది. ఆ మొత్తాన్ని ప్రస్తుతం ముఖ్యమంత్రిగారు రూ.1,50,000/-లకు పెంచారు. తుపానులలో ఇళ్లు దెబ్బతిన్నవారికి కూడా పరిహారం పెంచడం జరిగింది. గత 10 సంవత్సరాలలో మన రాష్ట్రంలో లైలా, జల్, ఫైలిన్, నీలం తుపానులు సంభవించాయి. ఫైలిన్ తుపానులో దెబ్బతిన్నవారికి అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం నష్టపరిహారం మంజూరు చేయకపోవడంతో ఇప్పటివరకు రైతులకు పరిహారం అందలేదు. నీలం తుపానులో సంభవించిన నష్టానికి కొంతవరకు నిధులు విడుదల చేశారు కానీ రైతులకు పరిహారం అందకపోవడంతో ఎంతో మంది రైతులు గగ్గోలు పెడుతున్నారు. అలాగే తుపానులో దెబ్బతిన్న ఉద్యానపంటలకు కూడా పరిహారం కానీ, ఇన్‌ఫుట్ సబ్సిడీ గానీ అందించలేదు.

తుపానులో దెబ్బతిన్న ఇళ్లకు పరిహారాన్ని కూడా పెంచారు. నష్టపోయిన బాధితులను, ఉపాధి కోల్పోయిన కార్మికులను ఆదుకోవాలని ముఖ్యమంత్రిగారు నిర్ణయించారు. విశాఖపట్నంలో మత్స్యకారుల పడవలు దెబ్బతింటే వారిని కూడా ఆదుకోవాలని పడవల మరమ్మతులకు అందించే మొత్తాన్ని కూడా పెంచడం జరిగింది. తుపానులవల్ల వీధుల్లో బండ్ల మీద వ్యాపారం చేసుకొనేవారు తమ వ్యాపారం కొనసాగక, ఉపాధి లేక సమస్యలు ఎదుర్కొన్నారు. వారిని కూడా పరిగణనలోకి తీసుకొని వారికి కూడా ఆర్థిక సహాయం చేసి ఆదుకొన్న మనసున్న మహామనీషి మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారు. అలాగే

మరబోట్లకు సంభవించిన నష్టాన్ని అంచనా వేయించి సత్వరమే వారికి కూడా పరిహారం అందేలా చర్యలు తీసుకున్నారు.

అంతే కాకుండా తుపానువల్ల పరిశ్రమలకు కూడా కొన్ని కోట్ల రూపాయల నష్టం సంభవించింది. గతంలో ఎపుడైనా తుపాను వచ్చినపుడు పరిశ్రమలకు నష్టం వాటిల్లితే ఆ పరిహారం పొందడానికి ఆయా యాజమాన్యాలు చాలా కష్టాలుపడాల్సి వచ్చేవి. కానీ ముఖ్యమంత్రిగారు బీమా కంపెనీల యాజమాన్యాలతో మాట్లాడి సుమారు రూ.330కోట్ల రూపాయల పరిహారం కేవలం 26 రోజులలోనే వచ్చేలా చర్యలు తీసుకున్నారు.

తుపాను తీరం దాటుతుందని తెలియగానే మూడు జిల్లాల అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేయడమే గాకుండా ప్రతి మండలానికి ఒక ఉన్నతాధికారిని ఇన్‌చార్జిగా నియమించి ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తూ జిల్లాకు ఇద్దరు ముగ్గురు మంత్రులను పర్యవేక్షణకు నియమించి ప్రతి విషయంలోనూ ప్రత్యేక శ్రద్ధ తీసుకొన్నారు.

...

శ్రీకాకుళం జిల్లాలో తుపానుతోబాటుగా నాగావళి నదికి కూడా వరదలు వచ్చాయి. వరదల వలన కూడా చాలా నష్టపోయాము. వరదలను చూడటానికి సాక్షాత్తూ మన ఇరిగేషన్ మంత్రిగారు, మా జిల్లా మంత్రి గారు అందరం కలిసి వరదల్లో ఉన్న ప్రజలను ఆదుకోవాలని బోటులో వెళుతూ జరిగిన ప్రమాదాన్ని మేము ప్రత్యక్షంగా చూసిన పరిస్థితులున్నాయి. అంతే కాకుండా ఈరోజు తుపాను రాక ముందు ఏమి చర్యలు తీసుకోవాలో ఆ చర్యలన్నీ ఈ ప్రభుత్వం సమర్థవంతంగా తీసుకున్నది. మన ముఖ్యమంత్రి గారు వారికున్న అపారమైన అనుభవంతో సమస్య వచ్చేటప్పుడు దానిని ఏ విధంగా ఎదుర్కోవాలి, సంక్షోభం వచ్చేటప్పుడు దానిని ఏ రకంగా ఎదుర్కోవాలి, సంక్షోభం తాలూకు అనుభవాలను ప్రజల మనసుల నుంచి తొలగించి ప్రజల్ని చైతన్యవంతులను చేసి ఎటువంటి  తుపాన్లు ఎన్ని వచ్చినా ధైర్యంగా ఎదుర్కొనే కార్యక్రమాలను ఏ రకంగా చేయాలనే విషయాన్ని మన ముఖ్యమంత్రి గారు ఈనాడు విశాఖ వాసులకు గానీ, ఉత్తరాంధ్ర ప్రాంతానికి గానీ వారి పనితీరు ద్వారా, వారి చొరవ ద్వారా ప్రజలందరికీ తెలియచెప్పారని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. తుపాను వచ్చిన రెండు రోజుల్లోనే మన ప్రధానమంత్రి గారిని విశాఖ నగరానికి ఆహ్వానించడం జరిగింది. ప్రధానమంత్రి గారు అక్కడి పరిస్థితులను చూసి ఒక మాటన్నారు "సహజంగా తుపాను వచ్చిన ప్రదేశాల్లో ఎటువంటి సహాయ కార్యక్రమాలు అందలేదని ప్రజలు నిరసన తెలియజేస్తుంటారు." కానీ ప్రధాన మంత్రి మోడీ గారు పర్యటించిన సందర్భంలో విశాఖవాసులందరూ ఆయన్ని సాదరంగా ఆహ్వానించి వారి సమస్యలను చెప్పారు. ఎక్కడా నిరసన తెలియజేయలేదు. దానికి కారణం ప్రధానమంత్రి గారు కూడా చెప్పారు. "తుఫాన్ సందర్భంగా వివిధ రాష్ట్రాల పర్యటన జరిపే సందర్భంలో ప్రజలు నిరసన తెలియజేస్తుంటారు కానీ ఈ రాష్ట్రంలో చంద్రబాబునాయుడు గారు ముఖ్యమంత్రిగా అందిస్తున్న  సమర్థవంతమైన పరిపాలన ద్వారా, తీసుకునే చర్యల ద్వారా

ప్రజలు ఎటువంటి నిరసన తెలియజేయలేదు. అంటే ఇది చంద్రబాబునాయుడుగారి పనితీరుకి నిదర్శనం. అంత కంటే ఏమి కావాలి" అని సాక్షాత్తూ ప్రధానమంత్రి నరేంద్రమోదీగారే తెలియచేశారనే విషయాన్ని ఈ సభ దృష్టికి తీసుకు వస్తున్నాను.

ప్రధానమంత్రి గారు ఆనాడు తక్షణ సాయంగా రూ.1000 కోట్లు ప్రకటించారు. నష్టాలను అంచనా వేయమని చెప్పి వారు ముందస్తుగా నిధులను విడుదల చేశారు. మిగిలిన నిధుల విడుదల కొరకు ప్రభుత్వం అన్ని చర్యలూ తీసుకొంటోంది. ఈ సభ ద్వారా ప్రతిపక్షానికి గానీ, ప్రతిపక్ష నాయకుడికి గానీ ఒకటే విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రతిపక్ష నాయకులు అప్పుడప్పుడూ వస్తుంటారు. ఆయన పార్ట్-టైమ్ పొలిటీషియన్. వారు అవగాహన లేకుండా ఎలాంటి కామెంట్స్ చేసారంటే బాధితులని కుక్కలుగా అభివర్ణించారు. ప్రతిపక్ష నాయకుడు తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిస్తున్నప్పుడు చంద్రబాబునాయుడుగారి గురించి మాట్లాడబోతే, ప్రజలే ఛీత్కరించే పరిస్థితులు ఉంటే దానిని తట్టుకోలేని జగన్మోహన్ రెడ్డి గారు విశాఖపట్టణంలో బాధితులని ***అన్నారు. మొన్నటివరకూ ఆ ప్రాంతానికి చెందిన మీ పార్టీలో ఉన్నటువంటి కొణతాల రామకృష్ణ గారు (ప్రతిపక్ష సభ్యులు శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిని ఉద్దేశించి) "మా నాయకుడు ఒక రోబో, ఆయన అన్నీ *** చెబుతారు, ఆయన రోబోలాగా ఉంటారు తప్ప ఆయనకి సహజత్వం లేదు" అన్నారు.

(ఈ సందర్భంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేయసాగారు)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః కన్‌క్లూడ్ చేయండి.

శ్రీ కూన రవి కుమార్ ః అధ్యక్షా, ఉత్తరాంధ్ర ప్రజలు ప్రతిపక్ష నాయకునికి *** కనిపిస్తున్నారా అని అడుగుతున్నాను. ఉత్తరాంధ్రలో ఉన్న బాధితులంటే మీకు *** కనిపిస్తున్నారా అని అడుగుతున్నాను. ఉత్తరాంధ్రలో ఉన్న బీసీలను మీరు కించపరిచే విధంగా బాధితులని *** అభివర్ణించారు. కాబట్టి మీరు ఉత్తరాంధ్ర ప్రజానీకానికి ఈ సభ ద్వారా బేషరతుగా ప్రతిపక్ష నాయకులు క్షమాపణ చెప్పాలి.

(ఈ సందర్భంలో గౌరవ ప్రతిపక్ష నాయకులు శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి మాట్లాడటానికి అవకాశం ఇవ్వమని కోరసాగారు)

*** Expunged as ordered by the Chair
*** Expunged as ordered by the Chair

ఉత్తరాంధ్రలోని బీసీలను అగౌరవంగా మాట్లాడారు. *** అభివర్ణించారు. ప్రతిపక్ష నాయకునికి ప్రజలంటే గౌరవం లేదు, ప్రాంతం అంటే అభిమానం లేదు. ఉత్తరాంధ్ర ప్రజల్ని కించపరచిన ప్రతిపక్ష నాయకులు తప్పనిసరిగా ఈ సభ ద్వారా.... (మైకు కట్ చేయబడింది)

(ఈ సందర్భంలో కొంత మంది వైఎస్ఆర్‌సీపీ సభ్యులు పోడియం వద్దకు వెళ్లి సభకు అంతరాయం కల్గించసాగారు)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: దయచేసి అందరూ కూర్చోండి. ముత్యాల నాయుడు గారూ, మాట్లాడండి.

(వైసీపీ సభ్యులచే సభకు తీవ్ర అంతరాయం)

అసభ్యకరమైన పదాలుంటే రికార్డుల నుంచి తొలగిస్తాను. దయచేసి కూర్చోండి. ముత్యాల నాయుడు గారూ, మాట్లాడండి.

(ఈ సందర్భంలో శ్రీ కూన రవికుమార్ మాట్లాడటానికి అవకాశం ఇవ్వాలని కోరసాగారు)

మీకు చాలా సమయమిచ్చాను. తొందరగా ముగించండి.

శ్రీ కూన రవి కుమార్: అధ్యక్షా, నేను ఎవర్నీ నిందించడం లేదు. గౌరవ సభ్యులు అర్థం చేసుకోవాలి.

(పోడియం వద్దనున్న సభ్యులచే అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: మీరు తుపాన్ గురించి మాట్లాడండి.

శ్రీ కూన రవికుమార్: అధ్యక్షా, తుపాన్ గురించే మాట్లాడుతున్నాను. బాధితులని *** ఎగబడ్డారు అని ఆయన మాట్లాడారు. ఇది తుపాన్ బాధితులకి సంబంధించిన అంశం. (మైకు కట్ చేయబడింది)

(పోడియం వద్దనున్న సభ్యులు తమ స్థానాలకు వెళ్లారు)

---

*** Expunged as ordered by the Chair

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి (పులివెందుల): అధ్యక్షా, అధికార పక్ష సభ్యులు మాట్లాడే మాటలు విన్నప్పుడు సభ్య సమాజం సిగ్గుపడే విధంగా వాళ్ల ప్రవర్తన ఉన్నది.

(అధికార పక్ష సభ్యులచే అంతరాయం)

ఒక్క నిమిషం వినండి.

...

విశాఖపట్నంలో ప్రభుత్వం సరఫరా ఎలా చేసిందో తెలుసా? బాధలో ఉన్న ప్రజలకు ప్రభుత్వం నిత్యావసర వస్తువులను ఎలా సరఫరా చేసిందో తెలుసా? నేను ఒక చిన్న ఉదాహరణ చెబుతున్నాను వినండి. ఈ రోజు నేను ఇక్కడ, నేను గానీ మా ఎమ్మెల్యేలు గానీ ఎవరైనా పులిహోర పొట్లాలు గానీ, పాల పేకెట్లను గానీ ఇక్కడికి తెప్పించి, మీకు నేను ఇలా విసిరేస్తే మీరు తీసుకుంటారా? అని నేను మిమ్మల్ని అందరినీ అడుగుతున్నాను. మరి మీరే తీసుకోనప్పుడు మీరక్కడ విశాఖపట్నంలో చేసింది ఏమిటి? ప్రజల దగ్గరకు మీరు వెళ్లి ప్రతి ఇంటి తలుపుకొట్టి వాళ్లకు కావాల్సిన నిత్యావసర వస్తువులను ప్రతి గడప దగ్గరకు ఎందుకు చేర్చలేదు? లారీలను పంపించి విసిరేశారు, అందినోడికి అందుకోండి అని చెప్పి విసిరేశారు. మీ దృష్టిలో ప్రజలు ఎలా ఉన్నారని మిమ్మల్ని అడుగుతున్నాను. ఇదీ మీరు విశాఖపట్నంలో చేసింది. సభ్య సమాజం సిగ్గుపడేలా ప్రవర్తించింది మీరు.

శ్రీ కె.అచ్చెన్నాయుడు (టెక్కలి): అధ్యక్షా, ఎంత బాధనిపిస్తుందంటే మొన్న వచ్చిన హుద్‌హుద్ తుపానులో ప్రభుత్వం చేసిన కృషిని ఈ రాష్ట్రంలో ఎవరైనా సరే అభినందించకపోతే వారిని ఏ పదజాలంతో వ్యవహరించాలో నాకు అర్థం కావడం లేదు.

(అంతరాయం)

ఎవరైనా సరే.. వినండీ.. మనమందరం కూడా ఇరవై ముప్పై సంవత్సరాల నుంచి ప్రజా జీవితంలో ఉన్నాము. ఇక్కడ చాలా మంది సీనియర్ సభ్యులు ఉన్నారు. నేను కూడా ఇరవై సంవత్సరాల నుండి ప్రజాజీవితంలో ఉన్నాను. ఎన్నో తుపాన్లు వచ్చాయి. చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కూడా తుపాన్లు వచ్చాయి. ఆ రోజు కూడా కొన్నిలోటుపాట్లు జరిగి, సరిగ్గా చేయని పరిస్థితి ఉంది. కానీ గత అక్టోబర్ నెలలో జరిగిన హుద్‌హుద్ తుపాను విషయంలో, ప్రకృతి వైపరీత్యాలను ఏ ప్రభుత్వం కూడా ఆపలేదు. కానీ ప్రకృతి వైపరీత్యం వచ్చిన తర్వాత ప్రాణనష్టం జరగకుండా ఏ ప్రభుత్వమైతే సహకరిస్తుందో, ఆ ప్రభుత్వం ప్రజల్లో చిరస్థాయిగా నిలిచిపోతుంది. ఆ వ్యవహారమే నిన్న విశాఖపట్నంలో వచ్చిన వ్యవహారమని మీకందరికీ తెలియజేస్తున్నాను. నేను కూడా ఎమ్మెల్యేగా అధికారంలో ఉండేటప్పుడు ఎన్నో తుపాన్లు వచ్చాయి, ఎన్నో గ్రామాలను తిరిగాము. చాలా మంది మమ్మల్ని కూడా విమర్శించారు. స్వతంత్ర్య భారతదేశంలో, ఆంధ్రప్రదేశ్ చరిత్రలో మొట్టమొదటిసారి

తుపాను వచ్చిన తర్వాత ఏ ఒక్క రాజకీయ నాయకుడు గ్రామాలకు వెళ్లినా సరే, ప్రజల నోటి వెంబడి వచ్చింది ఒకే ఒక్క విషయం. చంద్రబాబునాయుడు జిందాబాద్.. తెలుగుదేశం జిందాబాద్.. ఇటువంటి విపత్తులో కూడా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఆదుకున్న తీరుని అందరూ కూడా హర్షిస్తే.. నీ నోటికి ఆదుకున్న వ్యవహారం చెప్పడానికి – విషయం లేకపోతే సైలెంట్‌గా ఉండాలి, ఏ ప్రభుత్వమైనా సరే తప్పు చేస్తే మీరు అడగండి. దానికి సమాధానం చెబుతాం. కానీ మంచి చేసేటప్పుడు, మంచి వ్యవహారం చేసేటప్పుడు అభినందించవలసిన అవసరం ప్రతిపక్షానికి ఉంది. మీరంటున్నారు సభ్యసమాజం సిగ్గుపడుతుందని, ఈ సభలో.. ఈ సభలో.. సభ్యుడిగా ఉండటానికి నేను సిగ్గు పడుతున్నాను. ఒక ప్రతిపక్ష నాయకుడు..

(అంతరాయం)

వినండీ.. ఒక ప్రతిపక్ష నాయకుడు ఈవేళ అసెంబ్లీలో ఉన్నాడు. అసెంబ్లీలో ఉండి, ఈరోజు ముద్దాయిగా 11 ఛార్జ్‌షీట్లలో ముద్దాయిగా ఉండి ఈ రోజు కోర్టుకు వెళ్లాలి. కోర్టుకు హాజరు కావాలి. ఈయన ఏదో.. శాసనసభలో నేనుండి, ఈ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ప్రజలకు ఏదో ఉద్ధరిస్తానని చెప్పి, నేను హాజరు కాలేనని కోర్టుకు చెబితే, ఆ కోర్టు కూడా “అయ్యా, నీవు *** శాసన సభలో ఉండటానికి వీల్లేదు, నీకు ఒక గంట సమయం ఇస్తున్నాం, నీవు కోర్టుకు హాజరుకావాలని” హైకోర్టే నీకు చెబితే, ఈ సభలో సభ్యులుగా మేము ఉండటం మాకు సిగ్గు తప్ప,మీకు కాదని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఇటువంటి ప్రతిపక్ష నాయకుడు ఈ సభలో ఉండటం... (మైక్ కట్ అయ్యింది)

(ఈ దశలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు గౌరవ సభాపతి పోడియం వద్దకు చేరుకొని "అచ్చెన్నాయుడు గారు క్షమాపణ చెప్పాలి, .. *** చంద్రబాబు " అంటూ నినాదాలను చేయసాగారు)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : రికార్డులను పరిశీలించి అభ్యంతరకరమైన వ్యాఖ్యలు ఉన్నట్లయితే వాటిని తప్పనిసరిగా తొలగిస్తాం. దయచేసి కూర్చోండి.

(అంతరాయం)

...

( ఈ దశలో అధికార పార్టీ సభ్యులు తమ తమ స్థానాలనుండి లేచి నిలుచొని ఉన్నారు. పోడియం ముందున్న వైసిపి సభ్యులు వెనుతిరిగి వారి, వారి స్థానాలవైపు వెళ్ల సాగారు. )

*** Expunged as ordered by the Chair

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : హుద్‌హుద్ తుపాన్ మీద మాట్లాడాల్సి ఉంది. మాట్లాడండి.

(ఈ సందర్భంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందరు సభ్యులు, అధికార పక్షం వైపు కొందరు సభ్యులతో ఆవేశంతో వాగ్వాదం చేస్తూ పోడియం ఎదుట వాదులాడుకోసాగారు.)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: సభను 10 నిమిషాలు వాయిదా వేయడమైనది.

**(సభ 12.13 నిమి.లకు వాయిదా పడింది)**

...

**The House re-assembled at 1.14 p.m. with the Hon'ble Speaker in the Chair)**

MR.SPEAKER: Now, let us take up the Government Bills. I request the Minister for Finance to move the motion for Introduction of Bills.

## GOVERNMENT BILLS

### 1. THE ANDHRA PRADESH VALUE ADDED TAX (AMENDMENT) BILL, 2014

SRI YANAMALA RAMAKRISHNUDU (MINISTER FOR FINANCE & LEGISLATIVE AFFAIRS): Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Value Added Tax (Amendment) Bill, 2014."

MR. SPEAKER: Motion moved.
Now, the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Value Added Tax (Amendment) Bill, 2014."

(PAUSE)

The Motion was adopted and the Bill was Introduced.

### 2. THE ANDHRA PRADESH VALUE ADDED TAX (SECOND AMENDMENT) BILL, 2014

SRI YANAMALA RAMAKRISHNUDU (MINISTER FOR FINANCE & LEGISLATIVE AFFAIRS): Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Value Added Tax (Second Amendment) Bill, 2014."

MR. SPEAKER: Motion moved.
Now, the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Value Added Tax (Second Amendment) Bill, 2014."

(PAUSE)

The motion was adopted and the Bill was Introduced.

## హుద్‌హుద్ తుపాన్ మీద చర్చ కొనసాగింపు

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు శ్రీ జి. శ్రీకాంత్‌రెడ్డిగారు బిల్లు ఇంట్రడక్షన్‌కు ముందు జరిగిన సంఘటన గురించి మాట్లాడేందుకు అవకాశం ఇవ్వమని కోరారు)

మిస్టర్ స్పీకర్ః మీరు హుదుద్ తుపానుపై చర్చను చూశారు. ఇరు పక్షాలనుంచి ఏదైనా derogatory remarks ఉంటే, I will go into the records, and they will be removed from the records. These are important subjects.. అని మీరూ అడిగారు, అధికార పక్షం అడిగింది. వాటిపైన అర్థవంతమైన చర్చ జరిగి , ఏదైనా బాగా చేసి ఉంటే అభినందించుకోవడం, లేదా లోపాలు జరిగి ఉంటే సరిదిద్దుకోవడానికి తగిన సూచనలు సభ్యులు ఇస్తే బాగుంటుంది. Kindly do not go into personal allegations and personal comments. ముత్యాలనాయుడు గారూ, మాట్లాడండి.

శ్రీ బి.ముత్యాలనాయుడు (మాడుగుల)ః అధ్యక్షా, అక్టోబరు 12వ తేదీన జరిగినటువంటి హుద్‌హుద్ తుపాను గురించి సుమారుగా 100 సంవత్సరాలు వయసు కలిగిన పెద్దవారిని అడిగినప్పటికి కూడా ఇంత భయంకరమైనటువంటి తుపాన్‌ను ఎప్పుడూ చూడలేదని, ఆ ప్రాంతంలో ఉన్న పెద్ద వయసు కలిగిన వారందరూ కూడా చెప్పడం జరిగింది. హుద్‌హుద్ తుపాను అనేది ఎంత భయంకరంగా ఉందో స్పష్టంగా చూడడం జరిగింది. ఈ

హుద్‌హుద్ తుపాను వచ్చేదానికి ముందుగానే సుమారు 10 రోజుల నుంచి వాతావరణశాఖ ఎప్పటికప్పుడు టీవీలలో ప్రకటనలు చేస్తూ వచ్చింది.

గౌరవ సభ్యులు మాట్లాడేటప్పుడు గతంలో చాలా తుపానులు చూశాం. ఆ తుపాన్‌లలో వచ్చిన నష్టాలను అనేక ముఖ్యమంత్రులు చూశారు. తుపాను సాయం చేశారు, కానీ ఈ హుద్‌హుద్ తుపానులో జరిగిన నష్టాలకు, దానిమీద తీసుకున్న చర్యలకు, ప్రస్తుత ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడుగారు తీసుకున్న నిర్ణయాలు చాలా మంచివని, అందరూ మెచ్చుకునే విధంగా ఉన్నాయని గౌరవ సభ్యులు మాట్లాడటం జరిగింది.

ఇదే తుపాను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికే కాకుండా, ఒడిశా రాష్ట్రానికి కూడా వస్తుందని ముందుగానే ప్రకటన చేయడం జరిగింది. ఒడిశా ముఖ్యమంత్రి శ్రీ నవీన్ పట్నాయక్‌గారు ఈ హుద్‌హుద్ తుపాను తీవ్రతను దృష్టిలో పెట్టుకుని ముందుగానే ఆ ప్రాంతంలో నివసిస్తున్న వాళ్లందరికీ, తుపాన్ ఏఫెక్టెడ్ ఏరియాలో ఉన్న విద్యుత్ స్తంభాల వైర్లను కిందకు దింపించే కార్యక్రమం చేశారు.

అదేవిధంగా ఆ నివాస ప్రాంతంలో ఉన్న ప్రజలందరికీ కూడా తుపాన్ ప్రభావం ఎక్కువగా ఉన్నట్లయితే ఏ విధమైన నష్టం వాటిల్లకుండా, వారికి నిత్యావసర సరకులు, గుడ్లు, పాలు, అలాగే కరెంటు వైర్లను దించినందున చీకట్లో ఉంటారని, వారికి కొవ్వొత్తులు, కిరోసిన్ ఇచ్చే కార్యక్రమాన్ని మనం చూశాం అధ్యక్షా. ఇంత అనుభవం కలిగి, గౌరవసభ్యులు మాట్లాడేటప్పుడు భారతదేశంలోని ఏ ముఖ్యమంత్రికీ లేని అపారమైన అనుభవం ఉందని చెప్పడం జరిగింది. అంత అనుభవం ఉన్న ముఖ్యమంత్రిగారు మరి ముందుగానే పక్క రాష్ట్రంలో ముఖ్యమంత్రి తీసుకున్న చర్యలను మన రాష్ట్రంలో కూడా తీసుకొని ఉంటే మరింత బాగుండేదని తెలియజేస్తున్నాను.

...

13వ తారీఖున తుపాను వచ్చినప్పుడు, (గౌరవ ముఖ్యమంత్రిని ఉద్దేశించి) మా నాయకుడు విమానాల్లో వెళ్ళారు, అక్కడి నుంచి హెలికాప్టర్‌లో వెళ్ళారు, ఆ తరువాత పడిపోయిన చెట్లు దాటుకుంటూ కారుల్లో వెళ్ళారని చెప్పేదానికన్నా, ఇంత భయంకరమైన విపత్తు ఉంది కాబట్టి, వారం రోజుల ముందుగానో, మూడు రోజుల ముందుగానో విశాఖపట్నం చేరుకుని, తగినటువంటి జాగ్రత్తలు తీసుకుని ఉంటే, ఇంతటి నష్టం జరిగేది కాదని మీద్వారా తెలియజేస్తున్నాను. తుపాను వస్తుందనీ, చాలా భయంకరంగా ఉంటుందని తెలిసినప్పటికీ కూడా గౌరవ ముఖ్యమంత్రి గారు హైదరాబాద్‌లో కూర్చొని టీవీల్లో సమీక్షలు నిర్వహించారు. విశాఖపట్నానికి జరిగిన నష్టాన్ని భర్తీ చేసేదానికన్నా, ప్రచారానికే ఎక్కువ ప్రాచుర్యం ఇచ్చినటువంటి పరిస్థితి చూశాం.

(అధికారపక్ష సభ్యులచే అంతరాయం)

ముఖ్యమంత్రి స్థాయిలో ఉండి, అదే పనిగా అన్నిసార్లు విశాఖపట్నం పోనక్కరలేదు. అదికూడా ఒక్క విశాఖపట్నానికే వెళ్ళారు తప్ప, ఆ సిటీతో పాటు, ఆ జిల్లాలో ఉన్న అన్ని నియోజకవర్గాల గ్రామీణ ప్రాంతాల్లో కూడా పర్యటించి ఉంటే బాగుండేది. (అధికారపక్ష సభ్యులచే అంతరాయం) సుమారుగా వంద సంవత్సరాల వయస్సు కలిగిన చెట్లు కూడా పడిపోయాయి. రైతుల పశువుల పాకలు పడిపోయాయి. వరిపంటలు నాశనమయ్యాయి. ప్రధాన పంటైన చెరకు తోటలు కూడా పడిపోయాయి. అంతే కాకుండా, పాడి రైతులు పెంచుకున్నటువంటి పుశువులు చనిపోయాయి.

(అధికారపక్ష సభ్యులచే అంతరాయం)

అధ్యక్షా, నేను ఎవరినీ కించపరడానికి మాట్లాడడంలేదు. అధికారపక్షం ఏదైనా చేసినప్పుడు, వారు చేసిన గొప్పలు చెప్పుకోవడం వారి ధర్మం. ఏదైతే ప్రజలు నష్టపోయారో, ఎక్కడైతే ప్రజలకు సాయం అందలేదో, ఏదైతే నిర్లక్ష్యం చేయబడిందో, అటువంటి విషయాలను చెప్పాల్సిన బాధ్యత మా ప్రతిపక్ష సభ్యుల మీద ఉందనే విషయం తెలుసుకోవలసిందిగా గౌరవ సభ్యులను కోరుతున్నాను.

గౌరవ ముఖ్యమంత్రి గారు పర్యటించినట్లే, గౌరవ ప్రతిపక్ష నాయకులు కూడా, విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలతోపాటు దెబ్బతిన్న తూర్పుగోదావరి జిల్లాలో కొద్ది ప్రాంతంలో కూడా పర్యటన చేశారు. మేము అధికారంలో లేము అధ్యక్షా, మేము ప్రతిపక్షంలో ఉన్నాము. ప్రభుత్వం చేయని కార్యక్రమాలన్నింటిని చేసే విధంగా ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకురావడం ప్రతిపక్షం పాత్ర. తుపాను ప్రభావిత ప్రాంతంలో పర్యటన చేసేప్పుడు, ఆ ప్రాంతంలో జరిగిన నష్టాన్ని ప్రభుత్వంతో పాటు మేము కూడా అంచనా వేయడం, దానిని కేంద్ర ప్రభుత్వం దృష్టికి కూడా తీసుకువెళ్ళిన సంఘటనను మీ ద్వారా ఈ సభకు గుర్తుచేస్తున్నాను. (అధికారపక్ష సభ్యులచే అంతరాయం). అధ్యక్షా, గౌరవ ప్రభుత్వ విప్ గారు మాట్లాడినట్లుగా మేమేమీ అల్లరి చేయడం లేదు. మాట్లాడనీయకుండా చేయాలనుకుంటే, మేము కూడా చేయగలం. ('రైతుపై విప్ దౌర్జన్యం' అని వ్రాసియున్న న్యూస్ పేపర్ జిరాక్స్ కాపీని సభకు చూపిస్తూ), హుద్ హుద్ తుపాను వలన కలిగిన నష్టం గురించి రైతు చెప్తుంటే, ఆ రైతుమీద దౌర్జన్యం చేసినటువంటి సంఘటన ఇది.

(అధికారపక్ష సభ్యులచే అంతరాయం)

ఈరోజుకు కూడా నష్టపోయినటువంటి రైతాంగానికి గానీ, విశాఖపట్నం నగరంలో నష్టపోయిన తోపుడు బళ్ళు, రిక్షా బళ్ళు, వ్యాపారస్తులకు గానీ, నష్టపోయినటువంటి మత్స్యకార సోదరుల

తెప్పలు, మరబోట్లు, వలలకి, ఈరోజువరకు ఏవిధమైన నష్టపరిహారం ఇచ్చారో స్పష్టంగా తెలియజేయాలని మీద్వారా కోరుతున్నాను. జీ.ఓ. ల గురించి అక్కడి జిల్లా అధికారులను అడిగితే, ఏమోనండీ, ఉదయం ఒక కార్యక్రమం మీద ఒక జీ.ఓ. వస్తుంది, తరువాత మధ్యాహ్నం అదే కార్యక్రమం మీద మరొక జీ.ఓ. వస్తుంది, దానిని మార్పు చేసి, ఆ తరువాత సాయంత్రం ఒక జీ.ఓ. వస్తుంది. గతంలో చంద్రబాబునాయుడుగారి ప్రభుత్వంలో కూడా ఇలానే జీ.ఓ. ఇచ్చి కన్ఫ్యూజన్‌కు గురిచేశారు. ఇప్పుడు కూడా ఇదే ముఖ్యమంత్రితో పడలేక చస్తున్నాం అని అధికారులు కూడా మాతో చెప్పడం జరిగింది. ఇటువంటి పరిపాలన జరుగుతున్నటువంటి పరిస్థితుల్లో గ్రామీణ ప్రాంతంలో పాడి పశువులు పెంచుకునే రైతులు నష్టపోయారు. సరుగుడు తోటలు పడిపోయాయి. ఎప్పటి నుంచో పెంచుకుంటున్న టేకు చెట్లు పడిపోయాయి. ఇదే విషయాన్ని, గౌరవ పంచాయితీరాజ్ మంత్రి గారి దృష్టికి పెద్దలందరూ తీసుకువెళ్ళడం జరిగింది. వారు కూడా ఆవేదనతో చెప్పారు, రైతులు నష్టపోయారు, సరుగుడు తోటలపై ఆధారపడిన కుటుంబాలున్నాయి..........

(అధికారపక్ష సభ్యులచే సభకు అంతరాయం)

(శ్రీ అయ్యన్నపాత్రుడు గారు తమ స్థానంలో లేచి నిలబడి తమకు మాట్లాడేందుకు అవకాశమివ్వాలని గౌరవ సభాపతిని కోరసాగారు)

అధ్యక్షా, ఇది కామెంట్ కాదు. రైతులు నష్టపోయారు అధ్యక్షా. గౌరవ మంత్రివర్యులు గారు కూడా ఒక రైతు కుటుంబంలో పుట్టినటువంటి నాయకులుగా..........

(మైకు కట్ చేయబడింది)

మిస్టర్ స్పీకర్ః నిజమేనండి. మీరు వారి పేరు ప్రస్తావించారు కాబట్టి, వారు మాట్లాడడానికి అవకాశం అడుగుతున్నారు. వారిని మాట్లాడనివ్వండి. ఎస్, పంచాయితీరాజ్ మినిస్టర్ గారు.

శ్రీ సిహెచ్.అయ్యన్న పాత్రుడుః అధ్యక్షా, ఇక వీళ్ళ బుద్ధులు మారవు. ఇంక కష్టం. ఎందుచేతనంటే, కేవలం ఆంధ్రరాష్ట్రం మాత్రమే కాదు, భారతదేశం మాత్రమే కాదు, ప్రపంచమంతా కూడా తుపానులో చేసిన సహాయం గురించి ఒక ప్రక్కన మెచ్చుకుంటుంటే, మరి జగన్మోహన్ రెడ్డి గారికి, వాళ్ళ సభ్యులకు కళ్ళు కనబడడం లేదేమో...

(ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం)

మిస్టర్ స్పీకర్ః ప్లీజ్...

శ్రీ సిహెచ్.అయ్యన్నపాత్రుడుః అధ్యక్షా, ఒక్క నిముషం. చంద్రబాబునాయుడు గారు విశాఖపట్నంలో రివ్యూ చేస్తే, ఇదే ఎం.ఎల్.ఏ.గారు అక్కడకు వచ్చి, బాబుగారు బ్రహ్మాండంగా చేశారండీ, వారిలాంటి నాయకులు లేరు అంటూ మాట్లాడారు. (శ్రీ ముత్యాలనాయుడును ఉద్దేశించి) ఇక్కడ జగన్మోహన్‌రెడ్డిగారు ప్రక్కనే ఉన్నారు కాబట్టి, మనసు చంపుకొని మాట్లాడుతున్నావు నువ్వు. ఆరోజు ఏమి చెప్పావు అక్కడ? బాబు గారిలాంటి లీడర్ లేడు, బ్రహ్మాండంగా చేశారు, ఇంత బాగా చేశారు అని చెప్పిన నువ్వు, ఈరోజు ఏమి మాట్లాడుతున్నావు?

(మైకు కట్ చేయబడింది)

(శ్రీ బి.ముత్యాల నాయుడు గారికి మైకు ఇవ్వబడింది)

శ్రీ బి.ముత్యాల నాయుడుః అధ్యక్షా, నేను గౌరవ పంచాయితీ రాజ్ శాఖామాత్యులు గారిని తప్పుగా మాట్లాడదలచుకోలేదు. నా మాటలు పూర్తి కాకముందే మంత్రిగారు మాట్లాడడం జరిగింది. రైతు కుటుంబములో పుట్టి, రైతు కుటుంబం నుంచి వచ్చిన ఒక నాయకుడిగా, రైతు పడినటువంటి ఆవేదనను మంత్రిగారు కూడా అర్థం చేసుకొని, సరుగుడు తోటలు, టేకు తోటలు, ఆయిల్‌పామ్, ఆ విధంగానే రైతుల పశువుల పాకలు పడిపోయాయని వారి దృష్టికి తీసుకువెళ్తే, తప్పనిసరిగా ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువెళ్ళి ఆ నష్టాన్ని భర్తీ చేస్తామని చెప్పారు.

అధ్యక్షా, మంత్రిగారి గురించి నేను తప్పుగా మాట్లాడడం లేదు. మంత్రిగారు ఆ నష్టాన్ని భర్తీ చేశామని చెబుతున్నారు. అయితే ఇప్పటివరకు నష్టపోయిన పాడిపశువుల రైతులకు ఒక్క రూపాయి ఇచ్చిన పాపానపోలేదు. హార్టీకల్చర్, మామిడితోటలు, జీడిమామిడితోటల రైతాంగానికి ఏ విధమైన నష్ట పరిహారం ఇప్పటివరకు ఇవ్వలేదు. గౌరవసభ్యులు మాట్లాడుతూ నేను నియోజకవర్గానికే పోలేదంటున్నారు. నా నియోజకవర్గంలో ప్రతి గ్రామాన్ని సందర్శించాను. నా నియోజకవర్గంలోని పాడిపశువుల రైతులకు అండగా నిలవాలని, నాకు ఇంతవరకు ఎమ్మెల్యేగా వచ్చిన జీతాన్ని పెద్ద పశువు చనిపోతే రూ.3,000/-, చిన్న పశువు చనిపోతే రూ.1,500/-లు, నష్టపోయిన పాడి రైతులకు ఇచ్చి పార్టీలకు అతీతంగా వారిని ఆదుకున్నాను. ఇంతవరకు ఇళ్లకు, పంటలకు నష్టం జరిగింది. మా ప్రాంతాలకు మంత్రులు వచ్చారు.

...

నా నియోజకవర్గంలో రైవాడ ప్రాజెక్టుకు నీటిపారుదల శాఖామాత్యులు శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు వచ్చినపుడు రైవాడ ప్రాజెక్టుకు ఏమైనా నిధులు కేటాయిస్తారని,

ఆధునీకరణ చేస్తారని ఆశగా వెళ్ళాం. గ్రామీణ ప్రాంతాల వారికి 25 కిలోల బియ్యం, కిరోసిన్, పప్పులు ఇస్తామని ప్రకటనలు చేసి, కేవలం 10 కిలోల బియ్యం ఇచ్చారు. 10 కిలోల బియ్యం ప్రభుత్వ రేటు ప్రకారం ఒక్క రూపాయికి ఒక కిలో బియ్యం. దాని ప్రకారం ఒక్కొక్క కుటుంబానికి పది రూపాయలు విలువ చేసే బియ్యాన్ని ఇచ్చి చేతులు దులుపుకున్నారు.

(అధికారపక్ష సభ్యుల నుంచి అభ్యంతరాలు)

అదేవిధంగా విశాఖపట్టణం సిటీలో ప్రతి కుటుంబానికి 25 కిలోల బియ్యం ఇచ్చారు. 25 కిలోల బియ్యం ప్రభుత్వ రేటు ప్రకారం ఒక్క రూపాయికి ఒక కిలో బియ్యం అంటే ఒక్కొక్క కుటుంబానికి రూ.25/- రూపాయలు విలువ చేసే బియ్యాన్ని ఇచ్చారు. గుంటూరు, విజయవాడ, తూర్పు మరియు పశ్చిమ గోదావరి, ఇతర జిల్లాల నుంచి మా ప్రాంతానికి లారీలలో సరుకులు వచ్చాయి. గ్రామీణ ప్రాంతాలలో, సిటీలో సమానంగా సరఫరా చేస్తారని ఎదురుచూశాం. వచ్చిన లారీలలో కొన్నింటిని ప్రక్కకు దారి తప్పించి మాజీ శాసనసభ్యులకు, వారి కార్యకర్తలకే ఆ సరకులు అందేటట్లు చేసిన సంఘటనలు జరిగాయి. దానికి నిదర్శనం "తుపాను సరుకులు స్వాహ".

("తుపాను సరుకులు స్వాహ" అన్న శీర్షికతో ఉన్న దినపత్రిక ప్రతిని సభలో చూపించారు, దానికి ప్రతిగా అధికారపక్ష సభ్యులు అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ, అది 'సాక్షి' దినపత్రిక ప్రతి అన్నారు)

ఇది 'సాక్షి' దినపత్రిక కాపీ కాదు, వాళ్లు (అధికారపక్షం వారిని ఉద్దేశించి) పెంచి పోషించిన పత్రిక 'ఆంధ్రజ్యోతి' పత్రిక శీర్షిక. సభ్యులందరికీ ఈ కాపీని పంపిస్తాం, ఒకసారి చూసుకోండి.

(అధికార పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

MR.SPEAKER: Please conclude.

శ్రీ బి.ముత్యాల నాయుడు (మాడుగుల): మేము గౌరవంగా మాట్లాడుతున్నప్పుడు మీరు వింటే బాగుంటుంది. తుపాను నష్టాన్ని భర్తీచేయాలంటే మన రాష్ట్ర ఖజానా సరిపోదు. జరిగిన నష్టాన్ని కేంద్రప్రభుత్వం నుంచి పరిహారాన్ని రాబట్టుటకు సభలో తీర్మానం చేస్తే బాగుంటుందని సూచన చేస్తామంటే అధికారపక్ష సభ్యులు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు. తుపాను ప్రాంతాలను సందర్శించడానికి దేశ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారు విశాఖపట్టణానికి వచ్చారు. విమానాశ్రయంలో దిగగానే నష్టం చాలా భారీ స్థాయిలో జరిగిందని వెంటనే రూ.1,000 కోట్లు సహాయం చేస్తామని ప్రకటించారు.

ఇంత అనుభవం ఉన్న, ముందు చూపు ఉన్న ముఖ్యమంత్రి గారు ఇప్పటివరకు రూ.450 కోట్లు మాత్రమే తెచ్చారు. రూ.1,000 కోట్లు ఇస్తామని స్వయంగా ప్రధానమంత్రి గారు చెబితే కేవలం రూ.450 కోట్లు మాత్రమే తెచ్చారు.

(అధికార పార్టీ సభ్యుల నుంచి అభ్యంతరాలు)

జరిగిన హుద్‌హుద్ తుపాను నష్టాన్ని అంచనా వేసేందుకు కేంద్రప్రభుత్వం నుంచి సుమారు 45 రోజులు గడిచిన తరువాత కమిటి వస్తే నష్టం ఎంతవరకు కనిపిస్తుంది. ఇది వారి విజ్ఞతకే విడిచిపెడుతున్నాం. బూటకపు కబుర్లు, బూటకపు మాటలు చెప్పాల్సిన అవసరం మాకు లేదు. మేము ప్రతిదీ స్పష్టంగా కాగితాల మీద చూపిస్తున్నాం. రూ.450 కోట్లు వచ్చిన తరువాత రూ.640 కోట్లు ఇస్తే సరిపోతుందని ఒక రిపోర్టు ఇవ్వడం జరిగింది.

(బెల్)

రూ.1,000 కోట్లు ఇస్తామని చెప్పినా తీసుకోరాకపోవడం మనకు చేతకాదా లేదా కేంద్రప్రభుత్వం ఇస్తామన్న సహాయం ఇవ్వలేదా? అపార అనుభవం కలిగిన ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు దానికి సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఉన్నది.

రైతు సాధికారత సదస్సులు జరుగుతున్నప్పుడు రెండవ జాబితాలో పేర్లు చదివారు. గ్రామాలకు పంపించిన కమిటీలు ఏవైతే సిఫారసులు చేసి పంపారో ఆ పేర్లు ప్రక్కన పెట్టి, తెలుగుదేశం పార్టీకి అనుకూలంగా ఉన్న వ్యక్తులకు, గ్రామంలో లేని వ్యక్తుల పేర్లు ఆ నష్టపరిహార జాబితాలో వచ్చాయి.

(అధికార పార్టీ సభ్యుల నుంచి అభ్యంతరాలు)

మీరు ప్రకటించి జాబితాలో తుపాను తాకిడి గ్రామాలలో నివసించుచున్న వారి పేర్లను మీరు (అధికారపక్ష సభ్యులనుద్దేశించి) చూపిస్తే నా శాసనసభ సభ్యత్వానికి రాజీనామా చేస్తాను. అటువంటి పేర్లు ఉంటే శాసనసభలో చర్చకు పెట్టిండి, కలెక్టర్ చేత విచారణ జరిపించండి.

(ప్రతిపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

MR.SPEAKER: Please conclude.

శ్రీ బి.ముత్యాల నాయుడుః అధ్యక్షా, (వార్తాపత్రిక ప్రతిని చూపిస్తూ) ఇది తెలుగుదేశం పార్టీ గజెట్ పేపర్ 'ఈనాడు' దినపత్రిక. (పేపర్‌లోని శీర్షికను చదువుతూ) "రూ.60 వేలకోట్లో, 70 వేలకోట్లో, ఇంకెంతో?"

(అధికార పార్టీ సభ్యుల నుంచి అభ్యంతరాలు)

ఈ దినపత్రికలో చూపించిన లెక్కలతో పోల్చితే అసలు గణాంకాలు పేపర్లో 10 శాతం కూడా చూపించలేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటివరకు ఖర్చుపెట్టిన ఖర్చులను చూపించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది.

మిస్టర్ స్పీకర్ః నాయుడు గారు, దినపత్రికల వార్తలు ప్రామాణికం కాదు, మీరు వాటిని సూచించవచ్చు కాని అవి ప్రామాణికం కాదు.

(అధికార పార్టీ సభ్యుల నుంచి అభ్యంతరాలు)

శ్రీ బి.ముత్యాల నాయుడుః అధ్యక్షా, హుద్‌హుద్ తుపానులో నష్టపోయిన రైతుల, మత్స్యకారుల, తోపుడుబండ్లు, రిక్షాల వారికి నష్ట పరిహారం తొందరగా అందివ్వాలని, వారి తరపున ఈ సభ ద్వారా ప్రభుత్వానికి అడుగుతున్నాం. అంతే కాదు, ఆ ప్రాంతాలలోని యావత్ రైతాంగానికి రుణమాఫీని ఇప్పుడు చేస్తున్న సిస్టంలో కాకుండా ఆ జిల్లాలలో వున్న రైతాంగానికి వున్న వ్యవసాయ రుణాలన్నిటినీ మాఫీ చేయాల్సిన అవసరముంది.

...

(అధికార పక్ష సభ్యుల నుంచి అంతరాయం )

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిధులను ఎంత మేరకు ఖర్చు పెట్టారన్నది చెప్పడానికే ఈ పేపర్ పట్టుకొచ్చాను. రూ.884.72 కోట్ల మొత్తాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇంతవరకు విడుదల చేసింది. జరిగిన నష్టమేమో వేల కోట్లలో చూపుతున్నారు. విడుదల చేసిందేమో వందల కోట్లలో వుంది. కనీసం వెయ్యి కోట్లు కూడా లేదు.

మిస్టర్ స్పీకర్ః ప్లీజ్ కన్‌క్లూడ్......

శ్రీ బి.ముత్యాల నాయుడుః ఇటువంటి పరిస్థితుల్లో తినడానికి తిండి లేదని చెప్పి విశాఖ తుపాను బాధితులకిచ్చిన పులిహోర ప్యాకెట్లను వార్డు స్థాయిలో ఇంటింటికి వెళ్లి పంచివుంటే బాగుండేది.

(అధికార పక్ష సభ్యుల నుంచి అంతరాయం )

తుపాను పేరు చెప్పుకొని, అందులో నష్టపోయిన బాధితుల, రైతుల పేరు చెప్పుకొని ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి గారికి ఎవరు ఎంత చందాలిస్తే ఆ చందాలకు చెందిన డబ్బంతా తీసుకున్న మీ దగ్గరే వుంది. దానికి ఇవాల్టివరకు లెక్క కూడా చెప్పలేదు. ఇచ్చిన డబ్బు, వచ్చిన సరకు గ్రామీణ ప్రాంతాలలో వున్న ప్రతి కార్యకర్తకు కూడా దోచిపెట్టుకునే విధంగా, మంత్రులు కూడా ఆ ప్రాతాలకు వెళ్లినప్పుడు అధికారులను పిలిచి మా కార్యకర్తలు ఎవరి పేరు చెబితే వాళ్లకే నష్టపరిహారమివ్వమని చెప్పిన సంఘటనలు చూస్తున్నాము.

మిస్టర్ స్పీకర్‌: ప్లీజ్ కన్‌క్లూడ్......

అంతే కాదు అధ్యక్షా, వీళ్లు పర్యటనలు ఎందుకు చేస్తున్నారు? ముఖ్యమంత్రి గారు కూడా విశాఖ జిల్లా పర్యటన ఎందుకు చేశారు? విశాఖ జిల్లాలో ఉన్నటువంటి తెలుగుదేశం కార్యకర్తలకు ఈ సరుకులన్నీ అందాయా, లేదా, 2019 తరువాత మన ప్రభుత్వం ఎలాగూ ఉండదు. మనం ఎలాగూ ఇంటికెళ్లిపోతాము, ఈ ఐదు సంవత్సరాలూ దోచుకునే విధంగా ఈ సరకులు కానీ, చందాలు కానీ పోగుచేసుకోమని చెప్పిన పరిస్థితులున్నాయి...... (మైకు ఆగిపోయింది)

శ్రీ గంటా శ్రీనివాస రావు: అధ్యక్షా, హుద్‌హుద్ తుపాను మీద జరుగుతున్న చర్చలో విప్ కూన రవికుమార్ గారు మాట్లాడిన తరువాత కొత్తగా ఎన్నికైన శాసనసభ్యుడు, సోదరుడు ముత్యాలనాయుడు గారు కొన్ని విషయాలను ప్రస్తావించడం జరిగింది. కొత్త శాసనసభ్యునికి నేను మీ ద్వారా చెప్పేదేమంటే, మనం శాసనసభ బయట ఎలా మాట్లాడుకున్నా ఫరవా లేదు. కానీ, శాసనసభలో వాస్తవాలు మాట్లాడుకోవాల్సిన బాధ్యత మన మీద వుంది. ఆ విధంగా మనం ప్రమాణం కూడా చేశాం. ఆ విషయాన్ని గుర్తుంచుకోవాలని కొత్త సభ్యులు ముత్యాల నాయుడు గారికి నేను సజెస్ట్ చేస్తున్నాను. వాస్తవాలన్నీ నేను తెలియజేస్తాను. ఆ సంఘటన జరిగిన వెంటనే ముఖ్యమంత్రిగారు విశాఖ వచ్చిన తరువాత ఏడు రోజులు అక్కడ ఉండి ఏయే ప్రాంతాలు తిరిగారన్నది రహస్య అజెండా ఏమీ కాదు. సీక్రెట్ ఏమీ కాదు. మొత్తం పబ్లిక్‌గా ఉదయం నుంచి రాత్రి ఒంటి గంటవరకు శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలతో పాటు విశాఖ నగరంలో ఎన్నిసార్లు ఏయే నియోజకవర్గాలలో తిరిగారన్నది మొత్తం ఉన్నాయి. అటువంటి వాస్తవాలను మభ్యపెట్టి వారు మాట్లాడుతుంటే చాలా బాధాకరంగా వుంది. ఇది ఎలా వుందంటే, మనకు పెద్దవారు ఒక సామెత చెబుతారు. అదేమంటే ఆవు చేలో మేస్తుంటే దూడ బయట మేస్తుందా అని. ప్రతిపక్ష నాయకులు అన్నీ అవాస్తవాలు మాట్లాడుతుంటే వారి సభ్యులు వాస్తవాలు ఎలా మాట్లాడతారు? ప్రతిపక్ష నాయకులకు నేను చెప్పేదొకటే. మంచిని మంచిగా చెబితే మీకు ఏదైనా క్రెడిబిలిటీ వస్తుంది. కాబట్టి హుద్‌హుద్ తుపానుని ఒక విజనరీ

లీడర్, ఒక ఎక్స్‌పిరియన్స్‌డ్ లీడర్ ఏ విధంగా హ్యాండిల్ చేశాడన్న దాని గురించి రియల్‌గా ఒక బ్లూ బుక్ తయారు చేసుకోవాలి మనందరం. ఎందుకంటే ఈ తుపానుకు సంబంధించి ముఖ్యంగా నాలుగు అంశాలుంటాయి. తుపానుకు ముందు ప్రిపరేటరీ ఏమి చేశాం, తరువాత రెస్క్యూ గురించి ఏమి చేశాం, రిలీఫ్ ఆపరేషన్ ఏవిధంగా చేశాం, రిహాబిలిటేషన్ ఏ విధంగా ఇచ్చామన్నది చూడాలి. ముందుగా హెచ్చరికలు చేసినప్పటికీ కనీసం ప్రికాషనరీస్ తీసుకోలేదని ఇందాకా మా నాయుడుగారు చెబుతున్నారు. ప్రపంచంలోనే అతి తీవ్రమైన తుపాను. ఒక నగరాన్నే నేరుగా తాకిన తుపాను. 260 కిలోమీటర్ల వేగంతో డైరెక్ట్‌గా ఒక సిటీని హిట్ చేసిన తుపానుని మూడు రోజులలో నార్మల్సీకి తీసుకురాగలిగామంటే ప్రికాషనరీ మెజర్స్ తీసుకోకపోతే అది ఏ విధంగా సాధ్యమయ్యిందో వారే అర్థం చేసుకోవాలి. ఒడిశాలో జరిగిన దాని గురించి చెబుతున్నారు. ఒడిశాలో ఎంత ప్రభావం చూపించింది, విశాఖలో ఎంత తీవ్రత చూపించిందన్నది తెలుసుకోకుండా కంపేర్ చేస్తున్నారు. గతంలో ఒడిశాలో ఒకసారి తుపాను వచ్చినప్పుడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు గారు ముఖమంత్రిగా వుండి అక్కడ సహాయమందించి అందరి మన్ననలు పొందిన విషయం వీరికి గుర్తుకు రావడం లేదు.

అధ్యక్షా, ఈ హుద్‌హుద్ తుపాను వస్తుందన్న హెచ్చరికలు మనకు వచ్చినప్పుడు మనకున్న టెక్నాలజీని ఉపయోగించుకొని అటు ఐఎమ్‌డి కావచ్చు, ఇటు ఇస్రో కావచ్చు, నేషనల్ రిమోట్ సెన్సింగ్ ఏజన్సీ కావచ్చు, మొత్తం టెక్నాలజీని ఉపయోగించుకొని, వీడియో కాన్ఫరెన్సులు, చీఫ్ సెక్రటరీ కాన్ఫరెన్సులు, కేబినెట్ సెక్రటరీ కాన్ఫరెన్సులు నిర్వహించడం ద్వారా కంట్రోల్ రూమ్స్ మరియు మొత్తం రిలీఫ్ సెంటర్స్ ఏర్పాటుచేసుకొని బలవంతంగా మత్స్యకారులను ఫిషింగ్‌కు వెళ్లకుండా చేసి రైళ్లు, బస్సులు, విమానాలు మొత్తం మొబిలిటీస్ మూవ్‌మెంట్స్‌ని రెస్ట్రిక్ట్ చేసినందువల్ల కేవలం 45 మంది మాత్రమే చనిపోయారు. ఇది కూడా జరగకుండా ఉండాల్సింది. ఇంత పెద్దయెత్తున, పర్ఫెక్ట్‌గా చేసిన మా ప్రయత్నాలను అప్రిషియేట్ చేయకుండా మీరు ప్రిపరేటరీ వర్క్ చేయలేదంటే నిజంగా కళ్లుండీ చూడలేకపోతున్నారు వాళ్లు. ఇంతకంటే అవాస్తవాలుండవు. మత్స్యకారులు కూడా కొంతమంది ఇలాంటివి చాలా చూశామని, సహకరించకపోతే బలవంతంగా పోలీసుల ద్వారా వారిని రిలీఫ్ సెంటర్లకు తరలించడం జరిగింది. అంత ప్రికాషనరీ మెజర్స్ తీసుకున్నాం. సంఘటన జరిగిన 24 గంటల్లోపల ముఖ్యమంత్రి గారు విశాఖపట్నం చేరుకున్నారు. ఆయనే కాదు మొత్తం కేబినెట్ విశాఖలోనే క్యాంప్ చేశారు. టోటల్ సెక్రటేరియట్ వైజాగ్‌లోనే పెట్టారు.

(ముందే హెచ్చరికలు వచ్చినప్పుడు సిఎమ్ ముందే అక్కడికి ఎందుకు వెళ్లలేదని శ్రీ బూడి ముత్యాల నాయుడు ప్రశ్నించారు)

ఏం మాట్లడుతున్నారు? ముందుగా వస్తేనేమో ఇక్కడ వదిలేసి వచ్చారంటారు, రాకపోతేనేమో రాలేదంటారు.......

(వైఎస్సార్సీపీ సభ్యులచే అంతరాయం )

సి.ఎమ్.గారు అక్కడికి వచ్చిన తరువాత మొత్తం కేబినెట్ అక్కడుండి టోటల్గా రిలీఫ్, రెహాబిలిటేషన్, రెస్క్యూ ఆపరేషన్స్ చేస్తే దానిని అప్రీషియేట్ చేయాల్సింది పోయి జగన్మోహన్ రెడ్డి గారు విశాఖపట్నం వచ్చి ధర్నాలు చేశారు. హుద్హుద్ తుపాను తరువాత వైజాగ్లో ఒక సంఘటన జరిగింది. అదేమంటే తుపాను తరువాత దీపావళి పండుగ వచ్చినప్పుడు ముఖ్యమంత్రి గారు ప్రజలకు దీపావళి పండుగను మనం ఇళ్లల్లో దీపాలు వెలిగించుకొని జరుపుకుందాం, అంతేకాని క్రాకర్స్ కాల్చడం వల్ల నగరంలో ఏమైనా నష్టం జరిగే ప్రమాదముందని ఆయన చెప్పిన మాటలకు విశాఖలోని పిల్లలు, పెద్దలు మొత్తం 20 లక్షల మంది ప్రజలు ఆయన ఇచ్చిన పిలుపును గౌరవించాలని ప్రతి ఒక్కరూ స్పందించారు.

అదే విధంగా తుపాను బాధితుల సహాయార్థం ఉద్యోగులు, వ్యాపారులు ప్రతి ఒకరూ స్పందించారు. ముఖ్యంగా చిన్న పిల్లలు కూడా తమ తమ కిడ్డీ బ్యాంకులలో దాచుకున్న డబ్బులను కూడా సహాయంగా అందించారు.

...

వాస్తవాలు అలా ఉంటే వాటిని పక్కనపెట్టి ఈవిధంగా వారు ఎంతగా అవాస్తవాలు చెబుతున్నారో చూడండి. తుపాను నష్టాన్ని పరిశీలించడానికి కేంద్రం నియమించిన కమిటీ కూడా విశాఖపట్నం జిల్లా పర్యటనకు వచ్చింది. ఆ కమిటీ రాజకీయ నాయకులతో కూడిన కమిటీ కాదు. సీనియర్ ఉన్నతాధికారులు, అనుభవం ఉన్న వారు, ఇటువంటి సంఘటనలను గతంలో చూసిన అధికారులు వచ్చారు. నేనూ, మిగతా మంత్రులం కలసి సమీక్షించినపుడు వారొక మాట చెప్పారు. గతంలో కేంద్ర బృందంలో సభ్యులుగా పలు ప్రాంతాలలో సంభవించిన ప్రకృతి వైపరీత్యాలు చూశాం. ఆ సంఘటన జరిగి చాలా రోజులైనా ప్రజలు మమ్మల్ని పట్టించుకోలేదని, సహాయం అందలేదని వారి నుంచి రియాక్షన్ గానీ, రివోల్ట్ గానీ వస్తుంది. కానీ మొట్టమొదటిసారిగా ఇంత పెద్ద సంఘటన జరిగినా ప్రజలలో ఎటువంటి వ్యతిరేకత రాలేదు, ప్రభుత్వం బాగా స్పందించిందని, సహాయం చేసినందని మంచి పాజిటివ్ రిమార్కులు వచ్చాయి, అది ఏవిధంగా సాధ్యమైందని మమ్మల్ని ప్రశ్నించారు. ఆ విషయంలో ప్రభుత్వం తీసుకొన్న చర్యలను బ్లూబుక్గా తయారుచేయమని, ఆ విషయాలను మిగతా రాష్ట్రాలకు పంపించి తగు చర్యలు తీసుకొనేందుకు ఉపకరిస్తుందని కేంద్ర బృందం చెప్పింది. ఆ విధంగా ఎంతో పాజిటివ్గా ఉన్న సంఘటనలను గౌరవ ప్రతిపక్షపార్టీ సభ్యులు చాలా నెగటివ్గా మాట్లాడుతున్నారు.

వైజాగ్ నగరంలోని రెడ్ ఎఫ్.ఎం. రేడియోలో ప్రతి రోజూ థ్యాంక్స్ అండ్ సారీ అని ఒక కార్యక్రమం నిర్వహిస్తారు. ఒక వ్యక్తి లేదా ఒక సంస్థ ఒక కార్యక్రమం చేస్తే ఆ కార్యక్రమం మంచిదైతే దాని గురించి థ్యాంక్స్ చెప్పాలనుకుంటున్నారా, లేదా తప్పయితే సారీ చెప్పాలనుకుంటున్నారా అని అడుగుతారు. తుపాను సహాయక చర్యల గురించి ఆ రోజు 200 కాల్స్ రెడ్ ఎఫ్.ఎం.కు వస్తే ఒక్క కాల్ కూడా నెగటివ్‌గా రాలేదు అన్నీ థ్యాంక్సే వచ్చాయి. ఆ రేడియో ఛానల్ మా సొంత ఛానల్ కాదు, పబ్లిక్ ఛానల్. ఏ రకంగా చూసినా హుద్‌హుద్ తుపాను సహాయకచర్యలను నిర్వహించడంలో ప్రభుత్వం పూర్తిగా స్పందించి చర్యలు తీసుకుంది. దీనిపై రాజకీయాలు చేయవద్దని కోరుతున్నాను.

దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం స్నాతకోత్సవానికి భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగారు వచ్చారు. న్యాయవ్యవస్థపట్ల మాకు అత్యంత గౌరముంది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి వస్తున్నారు కాబట్టి ముఖ్యమంత్రిగారు విశాఖపట్నం వెళ్లారని చెబితే సభ జరుగుతుండగా ఎలా వెళతారంటూ దానిని కూడా రాజకీయం చేయడాన్ని ప్రజలు గమనిస్తున్నారు. మంచిని మంచిగా చూడండి. తప్పు చేస్తే చెప్పండి, తప్పకుండా సరిచేసుకుంటాం, అందుకు మేం సిద్ధంగా ఉన్నాం. హుద్‌హుద్ తుపాను సహాయక చర్యలలో ఎగ్జెంప్లరీ సర్వీసెస్‌ను రాష్ట్ర ప్రభుత్వం చేసింది కాబట్టి మనమందరం ఆ విషయంలో రాష్ట్ర ప్రభుత్వాన్ని అప్రిషియేట్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి : అధ్యక్షా, నేను మీ ద్వారా ప్రభుత్వానికి కొన్ని సూటి ప్రశ్నలు వేస్తాను. అవి వాస్తవం అవునో, కాదో అని మాత్రమే చెప్పమనండి. ఇంతకు ముందు మంత్రిగారు మాట్లాడుతూ ముఖ్యమంత్రిగారు ఈ సభలో లేకపోవడాన్ని గురించి చెప్పారు. వారిని నేను సూటిగా అడుగుతున్నాను. భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగారు విశాఖపట్నం వస్తున్నట్లుగా ఆ కార్యక్రమం ఎపుడో ఖరారైంది కదా. అటువంటప్పుడు శాసనసభ ఏ రోజునుంచి ఏ రోజు వరకు నిర్వహించాలో నిర్ణయం తీసుకున్నది ప్రభుత్వం కాదా అని అడుగుతున్నాను. ఈ శాసనసభ నాలుగు రోజులు మాత్రమే జరపాలని నిర్ణయం తీసుకున్నది ఈ ప్రభుత్వం కాదా అని అడుగుతున్నాను. రాష్ట్రంలో హుద్‌హుద్ తుపాను మీద శాసనసభలో చర్చ జరుగుతున్నప్పుడు అందరం కలసికట్టుగా ఏకగ్రీవంగా తీర్మానం ఆమోదించి, కేంద్రం నుంచి సహాయం కోరాలనే ఆలోచన ముఖ్యమంత్రిగారికి, ప్రభుత్వానికి ఉన్నప్పుడు ఈ సభలో తుపానుపై చర్చ జరుగుతున్నప్పుడు ముఖ్యమంత్రిగారు ఈ సభలో చర్చలో పాల్గొనకుండా అక్కడికి ఎందుకు వెళ్లారని అడుగుతున్నాను. నేను వివరణలు మాత్రమే, అది కూడా సూటిగా అడుగుతున్నాను. మంత్రిగారు మాట్లాడుతూ తమ ప్రభుత్వం చేపట్టిన చర్యల గురించి, ముఖ్యమంత్రిగారి గురించి చాలా గొప్పగా చెప్పారు. మంత్రి గంటా శ్రీనివాసరావు గారిని నేను సూటిగా అడుగుతున్నాను. తుపాను సంభవించిన తరవాత నేను పది రోజులు ఆ ప్రాంతంలో పర్యటించాను. తన సొంత నియోజకవర్గంలో హుద్‌హుద్ తుపాను సంభవించినపుడు కనీసం

వారి నియోజకవర్గంలో పర్యటించని మంత్రి ఎవరైనా ఉన్నారంటే వారు గంటా శ్రీనివాసరావు మాత్రమే. నా పర్యటన సమయంలో మంత్రిగారు నియోజకవర్గంలో పర్యటించారా అని అడిగితే ఆయనకు జ్వరం వచ్చింది కాబట్టి పడుకున్నారని చెప్పారు. అది వాస్తవమా, కాదా చెప్పమనండి. మా పార్టీ శాసనసభ్యులు ముత్యాలనాయుడుగారు తెలుగుదేశం పార్టీ గెజిట్ అయిన ఈనాడు దినపత్రికను చూపించి తుపానువల్ల 70వేల కోట్లు లేదా 60వేల కోట్లు జరిగిఉండవచ్చు, ఎంత నష్టం జరిగిందో అర్థం కావడంలేదని ఆ పత్రికలో వచ్చిన వార్తను చూపించారు. అటువంటి అంచనాలు ఉన్నప్పుడు ఈ రాష్ట్ర ప్రభుత్వం తుపాను సహాయకచర్యల మీద తీసుకున్న చర్యలతో కూడిన వివరాలను సభలో పంచారు. దానిలో చివరి పేజీ చూస్తే ప్రభుత్వం తుపాను సహాయక చర్యలకోసం ఖర్చు పెట్టినది రూ.844.60కోట్లు మాత్రమే. తుపాను వల్ల 70వేల కోట్లు లేదా 60వేల కోట్లు జరిగితే అందులో ఒక శాతం కూడా మీరు ఖర్చుపెట్టకుండా చాలా గొప్పగా సహాయక చర్యలు చేపట్టినట్లు ప్రభుత్వం చెప్పుకొనే పరిస్థితి ఉంది.

(అంతరాయం)

అవునో, కాదో చెప్పండి. తుపాను సంభవించిన తరవాత చంద్రబాబు నాయుడుగారు విశాఖపట్నంలో పర్యటించారు. హార్బర్ ఏరియాలో 400 సోనా బోట్లు మునిగిపోయాయని తేల్చారు. ఉత్తరాంధ్రలో దాదాపు 10,000 బోట్లు కనపడకుండా పోయాయని తీరప్రాంత గ్రామాలలోని మత్స్యకారులు చెప్పారు. 400 సోనా బోట్లు, 10,000 బోట్లుకు గాను ఈ ప్రభుత్వం కనీసం రూపాయైనా ఇచ్చిందా అని అడుగుతున్నాను. దాదాపుగా ఉత్తరాంధ్ర మొత్తం అతలాకుతలమైంది. దాదాపు 15లక్షల ఎకరాలలో చెరకు, వరి, ఇతర పంటలకు నష్టం జరిగింది. ఎకరాకు ఇరవై వేల లెక్కన నష్టం లెక్కవేసినా రూ.3,000కోట్లు అవుతుంది. అధికార అంచనాలు కాస్త అటూఇటుగా ఉంటాయి. నష్టపోయిన రైతులకు ఇంతవరకు ఒక దమ్మిడీ అయినా ఇచ్చారా అని అడుగుతున్నాను.

(ప్రధాన ప్రతిపక్ష సభ్యులు షేమ్, షేమ్ అని అన్నారు)

మీ మాటలు నమ్మి రైతులు రుణాలు చెల్లించారు. వారికి ఇపుడు పంట నష్టం జరిగింది. పంటల బీమా మొత్తం చెల్లించే పూచీ ఎవరిదని అడుగుతున్నాను.

MR.SPEAKER: Jaganmohan Reddy garu, please conclude.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిః అధ్యక్షా, విశాఖపట్నం జిల్లాలోని బాధితులకు రేషన్‌షాపులలో కిలో రూపాయికిచ్చే బియ్యం కొన్ని చోట్ల పది కేజీలు, కొన్ని చోట్ల 25 కేజీలు, మత్స్యకార గ్రామాలలో 50 కేజీలు మాత్రమే ఇచ్చారు తప్ప అంతకు మించి ఒక్క దమ్మిడీ కూడా మీరు సహాయం అందించారా అని అడుగుతున్నాను. ఉత్తరాంధ్ర మొత్తం అతలాకుతలమైన పరిస్థితిలో ప్రజలు పని చేసుకొని బతుకుదామనుకున్నా పనులు దొరకడంలేదు. రైతులకు పని

లేదు, రైతుకూలీలకు కూడా పని దొరకని పరిస్థితి ఉంది. నిత్యావసర సరకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. కావున ప్రతి ఇంటికి కనీసం రూ.5,000 అయినా ఇవ్వాలని కోరుతున్నాను.

MR.SPEAKER: Please conclude.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిః అధ్యక్షా, హుద్‌హుద్‌పై చర్చ జరుగుతున్నందున నేను సూటి ప్రశ్నలు మాత్రమే అడుగుతున్నాను. అధ్యక్షా, నేను చిన్న ఉదాహరణ చెబుతాను. రూ.70,000 కోట్లో, రూ.80,000 కోట్లో, రూ.60,000 కోట్లో అని ఈనాడు దిన పత్రికలో వార్త వచ్చింది. వీళ్లు ఖర్చు పెట్టింది కేవలం ఒక్క శాతం మాత్రమే. ఇదొక్కటే నిదర్శనం, వేరే చెప్పనవసరం లేదు. థ్యాంక్యూ.

...

శ్రీ గంటా శ్రీనివాసరావుః అధ్యక్షా, గౌరవ ప్రతిపక్ష నాయకులు గారు అన్నీ సూటిగా వేసిన ప్రశ్నలు ఇక్కడ గుచ్చుకుంటున్నాయి. ఆయన ధర్నా చేసేటప్పుడు ఇటువంటివే 25 సూటి ప్రశ్నలు సంధించాము. కానీ ఇంతవరకూ ఆయన వాటి గురించి మాట్లాడలేదు. మొదట ఒక సహాయం గురించి మాట్లాడేటప్పుడు ఒక అవగాహన ఉండాలి. గతంలో ఇలాంటి ఇన్సిడెంట్లు జరిగినప్పుడు గత ప్రభుత్వాలు ఏ విధంగా మత్స్యకారులకు గానీ, ఇంకొకరికి గానీ ఏ విధంగా సహాయం చేశారు, ఇప్పుడు ఏ విధంగా చేశామో తేడా మీరు తెలుసుకుంటే మిగతా విషయాల గురించి తరువాత మాట్లాడవచ్చు. వ్యక్తిగతంగా భీమిలి నియోజకవర్గం గురించి మాట్లాడారు. Thank you for kind compliments. నేను రిజైన్ చేస్తాను. మీరు కూడా రిజైన్ చేయండి. ఇద్దరం భీమిలి నుంచి పోటీ చేద్దాం. ఎవరు అక్కడ సర్వీస్ చేస్తారో తెలుసుకుందాం. థ్యాంక్యూ.

శ్రీ పి.విష్ణు కుమార్ రాజుః అధ్యక్షా, ఈరోజు హుద్‌హుద్ తుపాను మీద చర్చ అంటే థ్యాంక్స్ చెబుతారేమోనని నేను అనుకున్నాను. విమర్శించవచ్చు తప్పు లేదు. ఎక్కడన్నా ఇబ్బంది ఉంటే విమర్శించాలి తప్ప విమర్శలు కొంచెం అతిగా ఉన్నాయనిపిస్తోంది. ఎందుకంటే వాస్తవాలు ప్రాక్టికల్‌గా తెలియకపోవడం వలన అటువంటి విమర్శలు వచ్చాయేమోనని నా ఉద్దేశం. వాస్తవం ఏమిటంటే తుపానుకి ముందు రోజు గంటా శ్రీనివాసరావు గారు, నేను కూడా ఉన్నాను. ఇంకా ఎంఎల్ఏలు కూడా ఉన్నారు. అక్కడ రాత్రి పన్నెండు గంటల వరకూ.....

శ్రీ కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు (నాని) (మైకు లేకుండా)ః ఇంట్లోనా?

శ్రీ పి.విష్ణుకుమార్ రాజు (విశాఖపట్నం ఉత్తరంః ఇంట్లో కాదు. ఇంట్లో మీరు పడుకుంటున్నారు. మేము కాదు. ఆ రోజు గ్రామాల్లో బలవంతంగా రాత్రి 11.30 గంటలకి పోలీసుల సహాయంతో గంటా శ్రీనివాసరావు గారు ఖాళీ చేయించారు. అప్పుడు ఇదేంటి ఇంత తీవ్రంగా చేస్తున్నారేమిటని భావించాను. కానీ ఆ చర్య చేయకపోతే చాలా మంది మృత్యువాత

పడటానికి అవకాశం ఉండేది. ఇటువంటి మంచిపనులు చేసి సైక్లోన్ వచ్చిన తరువాత విశాఖపట్టణం ఇంత తొందరగా కోలుకోవడానికి గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు చేసిన అత్యంత అద్భుతమైన ప్రక్రియే కారణం. వారు రూ.200/- పెన్షన్‌ని రూ.1000/-లకి ఏ విధంగా అయితే 5 రెట్లు పెంచారో అదే విధంగా నాకు ఆయన మీద గౌరవం 5 రెట్లు పెరిగింది. దాంట్లో సందేహం లేదు. మనం విమర్శలు చేయాలంటే ఆసుపత్రుల మీద చేద్దాం. హుద్‌హుద్ సైక్లోన్ మీద మాత్రం కాదు. అత్యంత అద్భుతంగా హ్యాండిల్ చేసిన మంత్రివర్యులు, గౌరవ ముఖ్యమంత్రి గారు, సైక్లోన్ రిలీఫ్‌లో పాల్గొన్న ప్రతీ ఒక్కరికీ ఈ సభ ద్వారా వ్యక్తిగతంగానూ, భారతీయ జనతా పార్టీ తరఫున, విశాఖవాసిగా కూడా వారందరికీ ధన్యవాదాలు తెలియచేయాల్సిన బాధ్యత ఉంది. బ్రహ్మాండంగా చేశారు. ఎంత గొప్పగా చేశారంటే రేపొద్దున ఎక్కడైనా సరే దురదృష్టవశాత్తూ మన రాష్ట్రంలో కాకుండా వేరే ఇతర రాష్ట్రాల్లో గానీ, దేశంలో ఎక్కడైనా సరే తుపాన్లు వస్తే మొట్టమొదటి సారిగా పిలిచేది చంద్రబాబు నాయుడు గారినే. దీంట్లో ఏమాత్రం సందేహం లేదు. మూడు రోజుల్లో సాధారణ స్థితికి రావడమనేది సాధారణమైన విషయం కాదు. ఇప్పుడు నాకనిపిస్తోంది. దేశంలోనే కాదూ, ప్రపంచంలో ఎక్కడైనా ఇటువంటి విపత్తు వస్తే నారా చంద్రబాబునాయుడుగారిని ఉదాహరణగా తీసుకుని మిగిలిన దేశాలు కూడా ఇదే విధంగా చేసే పరిస్థితి వస్తుంది. చాలా మంది పార్టీలకు అతీతంగా పనిచేశారు. నాకు కొంత మంది మిత్రులు వైఎస్ఆర్‌సీపీ తరఫు నుంచి కూడా సహాయం అందించారు. ఆ సహాయాన్ని ప్రజలకి అందించే ఏర్పాటు చేశాము.

అధ్యక్షా, దురదృష్టమేమంటే కాంగ్రెస్ వాళ్లు మేము రూ.20 కోట్లు తినేశామని సాక్షాత్తూ పీసీసీ అధ్యక్షుడు ఆరోపణ చేశారు. రఘువీరారెడ్డి గారికి గోకడం తెలుసేమో గానీ మాకు గోకడం తెలియదు. చేతులు కూడా గోకేస్తారు. అటువంటి సందర్భంలో ఎక్కడా తెలుగుదేశం పార్టీ వాళ్లకు వెళ్లిందా, లేకపోతే కాంగ్రెస్ పార్టీ వాళ్లకు వెళ్లిందా, వైఎస్ఆర్‌సీపీకి వెళ్లిందా, సిపిఐకి వెళ్లిందా, బిజెపికి వెళ్లిందా అని ఎటువంటి వ్యత్యాసం లేకుండా ఇక్కడ సరఫరా చేయడం జరిగింది. చంద్రబాబునాయుడు గారు ఈ విషయంలో మాత్రం అత్యంత అద్భుతంగా పని చేశారు. విశాఖపట్టణం ఇంత తొందరగా కోలుకున్నదంటే ఊహకందని విషయం. తప్పనిసరిగా మీతో కలిసి హాస్పిటల్స్ మీద విమర్శిస్తాను. అక్కడ చాలా దారుణమైన పరిస్థితులున్నాయి. ఆ అంశం మీద మాట్లాడేటప్పుడు విమర్శిద్దాం. కానీ హుద్‌హుద్ తుపాను మీద మాత్రం కాదు. మేము భారతీయ జనతా పార్టీ, తెలుగుదేశం పార్టీతో కలిసి ఉన్నప్పటికీ కూడా నేను కూర్చునేది ప్రతిపక్ష సభ్యుల దగ్గరే. సరైన సమయంలో విమర్శలు చేద్దాం. మొత్తం కేబినెట్‌ని తీసుకుని వచ్చి పర్టిక్యులర్ ప్రదేశంలో ఒక్కొక్క మంత్రిని ఇన్‌ఛార్జ్‌గా పెట్టి చేయడమనేది చాలా అమోఘమైన ప్రక్రియ. సామాన్యమైన విషయం కాదు. ఇటువంటి మంచి పనులు చేసినప్పుడు విమర్శలు చేయడమనేది ఎంతవరకు సబబు అనే విషయాన్ని మీరు ఒక్కసారి ఆలోచించాలి. ఐఏఎస్ అధికారులు గానీ, మంత్రులు గానీ వారి స్థాయిని మరచి అర్ధరాత్రి రెండు గంటల వరకూ సహాయ కార్యక్రమాలలో పాల్గొన్న పరిస్థితులున్నాయి. ముఖ్యమంత్రి గారు రాత్రి 9

నుంచి రాత్రి 12 గంటల వరకూ రెవ్యూ మీటింగులు, తరువాత మరలా రాత్రి 12.00 గంటల నుంచి రా.2.00 గంటల వరకూ రెవ్యూ మీటింగులు నిర్వహించడం జరిగింది. రోడ్లమీద కూడా తిరగడం జరిగింది. ఇటువంటి మంచి కార్యక్రమాలు చేస్తూ నిద్ర కూడా సరిగా పోకుండా ఆయన కేవలం నాలుగు గంటలే పడుకుని ఇంత బ్రహ్మాండంగా చేస్తే విమర్శలు చేయడానికి మనస్సు ఎలా వస్తుందో నాకర్థం కావడం లేదు.

ప్రతిపక్ష నాయకులు, ప్రతిపక్ష సభ్యులు ప్రతిపక్షంలో ఉన్నారు కాబట్టి విమర్శించాలని మాట్లాడుతున్నారు గానీ మనస్ఫూర్తిగా మాత్రం కాదని మీకందరికీ చెబుతున్నాను. వాస్తవం మీకు కూడా తెలియాలి. వారు విమర్శిసున్నారు, ఎక్కడన్నా పొరపాట్లుంటే సరిదిద్దుకోవడానికి అవకాశం ఉంటుంది. కానీ కొన్ని చోట్ల, కొంత మంది పేర్లు ఇన్‌క్లూడ్ చేయలేదని తెలిసింది. తప్పనిసరిగా ప్రభుత్వ యంత్రాంగం, మంత్రివర్యులు చూసి ఎవరి పేర్లు మిస్ అయ్యాయో వారి పేర్లను కూడా ఇన్‌క్లూడ్ చేసి వారికి నష్ట పరిహారం వచ్చే విధంగా చూడవలసిందిగా మీద్వారా కోరుతున్నాను.

శ్రీమతి కిమిడి మృణాళినిః అధ్యక్షా, ఈరోజు ఈ హుద్‌హుద్ తుపాను గురించి మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. తుపానుకి వారం రోజుల ముందు నుంచే ముఖ్యమంత్రిగారు జిల్లా యంత్రాంగాన్ని, జిల్లా ప్రజాప్రతినిధులని, జిల్లా ప్రజలందరినీ అప్రమత్తం చేసే భాగంలో వీడియో కాన్ఫరెన్సులు నిర్వహించి కలెక్టర్లందరికీ ఆదేశాలిచ్చి ఈ తుపాను ఎంత తీవ్రతతో వస్తుంది, 200, 220 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయి, ప్రజలందర్నీ అప్రమత్తం చేయండి, ఎట్టి పరిస్థితుల్లో కూడా ఏ ఒక్కరు కూడా 12వ తేదీన రోడ్ల మీదకు రావడానికి అవకాశం లేకుండా చాలా జాగ్రత్తగా ఉండి ప్రజలందర్నీ అప్రమత్తం చేయండని జిల్లా యంత్రాంగానికి ఆదేశాలివ్వడం జరిగింది.

...

ప్రజాప్రతినిధులుగా, మంత్రులుగా మేమందరం, గ్రామస్థాయి సర్పంచ్, విఆర్ఓ, సెక్రటరీల వరకు కూడా ఈ మెసేజ్ వెళ్లడం, గ్రామ స్థాయిలో ప్రజలందరినీ అప్రమత్తం చేయడం జరిగింది. అదే విధంగా ఏదైతే 12వ తారీకు అర్థరాత్రి తుపాను వస్తుందని అనుకున్నామో, 11వ తారీకు సాయంత్రం 4 గంటల నుంచి కూడా హైవేస్‌ని అటు శ్రీకాకుళం జిల్లా ఇచ్చాపురం నుండి ఇటు తూర్పు గోదావరి జిల్లా రాజమండ్రి వరకు కూడా సాయంత్రం నాలుగు గంటల నుంచి హైవేస్‌ని బ్లాక్ చేయడం జరిగింది. ఈ హైవేస్‌ని బ్లాక్ చేయడం వల్ల, ముందు చూపుతో అప్రమత్తం చేయడం వల్ల, రైళ్లను, విమానాలను కూడా రద్దు చేయడం జరిగింది. మరణాలు వేల సంఖ్యలో జరగాల్సి ఉండగా కేవలం పదుల సంఖ్యకు మాత్రమే పరిమితం చేయగలిగాము. ఇదంతా కూడా ముఖ్యమంత్రిగారి ముందు చూపువలన జరిగిందనే విషయాన్ని ఈ సభకు తెలియజేస్తున్నాను. అదేవిధంగా తుపాను బాధితుల నిమిత్తం శిబిరాలను ఏర్పాటుచేయాలనే ఉద్దేశంతో, ముఖ్యమంత్రి గారి ఆదేశాల మేరకు జిల్లా యంత్రాంగం 10వ

తారీకు సాయంత్రం నుంచే తీరప్రాంతాల్లో ఉన్న అన్ని గ్రామాలకు, ఒక్కొక్క గ్రామానికి ఒక జిల్లా అధికారిని నియమించి, అక్కడ అవసరమైన ఆహార ఏర్పాట్ల నిమిత్తం బియ్యం, పప్పులు, నూనె, కాయగూరలు, టీ, కాఫీ, ఉల్లిపాయలు, బిస్కెట్లు, కేకులు, మందులు, కావాల్సిన నర్సింగ్ స్టాఫ్‌ని కూడా ఏర్పాటుచేసి, శిబిరాలను ఏర్పాటుచేసి ప్రజలందరినీ ఆ శిబిరాలకు తీసుకొచ్చి అక్కడే వారికి ఆహారం, పడుకునేందుకు ఏర్పాట్లను కూడా ముఖ్యమంత్రి గారి ఆదేశానుసారం చేయడం జరిగింది.

12వ తారీకునైతే అక్కడ ఉన్నాము. హుద్‌హుద్ తుపాను ఎంత తీవ్రంగా వచ్చిందనేది ప్రత్యక్షంగా మేము చూశాము. ఎట్టి పరిస్థితుల్లో ఏ ఒక్కరు కూడా బయటకు రాలేని పరిస్థితి, కనీసం కిటికీ తలుపు కూడా తీయలేని పరిస్థితుల్లో తీవ్రమైన గాలులు. ఆ రోజంతా ఆ విధంగా జరిగింది. అయితే ముందు చూపుగా తుపాను పన్నెండు పన్నెండున్నర మధ్యలో క్రాస్ అవుతుందో, ఆ సమయంలో గాలులు తక్కువగా ఉంటాయి, ఆ అర గంట తర్వాత మళ్లీ తీవ్రమైన గాలులు వస్తాయి. మీరైతే బయటకు రావద్దు, చాలా ప్రమాదకరమైన పరిస్థితి అని కూడా ఆదేశాలను ఇవ్వడం జరిగింది. ఈ విధంగా తుపాను వచ్చిన తర్వాత సి.ఎం.గారు అదే రోజు విశాఖపట్నం రావడం జరిగింది. వారు ప్రాణాలకు తెగించి విజయవాడ నుంచి రోడ్డుమార్గాన వచ్చారు. 13వ తారీకున సి.ఎం.గారు వచ్చారని శ్రీకాకుళం నుండి నేనూ, అచ్చెన్నాయుడు గారు, మా ఏమ్మెల్యేలందరం వెళితే సిఎం గారు ఒకటే చెప్పారు. నో మోర్ కర్టసీస్, ఈ టైమ్‌లో ఎవరి జిల్లాల్లో వాళ్లు ఉండండి, ప్రజానీకానికి సేవ చేయండి, ప్రజల అవసరాలను మీరు తీర్చండని చెప్పడం జరిగింది. అదే విధంగా మంచి నీరు ఉన్నాయా, లేదా, ముందు ప్రతి ఒక్కరికీ మంచినీళ్లు అందించే ప్రయత్నం చేయండి. ఎందుకంటే కరెంటు లేదు, గాఢాంధకారంగా ఉంది, ఏ వాటర్ సప్లై స్కీమ్ కూడా 24 గంటల కన్నా ఎక్కువ నీరు అందించలేదని ముఖ్యమంత్రి గారు మాకు చెప్పడం జరిగింది.

ఆ విధంగా ఇతర జిల్లాల నుంచి కూడా ట్యాంకర్లను తెప్పించి, ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయడమే కాకుండా జనరేటర్లను ఏర్పాటుచేసి, ప్రతి స్కీము కూడా జనరేటర్ ద్వారా పనిచేసే విధంగా చివరికి చిన్న మోటర్లను, బోర్‌వెల్స్‌ని, ట్రాక్టర్ మోటర్లను కూడా ఉపయోగించడం జరిగింది. ఆ విధంగా మంచి నీటిని అందించడం జరిగింది. మా జిల్లాలోనే 20 వేల కరెంట్ పోల్స్ పడిపోయాయి. 89 సబ్‌స్టేషన్లు పాడయ్యాయి. 500 ట్రాన్స్‌ఫార్మర్స్ పాడయ్యాయి. వేల సంఖ్యలో ఉండే పోల్స్ మొత్తాన్ని పునరుద్ధరించి, న్యూయార్క్ వంటి అభివృద్ధి చెందిన దేశంలోనే 15 రోజులు తీసుకుంటున్న నేపథ్యంలో కేవలం 5 రోజుల్లోనే విశాఖపట్నం, విజయనగరం, మున్సిపల్ ప్రాంతాల్లో కరెంటును పునరుద్ధరించడం జరిగింది. అదేవిధంగా 10 రోజుల్లోనే గ్రామీణ ప్రాంతాలన్నింటికీ విద్యుత్‌ను పునరుద్ధరించడం జరిగింది. ఏదో ఒక 5 శాతం మాత్రం పొలాల్లో పడిపోయిన పోల్స్‌ని తీయడానికి కొంత సమయం పట్టింది. ఆ విధంగా విదేశాల్లో అభివృద్ధి చెందిన న్యూయార్క్‌లో చేయలేని పరిస్థితి మన రాష్ట్రంలో జరిగింది.

ఆ విధంగా విద్యుత్ పునరుద్ధరణ గానీ, మంచి నీరు గానీ, ఆహారం, నిత్యావసర వస్తువులు అయితే మా జిల్లాలో రూ.50 కోట్ల పైచిలుకు ప్రతి కుటుంబానికి కూడా పంచడం జరిగింది. ఫిషర్‌మెన్ విలేజేస్‌లోనైతే 50 కేజీలు, వర్షపాతం ఎక్కువగా ఉన్న గ్రామాలకు 25 కేజీలు చొప్పున ఇవ్వడం జరిగింది. ఆ విధంగా ప్రతి ఒక్కరూ ఆనందంగా ఉండాలి. దీపావళి రోజున ఏ ఒక్కరి మొఖంలో కూడా విషాదమనేది కనిపించకూడదు అనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి గారు ఆ విధంగా ప్రతి ఒక్క కుటుంబాన్ని ఆదుకోవడం జరిగింది. ఈ విధంగా సహాయ పునరావాస కార్యక్రమాలను చేశాం. మరి ఎవరైతే చదువుకున్న వారు ఉన్నారో వాళ్లు మాతో చెప్పారు. మేము ప్రత్యక్షంగా ముఖ్యమంత్రి గారికి చెప్పలేము. Hats off to your Chief Minister అని చెప్పండి. అంత చక్కగా పని చేశారనే విషయాలను ముఖ్యమంత్రి గారికి పౌరులు చెప్పడం జరిగింది. కనుక ఈ విపత్తు ఇంత చక్కగా ఎంతో మంచి విధానంలో చేసిన సందర్భంలో ప్రతిపక్షాలు ఈ విధంగా విమర్శించడం సమంజసం కాదు. మంచిని మంచిగా చెప్పాలి. చెడు ఉంటే చెడుగా చెప్పాలి. మంచి జరిగిందని ప్రజానీకమంతా హర్షిస్తున్నారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు గారు ఉండబట్టే ఈ 15 రోజుల్లో పునరుద్ధరణ జరిగింది. మరొకరైతే రెండు మూడు నెలల పట్టేదని ప్రజానీకమే తెలియజేస్తున్న సందర్భంలో, ప్రతిపక్షాలు ఈ విధంగా మాట్లాడటం సమంజసం కాదు. తుపాను అయితే 200 కిలో మీటర్ల వేగంతో వచ్చింది. ఏదైతే కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో మాకు ఇచ్చిన రూ.200 పెన్షన్‌ని సి.ఎం.గారు రూ.1000కి పెంచారో, అదే విధంగా 200 కిలో మీటర్ల వేగంతో వచ్చిన హుద్‌హుద్ తుపాను కన్నా వెయ్యి కిలో మీటర్ల స్పీడులో సి.ఎం.గారు పని చేశారు, మా అందరి చేత, అధికార యంత్రాంగం మొత్తం చేత పని చేయించారని ఈ సందర్భంగా తెలియజేస్తూ, సి.ఎం.గారి గురించి యావత్ ప్రపంచ దేశాలు హర్షిస్తున్నాయని తెలియజేస్తూ ముగిస్తున్నాను.

శ్రీ కె.అచ్చెన్నాయుడుః అధ్యక్షా, ఈరోజు హుద్‌హుద్ తుపాను చర్చ అసెంబ్లీకి వచ్చేటప్పుడు రాజకీయాలకు అతీతంగా అందరూ అభినందించాలి. ఎక్కడైనా చిన్న చిన్న పొరపాట్లు ఉంటే ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చి ప్రజానీకానికి మంచి చేయాల్సిన బాధ్యత శాసనసభ మీద ఉంది. ఈరోజు ఒక్క విషయం మనందరం గ్రహించాలి. తుపాన్లు వచ్చినప్పుడు నష్టం అపారంగా జరుగుతుంది. నష్టం జరిగేటప్పుడు, ఈరోజున ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పాడిన తర్వాత అనేక ప్రభుత్వాలు, అనేక మంది ముఖ్యమంత్రులు రాష్ట్రాన్ని పరిపాలించారు. ఇప్పుడు ఉన్న ప్రతిపక్ష నాయకుడి గారి తండ్రి గారు కూడా ఈ రాష్ట్రానికి ఆరు సంవత్సరాల పాటు అధికారాన్ని వెలగబెట్టిన సంగతిని కూడా మనం గుర్తు పెట్టుకోవాలి. అయితే తుపానుని అరికట్టడం, తుపాను ఈ రాష్ట్రానికి రాకుండా ఆపడంలో మానవులకు ఎవరికీ సాధ్యం కాదు. అయితే తుపాన్లు వచ్చేటప్పుడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అప్రమత్తమై మొట్టమొదట చేయాల్సింది ఏమంటే, ప్రాణనష్టం జరగకుండా మొదటి చర్యలు తీసుకోవాలి. ఈ రోజు మనందరం ఒక్కసారి ఆత్మ పరిశీలన చేసుకుందాం. ఈ దేశంలో ఎప్పుడు రాని తుపాను 220 కిలో మీటర్ల వేగంతో వచ్చిన తుపానులో ప్రాణనష్టం ఎక్కడా జరగని విధంగా

చాలా తక్కువ జరిగింది. 40 మందో 50 మందో చనిపోయారంటే ప్రపంచ దేశాల్లో ఉన్న ప్రతి ఒక్కరూ కూడా ఈ తుపానుకి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కొన్ని వేల మంది చనిపోతారని అనుకున్నారు. కానీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అప్రమత్తం చేయడం వల్ల ప్రాణనష్టాన్ని ముందే తగ్గించగలిగాము. దానికి మనందరం ప్రభుత్వానికి, సహకరించిన ప్రజానీకానికి కృతజ్ఞతలు తెలియజేయాలి. ఒక్క ప్రభుత్వం వల్లనే ఇది సాధ్యపడదు. చంద్రబాబునాయుడు గారు ప్రతి రోజు మీడియా ద్వారా ఇది చాలా ఎక్కువ తీవ్రతతో, వేగంతో వస్తుందంటే ఎవరూ నమ్మలేదు. ఒక గంట ముందు వరకు ఏమీ గాలి లేదు, వర్షం లేదు, ఇటువంటి తుపాను వస్తుందంటే ఎవరం నమ్మలేదు. ఉత్తుత్తి సమచారాన్ని ఇస్తున్నారు, ప్రభుత్వాల దగ్గర ఏమి లేదని మేము కూడా అనుకున్నాం. గంటలోనే మొత్తం అంతా కూడా తుపాను వచ్చి 200 కిలో మీటర్ల వేగంతో గాలి వీచినా సరే ప్రాణనష్టం జరగకుండా కాపాడిన ఘనత మొట్టమొదట కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలది, సహకరించిన ప్రజలదని ఈ సందర్భగా తెలియజేస్తున్నాను.

జగన్మోహన్‌రెడ్డి గారు మాట్లాడుతూ విశాఖపట్నంలో తుఫాన్ వచ్చింది, మేమందరం సహాయం చేశాం, ప్యాకెట్లను కూడా పంపించాం, మీరు ఏ విధంగా మీరు పంపిణీ చేశారని అడిగారు. పెళ్లైతే అందరినీ కూర్చోబెట్టి భోజనం పెడతారు, జైలైతే లైన్లో నిలబెట్టి ఒక్కొళ్లకు పిలిచి భోజనం పెడతారు, వరండాలో ఉంటే స్థలం ఉండదు కాబట్టి మనందరం నిలబడి భోజనం చేస్తాము. కానీ తుపాను సమయంలో ఈ రకంగా చేయమంటే ఎవరికైనా సాధ్యపడుతుందా? ఆ రోజు ప్రతి ఒక్కరూ చిన్న పిల్లల నుంచి పెద్దవారి వరకు తాగడానికి మంచినీళ్లు లేవు, అందరం అనుకున్నాం, ఈ రోజు మీకు కూడా తెలుసు, 12వ తారీకున అర్థరాత్రికైనా సరే విశాఖపట్నం చేరాలని ముఖ్యమంత్రిగారు ప్రయత్నం చేశారు. కానీ వాతావరణం అనుకూలించకపోవడం 12వ తారీకు ఉదయం వచ్చేసరికి అక్కడున్న అధికారులు తెల్లమొఖం వేసుకొని మా ఇంట్లో మా భార్య పిల్లలు ఉన్నారు, వారికి తాగడానికి నీళ్లు లేవు, మా ఇళ్లన్నీ కూలిపోయాయి, ఏమి చేయాలో ఎవరికీ తోచక అగమ్యగోచరంగా విశాఖపట్నం ఉంటే ముఖ్యమంత్రి గారు వెళ్లి ధైర్యానిచ్చి ప్రతి ఒక్కరినీ అప్రమత్తం చేశారు.

…

ఒక విషయంపై మీకు మనసు రాలేదంటే బాధ పడుతున్నాను. తుపానులో 60 వేల విద్యుత్ స్తంభాలు నేలకొరిగి పోగా కేవలం ఐదు రోజుల్లోనే 60వేల స్తంభాలు తిరిగి నిలబెట్టించి విద్యుత్ పునరుద్ధరించినప్పటికీ మీ నోటితో అభినందించడానికి మనసుకు రాలేదంటే మిమల్ని ఏమనానో నాకు అర్థం కావడంలేదు. ఆ భగవంతుడే మిమ్మల్ని చూడాలని ఈ సందర్భంగా తెలియచేసుకుంటున్నాను.

(ఈ దశలో అధికార పార్టీ సభ్యులు చప్పట్లు చరిచారు.)

ఇంకా చిన్న చిన్న లోటుపాట్లున్నాయి. నోటితో ఏది పడితే అది మాట్లాడటం చాలా తప్పు. జగన్మోహన్ రెడ్డి గారు మాట్లాడుతూ 3.00 లక్షల హెక్టార్ల పంటనష్టం జరిగిందని మాట్లాడారు. 15 లక్షల హెక్టార్లు నష్టం జరిగింది ఒక్క దమ్మిడీ అయినా పరిహారం ఇచ్చారా అంటూ, నిండు శాసనసభలో మాట్లాడటం చాలా తప్పు. నేను చాలెంజ్ చేస్తున్నాను, సూటిగా ప్రశ్నిస్తున్నాను. ఇప్పుడే మనందరం వెళదాం. ఎటువంటి దళారులు లేకుండా నేరుగా పనిచేశాం. మీరు కూడా గతంలో పనిచేశారు. ఒక రైతుకు రూ.10,000 ఇవ్వగా ఆ పక్కనే ఉన్న బాధిత రైతుకు ఒక పైసా రాలేదు. ఈరోజు మధ్యవర్తులు, దోపిడీ లేకుండా ఎవరైతే నష్టపోయారో నేరుగా వారి బ్యాంకు ఖాతాలోకే పరిహారపు డబ్బులు పంపించాం.

ఈ శాసనసభలో ఆ జిల్లాలకు చెందిన శాసనసభ్యులున్నారు. మీరు మీ నియోజకవర్గానికి వెళ్లి నష్టపరిహారం అందిందా, లేదా అని తెలుసుకొని ఫోన్ చేయండి. ఈ రోజు చాలామంది చాలా రకాలుగా మాట్లాడుతున్నారు. ఈరోజు 10కేజీలు బియ్యం ఇచ్చారు, అదీ కిలోకి ఒక్కరూపాయి చొప్పున కేవలం పది రూపాయలే సాయం చేస్తున్నారని అంటున్నారు. ఇన్‌టూలు లెక్కవేయకూడదు. ఆపదలో ఉన్నప్పుడు ఆదుకున్నదే ప్రభుత్వం. మీరు కూడా పరిపాలించారు. ఎవరైతే బోట్స్ ద్వారా వేటకు వెళుతున్నారో ఆ మత్స్యకారులకు 10కేజీలు బియ్యం ఇచ్చారు. ఈ రోజు మేం అలా చేయలేదు.

( ఈ దశలో వైఎస్ఆర్‌సీపీ సభ్యులు శ్రీమతి జి.ఈశ్వరి మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాల్సిందిగా కోరుతూ లేచి నిలుచున్నారు)

చరిత్రలో ఇంతవరకు ఎవరూ చేయని విధంగా మత్స్యకారులకు 50కేజీల బియ్యాన్ని పంపిణీ చేశాం. వారు పేదరికంలోనే ఉన్నారని, వారికి వ్యక్తిగతంగా రూ.10,000 డబ్బు కూడా ఇచ్చాం. గతంలో చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా పనిచేసినప్పుడు కూడా ఇటువంటి సహాయాన్ని అందించలేదని చాలా మంది అన్నారు. చంద్రబాబునాయుడు గారు 2800 కి.మీ.లు పాదయాత్ర చేపట్టి, పేదవారి కష్టాల్ని స్వయంగా చూశారు. కాబట్టి మేము ఆ ప్రాంతాలకు వెళ్లి చూసిన తరువాత అయ్యా, మీరు మత్స్యకారులకే ఇస్తున్నారు మిగిలిన వారికి కూడా సహాయం చేయమని కోరగా, ఫోన్‌లోనే తుపాను బాధిత ప్రాంతం అయినా కాకపోయినా జిల్లాలోని ప్రతిఒక్కరికీ న్యాయం చేశారన్న సంగతిని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. తుపాను సమయంలో ప్రభుత్వానికి సహకరించిన అన్ని రాజకీయ పార్టీలు, స్వచ్ఛంద సంస్థలు ఆర్థికంగా సహాయపడ్డారు. విపత్తు వచ్చిన సమయంలో ప్రభుత్వానికి సహాయపడిన ఘటనలు చరిత్రలో లేవు. చంద్రబాబునాయుడి నాయకత్వ పటిమవలన, ఆయనకు ఒక్క రూపాయి ఇస్తే దానికి తోడు మరో పైసా కలిపి అభివృద్ధి చేస్తారన్న నమ్మకం, విశ్వాసంతో విపరీతంగా విరాళాలు వచ్చాయి. అందుకు అనుగుణంగానే కార్యక్రమాలు చేస్తున్నాం. విమర్శించే మీరు ఆత్మపరిశీలన చేసుకోండి. మీ పార్టీ అధ్యక్షుని గొప్ప గురించో, ఏదో ప్రతిపక్షంలో ఉన్నామనో మీరు విమర్శించ

కూడదు. మీరు ఇంకా నష్టపరిహారం అందించాల్సిన బాధితులు మీ గ్రామంలో ఉంటే, ఆ బాధితుల వివరాలను ప్రభుత్వం దృష్టిలో పెట్టాలి తప్ప విమర్శించడం భావ్యం కాదని ఈ సందర్భంగా తెలియజేసుకుంటున్నాను. తుపానులో సహకరించిన ప్రతి ఒక్కరికీ అన్నీ వర్గాలకు, ప్రభుత్వ పక్షాన, ఒక పౌరునిగా శ్రీ కాకుళం జిల్లా ప్రజల తరఫున, కృతజ్ఞతలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

MR.SPEAKER: Now, the House is adjourned to meet tomorrow at 9.00 a.m.

**(The House then adjourned at 2.24 PM, to meet again at 9.00AM, on Saturday, the 20th of December, 2014)**

* * * * *